LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

www.localguidenews.com

లోకల్ గైడ్ www.localguidenews.com తెలంగాణ

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి



8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,301 | పేజీలు -12 | బుధవారం - 25 - నవంబర్ - 2026 | వెల రూ.2/-



ఏపీలో వేర్వేరు ప్రమాదాల్లో 8 మంది మృతి.. సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

- విజయనగరం, విశాఖ, పల్నాడు జిల్లాల్లో జరిగిన ఘటనలు
- మృతుల కుటుంబాలకు సీఎం చంద్రబాబు సంతాపం
- ప్రమాద కారణాలపై విశ్లేషణ చేసి, చర్యలు తీసుకోవాలని ఆదేశం



బంగాళాఖాతంలో ద్రోణి ప్రభావం.. ఏపీలో నేడు కూడా వర్షాలు

ఏపీలో రానున్న నాలుగు రోజులు వర్షాలు పిడుగులు పడే అవకాశం ఉండటంతో అధికారుల హెచ్చరిక



డిసెంబర్ 7 నుంచి 9 ఈ సమ్మిట్ కోసం

ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌పై సీఎం రేవంత్ ఆదేశం

- సమ్మిట్‌కు 1,000 కంపెనీలు
- దేశంలోనే అతిపెద్ద బహుళరంగ ప్రదర్శనకు పకడ్బందీ ఏర్పాట్లు
- డిసెంబర్ 7--9 మధ్య జరిగే సదస్సుకు భారీ సంఖ్యలో ప్రతినిధులు హాజరయ్యే చాన్స్
- ఎలాంటి ఇబ్బందీ ఎదురవకుండా ఫేషియల్ రికగ్నిషన్ ఎంట్రీ

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 దాదాపు 80 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో అతిపెద్ద బహుళ రంగాల ఎక్స్‌పోగా నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి గారు తెలిపారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు నిర్వహించే ఈ సమ్మిట్ కోసం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారు, సలహాదారులు,

మిగతా 2 లో

తిరుమల చరిత్రలోనే భారీ విరాళం..

చంద్రబాబు సమక్షంలో రూ. 160 కోట్ల స్వర్ణాభరణాలను సమర్పించనున్న భక్తుడు



- తిరుమల శ్రీవారికి 121 కిలోల బంగారు ఆభరణాలు సమర్పించనున్న అజ్ఞాత భక్తుడు
- ఆలయ చరిత్రలోనే అత్యంత భారీ వ్యక్తిగత విరాళంగా నిలవనున్న కానుక
- నవంబర్ 26న సీఎం చంద్రబాబు సమక్షంలో టీటీడీకి ఆభరణాల అందజేత

తిరుపతి: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి ఓ భక్తుడు ఏకంగా 121 కిలోల స్వర్ణాభరణాలను విరాళంగా సమర్పించనున్నారు. తిరుమల ఆలయ చరిత్రలోనే ఇది అత్యంత భారీ వ్యక్తిగత కానుకగా రికార్డు సృష్టించనుంది. మిగతా 2 లో

యూపీ కూటమిలో ముదురుతున్న రచ్చ! 120 సీట్లు అడిగితే 26 సీట్లిస్తారా?

- యూపీలో కాంగ్రెస్‌కు 26 సీట్లు ఆఫర్ చేసిన సమాజ్‌వాదీ పార్టీ
- విషయాన్ని స్వయంగా మీడియాకు వెల్లడించిన ఎస్పీ ఎంపీ రాజీవ్ రాయ్
- మొదట 181 సీట్లు కోరి, ఆపై 100-120కి తగ్గిన కాంగ్రెస్
- సీట్ల సంఖ్య కంటే గెలుపు గుర్రాలే ముఖ్యమంటున్న అఖిలేష్
- అమేథీ, రాయ్‌బరేలీ, మైన్‌పురి స్థానాల రక్షణకు సమాలోచనలు

ఢిల్లీ: ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల సీట్ల సర్దుబాటు వ్యవహారంలో సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) కాంగ్రెస్‌కు ఊహించని షాక్ ఇచ్చింది. 'ఇండియా' కూటమిలో భాగంగా కాంగ్రెస్‌కు కేవలం 26 స్థానాలు మాత్రమే ఇవ్వాలని అఖిలేష్ యాదవ్ పార్టీ ప్రతిపాదించింది. రెండో విడత సీట్ల చర్చలకు ముందు ఎస్పీ ఎంపీ రాజీవ్ రాయ్



మిగతా 2 లో



ఏఐ రంగంలో మైక్రోసాఫ్ట్ కీలక ముందడుగు.. సొంతంగా 'రాకెట్' ఫ్రేమ్‌వర్క్ అభివృద్ధి

- ఇతర కంపెనీలపై ఆధారపడకుండా ఏఐ మోడళ్ల శిక్షణకు మైక్రోసాఫ్ట్ సరికొత్త వ్యవస్థ
- 3 ట్రిలియన్ పారామీటర్ల ఏఐ మోడల్ కోసం మైక్రోసాఫ్ట్ 'రాకెట్' టెక్నాలజీ

నాన్నను చంపేందుకే సెక్యూరిటీ తీసేశారు

రాజీవ్ గాంధీ హత్యపై రాహుల్ గాంధీ షాకింగ్ కామెంట్స్

- బిహార్ పర్యటనలో కాన్వాయ్‌పై రాళ్లదాడిని గుర్తుచేసిన సోనియా
- స్కూల్‌లో బాబాయ్‌ని తిట్టిన పిల్లాడి చెంప పగలగొట్టిన ప్రియాంక
- 2004లో ప్రధాని పదవిని వదులుకోవడంపై సోనియా స్పష్టత
- గాంధీ కుటుంబం పంచుకున్న 23 నిమిషాల వీడియో వైరల్



ఢిల్లీ: "మా నాన్నను చంపడానికే కావాలని భద్రత తొలగించారు.. ఇందులో ఎలాంటి ప్రమాదం లేదు. ఇదంతా పక్కా కుట్ర!" అంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య వెనుక నాటి పరిస్థితులను గుర్తుచేసుకుంటూ ఆయన తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. సోనియా గాంధీ రాసిన 'బిలాంగింగ్: మిగతా 2 లో

తెలంగాణ మహిళలకు చిలకపచ్చ చీరలు..

ఈ నెల 26న ప్రారంభించనున్న రేవంత్ రెడ్డి

- నవంబర్ 26న తెలంగాణలో ప్రారంభం
- కానున్న ఇందిరమ్మ చీరల పంపిణీ
- నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో పథకాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- రేషన్ కార్డు కలిగిన 18 ఏళ్లు పైబడిన కోటి మంది మహిళలకు లబ్ధి



హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన మహిళలకు 'ఇందిరమ్మ చీరల' పంపిణీ చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రాజ్యాంగ దినోత్సవమైన నవంబర్ 26న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. 'ఇందిరా మహిళా శక్తి' పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి మంది మహిళలకు రామచిలుక రంగు (ప్యారెట్ గ్రీన్) చీరలను అందించనున్నారు. ఆహార భద్రత లేదా రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లోని 18 ఏళ్లకు పైబడిన మహిళలను ఈ పథకానికి లబ్ధిదారులుగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇందులో గ్రామీణ ప్రాంతాలకు చెందిన 65 లక్షల మంది, పట్టణ ప్రాంతాలకు చెందిన 35 లక్షల మంది మహిళలు ఉన్నారు. మొత్తం కోటి చీరల్లో 6.30 మీటర్ల పొడవు మిగతా 2 లో



నేటి నుంచి హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి భారీ పాదయాత్ర

- హైదరాబాద్‌లో రేపటి నుంచి మూడు రోజుల పాటు 'నషా ముక్త భారత్' పాదయాత్ర
- అంబర్‌పేట్ నుంచి జూబ్లీహిల్స్ వరకు 30 కిలోమీటర్ల మేర సాగనున్న ప్రచార ర్యాలీ
- డ్రగ్స్ బారినపడి యువత భవిష్యత్తు నాశనం కావద్దన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

కేటీఆర్ బయటపెట్టిన తర్వాతనే రేవంత్ ప్రభుత్వం

బ్యాక్ డేట్‌తో ఉత్తరాలు రాసింది

- పల్నాడు వాటర్ గ్రిడ్ అంశంపై రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు తీవ్ర విమర్శలు
- ప్రాజెక్టు వివాదంలో ప్రభుత్వం వెనుకటి తేదీతో లేఖలు రాసిందన్న మాజీ మంత్రి హరీశ్ రావు
- చేతకానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు నోరు లేపుతున్నారని విమర్శ



హైదరాబాద్: నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ అంశంలో తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం తీవ్రరూపం దాల్చింది. ఈ ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయి, తప్పించుకునేందుకు మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

తిరుమల చరిత్రలోనే భారీ విరాళం.. చంద్రబాబు సమక్షంలో రూ. 160 కోట్ల స్వర్ణాభరణాలను సమర్పించనున్న భక్తుడు

తిరుపతి: తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి ఓ భక్తుడు ఏకంగా 121 కిలోల స్వర్ణాభరణాలను విరాళంగా సమర్పించనున్నారు. తిరుమల ఆలయ చరిత్రలోనే ఇది అత్యంత భారీ వ్యక్తిగత కానుకగా రికార్డు సృష్టించనుంది. ఈ నెల 26న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి (టీటీడీ) ఈ ఆభరణాలను దాత అధికారికంగా అందజేయనున్నారు. ఈ స్వర్ణాభరణాల విలువ మార్కెట్లో సుమారు రూ. 150 కోట్ల నుంచి రూ.160 కోట్ల వరకు ఉంటుందని అంచనా. స్వామివారి నిత్య కైంకర్యాలు, ప్రత్యేక అలంకరణలకు అనుగుణంగా 45 నుంచి 46 రకాల ఆభరణాలతో తొమ్మిది సెట్లను ప్రత్యేకంగా చేయించారు. ఇందుకోసం టీటీడీ అధికారులతో సంప్రదింపులు జరిపి, ఆగమ శాస్త్ర నిబంధనల ప్రకారం దాదాపు 15 నెలల పాటు శ్రమించి వీటిని సిద్ధం చేయించారు. ఓ ఎన్నారై పారిశ్రామికవేత్త తాను స్థాపించిన కంపెనీ లాభాల్లో భాగంగా బంగారాన్ని వేంకటేశ్వరస్వామికి ఇవ్వాలని నిర్ణయించారు. శ్రీవారి అనుగ్రహం వల్లే వ్యాపారంలో ఈ స్థాయికి చేరుకున్నానని నమ్మిన ఆయన, తన మొక్కు ప్రకారం లాభాల్లో వాటాను స్వామివారికి బంగారు రూపంలో చెల్లించాలని నిర్ణయించుకున్నారు. అయితే, తన పేరును ఎట్టిపరిస్థితుల్లోనూ బయటకు వెల్లడించవద్దని ఆయన ముఖ్యమంత్రికి విన్నవించి అజ్ఞాతంగా ఉండిపోయారు. ఈ అపూర్వ కానుక సమర్పణ కార్యక్రమంలో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి నవంబర్ 26న తిరుమలకు రానున్నారు. స్వామివారి దర్శనం అనంతరం, రానున్న వైకుంఠ ఏకాదశి పర్వదిన ఏర్పాట్లపై టీటీడీ ఉన్నతాధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు.

ఏపీని మేజర్ మారిటైం, ఇండస్ట్రియల్ గేట్‌వేగా
తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం

విశాఖపట్నం: 'మారిటైం రంగంలో ఆగ్నేయాసియా దేశాలతో బలమైన, శాశ్వత భాగస్వామ్యాలను కోరుకుంటున్నాం. సముద్రాల అనుసంధానం, సాంకేతికత, స్వచ్ఛ ఇంధనం, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పనిచేసేందుకు ఏపీ సిద్ధంగా ఉంది. దేశ తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రమైన విశాఖ.. వాణిజ్య, సాంకేతిక రంగాల్లో అభివృద్ధి చెందుతోంది. ఏపీని మేజర్ మారిటైం, ఇండస్ట్రియల్ గేట్‌వేగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం' అని విద్య, ఐటీశాఖల మంత్రి లోకేశ్ అన్నారు. ఇండియా ఫౌండేషన్, విదేశాంగ శాఖల భాగస్వామ్యంతో విశాఖలో సోమవారం నిర్వహించిన 'ఆసియన్-ఇండియా మారిటైం కాన్‌క్లేవ్'లో విదేశీ వ్యవహారాల శాఖ సహాయమంత్రి పబిత్ర మార్గరీటాతో కలిసి లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 'రామాయపట్నం, మూలపేట, మచిలీపట్నం, కాకినాడల్లో పోర్టుల నిర్మాణం సాగుతోంది. రవాణా అనుసంధానాన్ని మెరుగు పరచడంతోపాటు ఏపీ సహా పొరుగు రాష్ట్రాల్లోని పరిశ్రమలకు ఈ పోర్టులు తోడ్పాటునందిస్తాయి. దుగరాజపట్నంలో రూ.30 వేల కోట్ల పెట్టుబడితో మేజర్ షిప్ బిల్డింగ్ క్లస్టర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించాం. విశాఖలో పోర్టు విస్తరణ, లాజిస్టిక్స్, ప్రత్యేక టెర్మినల్స్, నౌకల మరమ్మతులు తదితరాలకు రూ.7,500 కోట్ల విలువైన ఐదు అవగాహన ఒప్పందాలు గత వారమే కుదిరాయి' అని లోకేశ్ వివరించారు.

2028 కల్లా 5వేల మందికి శిక్షణ

'2028 నాటికి 5వేల మంది సముద్రరంగ నిపుణులకు శిక్షణ ఇవ్వాలని ఏపీ మారిటైం పాలసీ నిర్దేశించింది. షిప్ బిల్డింగ్, మెరైన్ ఇంజినీరింగ్, లాజిస్టిక్స్, మారిటైం టెక్నాలజీ తదితర రంగాల్లో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నాం. జువ్వలదిన్నె వద్ద మానవ రహిత సముద్ర వ్యవస్థల అభివృద్ధికి సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ సంస్థతో కలిసి పనిచేస్తున్నాం' అని లోకేశ్ తెలిపారు. కార్యక్రమంలో నేవీ చీఫ్ అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్, మాజీ ప్రధానాధికారి అడ్మిరల్ దినేష్‌కుమార్ త్రిపాఠి, ఇండియా ఫౌండేషన్ అధ్యక్షుడు రామ్‌మాధవ్, వివిధ దేశాల రాయబారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సముద్ర వాణిజ్యంలో విశాఖపట్నం కీలకపాత్ర పోషించనుందని కేంద్రమంత్రి పబిత్ర మార్గరీటా అన్నారు. కాంక్లేవ్ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆసియా దేశాలతో భారత్ సంబంధాలు, సముద్రయాన రంగంలో పరస్పర సహకారం, ఏపీ తీరప్రాంత అభివృద్ధి అవకాశాలను వివరించారు. 'భారత్-ఆసియా దేశాల మధ్య బంగాళాఖాతం అనుసంధాన వారధిగా నిలుస్తోంది. సుదీర్ఘ తీరప్రాంతం కలిగిన ఏపీకి సముద్రయాన రంగంలో విస్తృత అవకాశాలు ఉన్నాయి. నౌకా నిర్మాణం, షిప్పింగ్ సహా వివిధ విభాగాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పలు ప్రాజెక్టులను ఆమోదించింది. ఆయా రంగాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతంచేయడం, అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని పెంపొందించడం ద్వారా ఏపీ మరింత పురోగతి సాధించే అవకాశం ఉంది' అని పబిత్ర మార్గరీటా చెప్పారు.

ఏపీలో వేర్వేరు ప్రమాదాల్లో 8 మంది మృతి..
సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

అమరావతి: ఏపీలో వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 8 మంది మృతి చెందడంపై సీఎం చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం విజయనగరం, విశాఖపట్నం, పల్నాడు జిల్లాల్లో చోటుచేసుకున్న ఈ విషాద ఘటనల వివరాలను ఆయన అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విజయనగరం జిల్లా భోగాపురం సమీపంలో జాతీయ రహదారిపై ఆగి ఉన్న ట్యాంకర్‌ను ఓ వాహనం వెనుక నుంచి ఢీకొట్టడంతో నలుగురు అక్కడికక్కడే మరణించారు. డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడమే ఈ ప్రమాదానికి ప్రాథమిక కారణంగా అధికారులు సీఎంకు వివరించారు. ఈ ఘటనలో గాయపడిన వ్యక్తికి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. విశాఖ జిల్లా ఆనందపురం మండలం బాటజంగాలపాలెం టోల్‌గేట్ వద్ద జరిగిన మరో ప్రమాదంలో లారీ క్యాబిన్‌లో మంటలు చెలరేగి డ్రైవర్, క్లీనర్ సజీవ దహనమయ్యారు. ఇక, పల్నాడు జిల్లా క్రోసూరు మండలంలో అమరావతిలో దర్శనం ముగించుకుని తిరిగి వస్తున్న అయ్యప్ప భక్తుల కారు, డ్రైవర్ నిద్రమత్తు కారణంగా అదుపుతప్పి కాలువలో పడిపోయింది. ఈ ఘటనలో ఇద్దరు భక్తులు ప్రాణాలు కోల్పోగా, మరొకరు గాయపడ్డారు. ఈ మూడు ఘటనలపై సమగ్ర సమీక్ష జరపాలని పోలీస్, రవాణా శాఖ అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ప్రమాదాల కట్టడికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు.

గోదావరి పుష్కరాలు-2027: లోగో,
ట్యాగ్‌లైన్ పోటీలు ప్రారంభం, బహుమతుల వివరాలివే

గోదావరి: గోదావరి పుష్కరాలు-2027ను కుంభమేళా స్థాయిలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం భారీ సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా పుష్కరాల విశిష్టతను చాటే అధికారిక లోగో.. ఆకర్షణీయమైన ట్యాగ్‌లైన్ రూపకల్పన కోసం ప్రత్యేక పోటీలను ప్రకటించింది. హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని జేఎన్‌ఏఎఫ్‌ఏ విశ్వవిద్యాలయంలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లతో పాటు పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్‌లో విద్యార్థులు, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన ఉత్తమ డిజైనర్లకు ప్రభుత్వం ఆకర్షణీయమైన నగదు పురస్కారాలను ప్రకటించింది. మొదటి బహుమతి కింద రూ.1 లక్ష, రెండో బహుమతిగా రూ.50 వేలు, మూడో బహుమతిగా రూ.25 వేలు అందజేయనున్నారు. కళాకారులు, విద్యార్థులు, డిజైనర్లతో పాటు సాధారణ ప్రజలు సైతం ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. ఆసక్తి ఉన్నవారు తమ ఎంట్రీలను ఈ నెల 30వ తేదీలోపు godavaripushkaralutg@gmail.com అనే ఈమెయిల్‌కు పంపాల్సి ఉంటుంది. తెలంగాణ సంస్కృతి, గోదావరి నది పవిత్రత, ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడేలా లోగో, ట్యాగ్‌లైన్‌లను తీర్చిదిద్దాలని నిపుణులు సూచించారు. ఎంపికైన లోగో, ట్యాగ్‌లైన్‌ను పుష్కరాల ప్రచారంలో అధికారికంగా విస్తృతంగా వినియోగించనున్నారు. పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే ఈ పవిత్ర పుష్కరాలకు దేశవిదేశాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలిరానున్నారు. బాసర, ధర్మపురి, కాళేశ్వరం, భద్రాచలం, కోటిలింగాల వంటి ప్రధాన పుణ్యక్షేత్రాలతో పాటు తీర ప్రాంతాల్లోని ఘాట్ల ఆధునికీకరణ, విస్తరణ పనులపై ప్రభుత్వం ఇప్పటి నుంచే కసరత్తు మొదలుపెట్టింది. రవాణా, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా సమన్వయం చేస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ రహిత పుష్కరాలుగా నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తోంది.

సముద్రంలో గల్లంతైన కాకినాడ మత్స్యకారులు..
10 రోజులుగా లభించని ఆచూకీ



కాకినాడ: కాకినాడ జిల్లాలో సముద్రంలో వేటకు వెళ్లిన ఏడుగురు మత్స్యకారులు గల్లంతయ్యారు. గత 10 రోజులుగా వారి నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడంతో వారి ఆచూకీ తెలియక కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. వివరాల్లోకి వెళితే... కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం సుబ్బంపేట గ్రామానికి చెందిన ఏడుగురు మత్స్యకారులు ఈ నెల 11న వేట నిమిత్తం బోటులో సముద్రంలోకి వెళ్లారు. వేటకు వెళ్లిన తర్వాత వారు నవంబర్ 14 వరకు ఫోన్ ద్వారా కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ అందుబాటులోనే ఉన్నారు. అయితే ఆ తర్వాతి నుంచి వారి ఫోన్లు కలవకపోవడం, ఎలాంటి సమాచారం అందకపోవడంతో సంబంధాలు పూర్తిగా తెగిపోయాయి. నవంబర్ 14 తర్వాత వారి నుంచి ఎలాంటి స్పందన లేకపోవడం, ఇప్పటివరకు తిరిగి రాకపోవడంతో దాదాపు 10 రోజులుగా మత్స్యకారుల పరిస్థితి ఏంటనేది తెలియరాలేదు. "ఈనెల 14 వరకు ఫోన్ ద్వారా మాతో అందుబాటులో ఉన్నారు. ఆ తర్వాత వారి నుంచి ఎలాంటి సమాచారం లేదు" అని బాధిత కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సముద్రంలో ప్రతికూల వాతావరణం వల్ల చిక్కుకున్నారా లేక బోటులో ఏదైనా సాంకేతిక లోపం తలెత్తిందా అనే విషయాలు తెలియాల్సి ఉంది. రోజుల తరబడి ఆచూకీ లభించకపోవడంతో ఆ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలముకున్నాయి. తమ వారిని క్షేమంగా తీసుకురావాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

డిసెంబర్ 7 నుంచి 9 ఈ సమ్మిట్ కోసం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026 దాదాపు 80 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో అతిపెద్ద బహుళ రంగాల ఎక్స్‌పోగా నిర్వహిస్తున్నట్టు ముఖ్యమంత్రి . రేవంత్ రెడ్డి గారు తెలిపారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు మూడు రోజుల పాటు నిర్వహించే ఈ సమ్మిట్ కోసం ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో జరిగిన ఈ సమీక్షలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారు, ఎంపీ వేం నరేందర్ రెడ్డి గారు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు గారు, సలహాదారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్ల పురోగతిని ముఖ్యమంత్రి గారు అధికారులను అడిగి తెలుసుకున్నారు. సమ్మిట్ వేదిక, వివిధ హాళ్లు, అంతర్జాతీయ ప్రతినిధుల ఆహ్వానాలు, కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్‌లో భాగంగా రక్షా ఎక్స్‌పో, ఇండియా జాయ్, స్టార్టప్ పెవిలియన్, ఫార్మా అండ్ లైఫ్ సైన్సెస్ ఎక్స్‌పో, వ్యవసాయ అనుబంధ రంగాల ప్రదర్శన, తెలంగాణ పెవిలియన్, ఎడ్యుకేషన్ ఎక్స్‌పో, క్లైమేట్ కాంక్లేవ్‌ల నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సమ్మిట్ కోసం వివిధ రంగాల నుంచి దాదాపు వెయ్యికి పైగా కంపెనీల ప్రతినిధులు పాల్గొననున్న నేపథ్యంలో వారికి ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతినిధులు సులభంగా ప్రవేశించేందుకు ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీని వాడాలని సూచించారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఆధునిక సాంకేతికత, ఆవిష్కరణలు, ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యమిస్తూ సమ్మిట్ నిర్వహిస్తున్నందున, ఆహ్వానాలు పంపే విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతినిధులతో అత్యంత మర్యాదగా వ్యవహరించేలా విధుల్లో ఉన్న అధికారులకు శిక్షణ ఇవ్వాలని అన్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, కాకతీయుల శిల్పకళ, సమ్మక్క సారలమ్మ ఆలయంలో ఉన్న తోరణాల నమూనాలు, సోమశిల ఆలయం, నిర్మల్ పెయింటింగ్స్, రాష్ట్రానికి చెందిన భౌగోళిక సూచీ (+x) గుర్తింపు ఉన్న ఉత్పత్తులు, చేనేత, రాష్ట్ర అభివృద్ధి, గాంధీ సరోవర్ ప్రాజెక్టు తదితర భవిష్యత్ ప్రణాళికలను ప్రతిబింబించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు.

ముఖ్యమైన ప్రతినిధులకు ఆహ్వానాలు పంపే బాధ్యతను ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టివిక్రమార్క గారు, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, శ్రీధర్ బాబు గార్లకు అప్పగించాలని ఆదేశించారు. గ్లోబల్ సమ్మిట్‌కు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. రాష్ట్రాల ముఖ్యమంత్రులను కూడా సమ్మిట్‌కు ఆహ్వానించాలని సూచించారు. రక్షా ఎక్స్‌పోలో భాగంగా డిసెంబర్ 7న సాయుధ దళాల పతాక దినోత్సవం ను పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించారు. ఎయిర్ షోతో పాటు ఇతర కార్యక్రమాలను వీక్షించేందుకు ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు అవకాశం కల్పించాలని సూచించారు. క్లైమేట్ కాంక్లేవ్‌లో భాగంగా సద్గురు జగ్గీ వాసుదేవ్ గారు, ఐక్యరాజ్యసమితి ప్రతినిధులు, వివిధ ప్రపంచ స్థాయి నిపుణులు ప్రసంగించనున్నారు. స్థానికంగా ఉన్న ఇక్రిశాట్ వంటి సంస్థల నుంచి శాస్త్రవేత్తలు, స్టార్టప్‌లు, స్వచ్ఛంద సంస్థలను కూడా భాగస్వాములను చేయాలని నిర్ణయించారు. గ్రీన్ ఎకానమీకి సంబంధించిన పెట్టుబడులపై రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నారు. ఎడ్యుకేషన్ కాంక్లేవ్‌లో భాగంగా యూకే పెవిలియన్, యూరోపియన్ పెవిలియన్‌లతో పాటు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వంటి ప్రతిష్ఠాత్మక విశ్వవిద్యాలయాల ప్రదర్శనలతో పాటు, ఐఎస్‌బీ, ఐఐటీ హైదరాబాద్, నల్సార్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ సహా తెలంగాణలోని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల ప్రతినిధులు అంతర్జాతీయ అతిథులతో చర్చలకు వీలుగా స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నారు. డిసెంబర్ 7న అంతర్జాతీయ విద్యావేత్తలు, నిపుణులతో "Schools of the Future" అనే అంశంపై ప్రత్యేక చర్చలో ముఖ్యమంత్రి గారు పాల్గొంటారు. డిసెంబర్ 8న "Reforms for Educational Institutions" అనే అంశంపై చర్చలో పాల్గొంటారు. ఇండియా జాయ్ 2026 కాంక్లేవ్‌లో భాగంగా దాదాపు 150 యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, కామిక్స్ రంగాల కంపెనీలు పాల్గొననున్నాయి. ఇందులో అడోబ్, సోనీ, ఉబిసాఫ్ట్ వంటి ప్రముఖ సంస్థలు ప్రదర్శనలు ఇవ్వనున్నాయి.

బంగాళాఖాతంలో ద్రోణి ప్రభావం..
ఏపీలో నేడు కూడా వర్షాలు

అమరావతి: బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రానున్న నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) వెల్లడించింది. వర్షాలతో పాటు కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఏపీలో పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. ప్రకాశం జిల్లా ఒంగోలులో రోడ్లపై మోకాలి లోతున నీరు నిలిచింది. నెల్లూరులోనూ వర్షపాతం నమోదైంది. వాతావరణ శాఖ వివరాల ప్రకారం, నైరుతి బంగాళాఖాతం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు తూర్పు గాలుల ద్రోణి విస్తరించి ఉంది. దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. రానున్న 24 గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, శ్రీ సత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే వీలుంది. వీటితో పాటు మిగిలిన జిల్లాల్లోనూ అక్కడక్కడ చెదురుమదురు జల్లులు పడే అవకాశముందని అధికారులు తెలిపారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న ఈ మార్పుల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులు వీచే సమయంలో ప్రజలు ఎవరూ చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో ఉండవద్దని స్పష్టం చేసింది. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు వర్షం పడే సమయంలో సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని విజ్ఞప్తి చేసింది. అత్యవసరమైతే తప్ప వర్షం, పిడుగుల సమయంలో బయటకు రావద్దని సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు, అధికారులు ఎప్పటికప్పుడు తాజా వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

తెలంగాణ మహిళలకు చిలకపచ్చ చీరలు..
ఈ నెల 26న ప్రారంభించనున్న రేవంత్ రెడ్డి

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన మహిళలకు 'ఇందిరమ్మ చీరల' పంపిణీ చేపట్టేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రాజ్యాంగ దినోత్సవమైన నవంబర్ 26న నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. 'ఇందిరా మహిళా శక్తి' పథకంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు కోటి మంది మహిళలకు రామచిలుక రంగు (ప్యారెట్ గ్రీన్) చీరలను అందించనున్నారు. ఆహార భద్రత లేదా రేషన్ కార్డు కలిగిన కుటుంబాల్లోని 18 ఏళ్లకు పైబడిన మహిళలను ఈ పథకానికి లబ్ధిదారులుగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఇందులో గ్రామీణ ప్రాంతాలకు చెందిన 65 లక్షల మంది, పట్టణ ప్రాంతాలకు చెందిన 35 లక్షల మంది మహిళలు ఉన్నారు. మొత్తం కోటి చీరల్లో 6.30 మీటర్ల పొడవు కలిగిన పాలిస్టర్ చీరలు 95 లక్షలు కాగా, 9 మీటర్ల పొడవు ఉండే పాలీ-కాటన్ చీరలు 5 లక్షలు ఉన్నాయి. స్థానిక చేనేత రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు సిరిసిల్ల తదితర ప్రాంతాల్లోని నేత కార్మికులకు చేతినిండా పని కల్పించే ఉద్దేశంతో ఈ చీరల తయారీ బాధ్యతలను వారికి అప్పగించారు. ఈ పంపిణీ ప్రక్రియను అత్యంత పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను వినియోగిస్తున్నారు. అర్హులైన మహిళలు తమ గ్రామాలు, వార్డుల్లోని పంపిణీ కేంద్రాల వద్ద రేషన్ కార్డు, ఆధార్ వివరాలను సమర్పించి చీరలను తీసుకోవచ్చు. వాస్తవానికి ఈ కార్యక్రమాన్ని నవంబర్ 19న ప్రారంభించాలని తొలుత నిర్ణయించినప్పటికీ, అనివార్య కారణాలతో నవంబర్ 26కు రీషెడ్యూల్ చేశారు. జిల్లా కలెక్టర్లు, జిల్లాల ఇన్‌ఛార్జ్ మంత్రుల పర్యవేక్షణలో ఈ పంపిణీ ప్రక్రియ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగనుంది.

కేటీఆర్ బయటపెట్టిన తర్వాతనే రేవంత్ ప్రభుత్వం
బ్యాక్ డేట్‌తో ఉత్తరాలు రాసింది

హైదరాబాద్: నాగార్జునసాగర్ రిజర్వాయర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పల్నాడు వాటర్ గ్రిడ్ ప్రాజెక్ట్ అంశంలో తెలంగాణలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాజకీయ వివాదం తీవ్రరూపం దాల్చింది. ఈ ప్రాజెక్టు విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డంగా దొరికిపోయి, తప్పించుకునేందుకు ఎదురుదాడి చేస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు ఆరోపించారు. పల్నాడు ప్రాజెక్టు టెండర్ల వ్యవహారాన్ని పత్రికలు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బయటపెట్టిన తర్వాతనే రేవంత్ ప్రభుత్వం బ్యాక్ డేట్‌తో ఉత్తరాలు రాసిందని హరీశ్ రావు పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుకు 2025 జనవరి 24నే టెండర్లు పిలిచారని, అప్పుడే ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. నీటిపారుదల శాఖ మంత్రి సొంత జిల్లాలో ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయి లేదని, తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునేందుకు గొంతు పెంచితే సరిపోదని ఆయన మండిపడ్డారు. మరోవైపు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ వివాదంపై స్పందిస్తూ గత బీఆర్ఎస్ ప్రభుత్వమే దీనికి బాధ్యత వహించాలని తెలిపారు. 2022 ఫిబ్రవరి 16న నాటి వైఎస్ జగన్ ప్రభుత్వం జీవో నెం. 56 జారీ చేసినప్పుడు కేసీఆర్ ప్రభుత్వం ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదని ఆయన పేర్కొన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే ఈ విషయాన్ని గుర్తించి, కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ), కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసి ప్రాజెక్ట్ పనులను అడ్డుకునే ప్రయత్నం చేశామని సీఎం వివరించారు. ఇదే సమయంలో, ఆంధ్రప్రదేశ్ అధికారులు స్పందిస్తూ.. కేటాయించిన వాటా నుంచే 1.865 టీఎంసీల తాగునీటిని తీసుకుంటున్నామని, దీనికి కొత్త అనుమతులు అవసరం లేదని స్పష్టం చేస్తున్నారు.

నాన్నను చంపేందుకే సెక్యూరిటీ తీసేశారు: రాజీవ్
గాంధీ హత్యపై రాహుల్ గాంధీ షాకింగ్ కామెంట్స్

ఢిల్లీ: "మా నాన్నను చంపడానికే కావాలని భద్రత తొలగించారు.. ఇందులో ఎలాంటి ప్రమాదం లేదు. ఇదంతా పక్కా కుట్ర!" అంటూ లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్య వెనుక నాటి పరిస్థితులను గుర్తుచేసుకుంటూ ఆయన తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. సోనియా గాంధీ రాసిన 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' ఆత్మకథ నేపథ్యంతో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, సోనియా గాంధీ కూర్చొని మాట్లాడుకున్న 23 నిమిషాల ప్రత్యేక వీడియోను మంగళవారం సామాజిక మాధ్యమాల్లో విడుదల చేశారు. రాజీవ్ గాంధీ ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో బిహార్ పర్యటనకు వెళ్లినప్పుడు ఆయన కాన్వాయ్‌పై రాళ్లు, బండరాళ్లతో దాడి జరిగిందని సోనియా గాంధీ ఈ సంభాషణలో గుర్తుచేశారు. ఆ పర్యటనలో తండ్రితో పాటే ఉన్న చిన్ననాటి రాహుల్.. ఇంటికి రాగానే కుటుంబంతో ఆందోళన పంచుకున్నారు. "నాన్న భద్రత కోసం ఏదైనా చేయకపోతే త్వరలోనే ఆయన అంత్యక్రియలకు వెళ్లాల్సి వస్తుంది" అని హెచ్చరించినట్లు రాహుల్ వెల్లడించారు. రాజీవ్ గాంధీ హత్యకు అనుకూలంగా కుట్

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెక్కి

డిఆర్ఓ దశరథ్ నాయక్ మృతి పట్ల సంతాపం

తెలిపిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : డి ఆర్ ఓ దశరథ్ నాయక్ గారి ఆకస్మిక మృతి పట్ల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు వేరువేరు ప్రకటనలో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు . డి ఆర్ ఓ రూపావత్ దశరథ్ నాయక్ ఆకస్మిక మరణవార్త తనను తీవ్ర దిగ్భ్రాంతికి, ఆవేదనకు గురిచేసిందని రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, ఎస్టీ సంక్షేమం, దివ్యాంగులు, సీనియర్ సిటిజన్లు మరియు ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు.జిల్లా రెవెన్యూ అధికారిగా పనిచేస్తున్న దశరథ నాయక్ గుండెపోటుతో ఆకస్మికంగా మరణించడం బాధాకరమని రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.పుదుచ్చేరికి ప్రయాణిస్తున్న సమయంలో, జిప్మెర్ ఆసుపత్రికి చేరుకోవడానికి కొద్ది నిమిషాల ముందు ఆయన అకస్మాత్తుగా గుండెపోటు కు గురికావడం అత్యంత విషాదకరమని మంత్రులు పేర్కొన్నారు. వెంటనే ఆయనను జిప్మెర్ ఆసుపత్రికి తరలించి వైద్యులు సి పి ఆర్ చికిత్స అందించినప్పటికీ, ఆయన ప్రాణాలను కాపాడలేకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ విషాద సమయంలో రూపావత్ దశరథ్ నాయక్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు మంత్రులు పేర్కొన్నారు.ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో ఆయన అందించిన సేవలు, విధుల పట్ల ఆయన చూపిన అంకితభావం స్మరణీయమని పేర్కొంటూ, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ గోడపత్రిక విడుదల చేసిన జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ .

డిసెంబర్ 11 నుండి 22 వరకు జాతీయ యువజన క్రీడలు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.లోకల్ గైడ్ : ,యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, జాతీయ స్థాయిలో క్రీడాకారులు ప్రతిభను చాటుకునే అవకాశం కల్పించేందుకు ఖేలో ఇండియా యూత్ గేమ్స్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు సంబంధించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు హైదరాబాద్, వరంగల్, నిజామాబాద్, కరీంనగర్, మహబూబ్‌నగర్, ఖమ్మం పట్టణాల్లో జాతీయ యువజన క్రీడలు జరగనున్నాయని ,ఈ క్రీడలపై ప్రజల్లో, ముఖ్యంగా యువతలో విస్తృత అవగాహన కల్పించాలని కోరారు.క్రీడలు యువతలో క్రమశిక్షణ, పట్టుదల, ఐక్యత, ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందిస్తాయని తెలిపారు. క్రీడాకారులు జాతీయ స్థాయిలో తమ ప్రతిభను ప్రదర్శించి రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ విజయవంతం కావడానికి సంబంధిత శాఖల అధికారులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేఖర్ రెడ్డి , జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ , జిల్లా అధికారులు ఉన్నారు.

వివో ఏలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వాగ్దానం అమలు చేయాలి.

తొలగించిన వివోఏని విధులలోకి తీసుకోవాలి.

వివోఎల పై అధికారుల వేధింపులు అరికట్టాలి.

రాష్ట్ర అధ్యక్షులు ఎం. నగేష్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వివో ఏలకు ఇచ్చిన వాగ్దానం అమలు చేయాలి వివోఎల పై అధికారుల వేధింపులు అరికట్టాలని వివోఏలకు ఉద్యోగ భద్రత కల్పించాలని తొలగించిన వివోఏ ని విధులలోకి తీసుకోవాలని తెలంగాణ ఐకెపి వివో ఏ ఉద్యోగుల సంఘం (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షులు ఎం నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . తెలంగాణ ఐకెపి వివో ఎలా సంఘం (సీఐటీయూ) లిజిల్లా విస్తృత సమావేశం జిల్లా అధ్యక్షుడు సిహెచ్ దుర్గయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన నగేష్ మాట్లాడుతూ వివోఏ గా పనిచేస్తున్న అన్నపూర్ణను అకారణంగా తొలగించడంతో మండల కేంద్రంలోని సమైక్య ఆఫీస్ ముందు తిప్పర్తి మండల వివోఏ చేస్తున్న సమ్మెను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఎటువంటి ఆరోపణలు లేకుండా రాజకీయ ఒత్తిడితో అన్నపూర్ణను వీధిలో నుంచి తొలగించారని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేనియెడల మండలంలోని వివోఏలందరూ సమ్మెలో ఉంటారని ఈ ఉద్యమాన్ని ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు.సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎండి సలీం, జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ ఉద్యోగ భద్రత లేకుండా కనీస వేతనం లేకున్నా అనేక సంవత్సరాలుగా పనిచేయడం జరుగుతుందని చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న కొందరు కావాలని ఉద్యోగులను ఇబ్బంది పెడుతున్నారని ఇటువంటి చర్యలు మానుకోవాలని వారు అన్నారు వెంటనే అన్నపూర్ణ ను విధుల్లోకి తీసుకునేంతవరకు సమ్మె కొనసాగుతుందని ఈ ఉద్యమనికి సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అందోళన జరుగుతుందని అన్నారువివోఏ పై జిల్లా పిడి ఏపీయం కావాలని కార్మికులపై ఒత్తిడి చేస్తూ ఉన్నారని జిల్లా పిడి ఏపిఎం తమ వైఖరి మార్చుకొని కార్మికుల పక్షాన ఉండాలని వివొఏ ని వీధిలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు లకపక రాజు, యూనియన్ జిల్లా కార్యదర్శి సులోచన జిల్లా నాయకులు రేణుక, సువర్ణ,మంగ,రుమానా, మల్లయ్య, లక్ష్మి, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 25 నుంచి నల్లగొండ లో అగ్రిగోల్డ్ బాధితుల వెరిఫికేషన్.

అగ్రిగోల్డ్ బాధితుల సంఘం జిల్లా అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి.

రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా తేదీలు, కేంద్రాల వివరాలను సీఐడీ ప్రకటించింది.

రూ.447 కోట్ల కుంభకోణం.. 1.65 లక్షల మంది బాధితులకు వెరిఫికేషన్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : ఈ నెల 25 నుంచి ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అగ్రిగోల్డ్ డిపాజిటర్లకు సంబంధించిన బాండ్ పత్రాల వెరిఫికేషన్ ప్రక్రియకు తెలంగాణ సీఐడీ శాఖ డైరెక్టర్ షెడ్యూల్ విడుదల చేశారనీ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పల్లా దేవేందర్ రెడ్డి, కార్యదర్శి జి యాదయ్య తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాలు, మండలాల వారీగా వెరిఫికేషన్ తేదీలు, కేంద్రాలు, వెరిఫికేషన్ నిర్వహించే అధికారుల వివరాలను ప్రకటించింది.అగ్రిగోల్డ్‌కు సంబంధించిన సుమారు రూ.447 కోట్ల కుంభకోణంలో ఇప్పటికే ముగ్గురు నిందితులను సీఐడీ అరెస్టు చేసింది. ఈ వ్యవహారంలో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.65 లక్షల మంది బాధితులు ఉన్నట్లు గుర్తించారు. బాధితులకు సంబంధించిన డిపాజిట్ బాండ్ పత్రాలు, ఇతర ఆధారాల పరిశీలన కోసం ప్రత్యేకంగా వెరిఫికేషన్ కార్యక్రమాన్ని చేపడుతోంది.ఈ మేరకు జిల్లాలు, మండలాల వారీగా వెరిఫికేషన్ తేదీలు, నిర్వహించే ప్రదేశాలు, బాధ్యతలు నిర్వర్తించే అధికారుల వివరాలతో కూడిన సమగ్ర షెడ్యూల్‌ను సీఐడీ విడుదల చేసింది. వెరిఫికేషన్‌కు హాజరయ్యే బాధితులు తప్పనిసరిగా తమ వద్ద ఉన్న అగ్రిగోల్డ్ డిపాజిట్ బాండ్ పత్రాలు, సంబంధిత రశీదులు, గుర్తింపు కార్డులు తదితర అవసరమైన ఆధారాలను తీసుకురావాలని సూచించింది.బాధితులు తమకు కేటాయించిన తేదీ, వెరిఫికేషన్ కేంద్రం వివరాలను పరిశీలించి, నిర్ణీత సమయంలో సంబంధిత అధికారుల ఎదుట హాజరుకావాలని కోరారు. నల్లగొండ జిల్లా లో ఆర్మ్ రిజర్వ్ హెడ్ కోర్టర్స్ లో రోజు 250 మంది కి వెరిఫికేషన్ జరుగుతుందని మండలాల వారీగా కేటాయించిన తేదీలలో పాల్గొనాలని వారు కోరారు.

అప్రజాస్వామికమైన ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలి.

సోహం ఇతనాల్ ఇండస్ట్రీ నుండి కృష్ణా నది జలాలను కాపాడాలి.

వీర్లపాలెం ప్రజల ప్రాణాలు కాపాడాలి .



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : విద్యావంతుల వేదిక,మానవ హక్కుల వేదిక, ప్రజాసంఘాల ఐక్యవేదిక డిమాండ్ 20 నవంబర్ 2026 రోజున దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో సోహం ఇండస్ట్రీ ఇతనాల్ కంపెనీకి సంబంధించి జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ ఆప్రజాస్వామికమైనదని తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు ప్రజాసంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ బి రామయ్య, మానవ హక్కుల వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి జి.వెంకటరమణ అన్నారు. వీర్లపాలెం గ్రామ ప్రజలతో తెలంగాణ విద్యావంతుల వేదిక మానవ హక్కుల వేదిక తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ప్రజాసంఘాల ఐక్యవేదిక,జనవిజ్ఞాన వేదిక జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ పై నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ గారికి అట్టి ప్రజాభిప్రాయ సేకరణ రద్దు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణ నిర్బంధాల మధ్య బెదిరింపుల మధ్య కొనసాగిందని ఇది ప్రజా వ్యతిరేకమైన ప్రజాభిప్రాయ సేకరణని వారన్నారు. వీర్లపాలెం గ్రామంలో సుమారు 5000 మంది జనాభా ఉంటే ఈ 20 మందికి లోపే అభిప్రాయాలు తీసుకోవడం ఇది ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణకు నిదర్శనం అన్నారు. కంపెనీకి సంబంధించిన కొంతమంది తాబేదారులను తీసుకొచ్చి వారి అభిప్రాయాలను ఇప్పించడం,అక్కడి షెడ్యూల్ ట్రైబల్ ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకపోవడం అసమాన వైఖరికి నిదర్శనం అన్నారు.ఇతనాల్ కంపెనీలపై అధ్యయనం చేసినటువంటి నిపుణుల యొక్క అభిప్రాయాలు కూడా పరిగణలోకి తీసుకోకపోవడం ప్రభుత్వం యొక్క నియంతృప్తి నిదర్శనం అన్నారు. కొంతమంది వ్యక్తులు ఈ కంపెనీ పట్ల మాకు అపోహాలు ఉన్నాయని దీని ద్వారా క్యాన్సర్ వస్తుందని మరియు కృష్ణా నది జలాలు కలుషితమయ్యే అవకాశం ఉందని, కృష్ణా నదికి ఈ కంపెనీ పెట్టబోయే ప్రాంతానికి 3 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉండడం తీవ్రమైనటువంటి భయాన్ని కలిగిస్తుందన్నారు.సందేహాలు వ్యక్తం చేసినప్పటికీ కాలుష్య నియంత్రణ మండలి అధికారులు గాని ఆర్డిఓ గాని , కంపెనీ యజమాన్యం గాని ఎలాంటి సమాధానం ఇవ్వకుండా అర్ధాంతరంగా ప్రజాభిప్రాయ సేకరణ ముగించారు.కొంతమంది యువకులు హైకోర్టులో రిట్ పిటీషన్ వేసినప్పటికీ హైకోర్టు ధర్మాసనం వారి యొక్క అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని తీర్పు ఇచ్చినప్పటికీ అట్టి తీర్పును ధిక్కరించి వారందరినీ అక్రమంగా అరెస్టు చేసి వేరువేరు పోలీస్ స్టేషన్ లో నిర్భందించడం జరిగిందన్నారు.ఇది అప్రజాస్వామిక చర్యగా మేము భావిస్తున్నాం అన్నారు.కాలుష్యం వెదజల్లని, ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లని ఎలాంటి పరిశ్రమలు పెట్టినా ఆ ప్రాంత ప్రజలు స్వాగతించడానికి సిద్ధంగా ఉన్నారని వారన్నారు. ఒకవైపు ఎల్ నినో ప్రభావంతో ప్రజలు రైతాంగం తీవ్రమైన కరువుతో అల్లాడుతుంటే, మరొకవైపు విషపూరితమైన కంపెనీలను తీసుకొచ్చి,రోజుకు 60 లక్షల లీటర్ల నీటిని కృష్ణా నది నుండి తీసుకోవడం,ప్రజల ప్రాణాలతో చేలగాటమాడడం విధ్వంసక అభివృద్ధికి నిదర్శనం అన్నారు.ప్రజాస్వామికంగా జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ రద్దుచేసి నూతనంగా ప్రజాభిప్రాయ సేకరణ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.ఎలాంటి భయభ్రాంతులకు లోను కాకుండా బెదిరింపులకు పాల్పడకుండా ప్రజలందరికి స్వేచ్ఛాయుతమైన వాతావరణంలో తమ యొక్క అభిప్రాయాలను కంపెనీ పట్ల వెల్లడించే విధంగా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక సుదర్శన్, ధర్మసమాజ్ పార్టీ నాయకులు ఎల్లయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా కన్వీనర్ సుధాకర్ రెడ్డి, ఆ ప్రాంత ప్రజలు నినాబాద్ సిపాయి, కుంజ రామయ్య, అల్లం నాగరాజు, వినోద్ నాయక్, ఆంగోతు బాలు,రూపావత్ సైదా, రూపవత్ లక్ష్మి, మూడావత్ కిరి, కృపావతు బాజు, ఏడుపాల సౌజన్య, ధనావత్ సైది , తోపాటు వంద మంది వీర్లపాలెం ప్రజలు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.



కార్తీక పౌర్ణమి, గురునానక్ జయంతి శుభాకాంక్షలు తెలిపిన మారబోయిన రవి యాదవ్

-అన్ని మతాలను సమదృష్టితో చూడాలన్న గురునానక్ బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శం







సైబరాబాద్, నవంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ: పరమశివుడు, శ్రీ మహావిష్ణువులకు అత్యంత ప్రీతికరమైన పవిత్రమైన మాసంగా కార్తీక మాసానికి విశేషమైన ఆధ్యాత్మిక ప్రాధాన్యత ఉందని గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్, శేరిలింగంపల్లి నియోజకవర్గ ఉమ్మడి మూడు డివిజన్ల ఇంచార్జ్ మారబోయిన రవి యాదవ్ పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్తీక మాసంలో శివకేశవులను భక్తిశ్రద్ధలతో ఆరాధించడం, దీపారాధన చేయడం, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం ఎంతో విశిష్టమైనదని తెలిపారు. ఈ పవిత్ర కార్తీక పౌర్ణమి సందర్భంగా ఆదిదేవులైన పరమశివుడు, శ్రీ మహావిష్ణువుల కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, సంతోషం, ఐశ్వర్యం వెల్లివిరియాలని, సమాజంలో సోదరభావం, ఐక్యత మరింత బలపడాలని భగవంతుడిని ప్రార్థించారు. అదేవిధంగా సిక్కుల ఆరాధ్య దైవం, ఆదిగురువు గురునానక్ జయంతి సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గురునానక్ బోధించిన సమానత్వం, మానవత్వం, సేవాభావం, సోదరభావం, ప్రేమ, శాంతి వంటి విలువలు నేటి సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. అన్ని మతాలను సమదృష్టితో చూడాలని, కులమతాలకు అతీతంగా ప్రతి మనిషిని గౌరవించాలని గురునానక్ ఇచ్చిన సందేశం మానవాళికి గొప్ప మార్గదర్శకమని తెలిపారు. మత సామరస్యం, పరస్పర గౌరవం, మానవ సేవే నిజమైన ధర్మమనే గురునానక్ సందేశాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు. భిన్న మతాలు, భిన్న సంస్కృతులు కలిగిన భారతదేశంలో ఐకమత్యం, సౌభ్రాతృత్వం కొనసాగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్తీక పౌర్ణమి పవిత్రతతో పాటు గురునానక్ జయంతి అందించే మానవతా సందేశాలు సమాజంలో మంచి ఆలోచనలకు, ఆధ్యాత్మిక చైతన్యానికి, మత సామరస్యానికి దోహదపడాలని మారబోయిన రవి యాదవ్ ఆకాంక్షించారు. ఈ రెండు పర్వదినాలు ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఒక్కరికీ భగవంతుని ఆశీస్సులు లభించాలని మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

కరువుపై చిత్తశుద్ధి లేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

ముందస్తు ప్రణాళిక లేకనే తీవ్ర రూపం దాల్చుతున్న కరువు

ఎంసీపీఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్



వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, నవంబర్24లోకల్ గైడ్ న్యూస్) : వరంగల్ జిల్లాను తీవ్ర కరువు ప్రాంతంగా ప్రకటించాలి, కరువు ను శాస్త్రీయంగా అంచనా వేసి తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలి.ఎంసీపీఐ (యు), ఏఐకేఎఫ్ ఆధ్వర్యంలో రైతుల పంట పొలాల సందర్శన. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ముందస్తు ప్రణాళిక లేకపోవడం వల్లే కరువు పరిస్థితులు తీవ్రరూపం దాల్చుతున్నాయని, ప్రచార ఆర్భాటాలను పక్కనపెట్టి తక్షణమే ప్రత్యేక బడ్జెట్ కేటాయించి కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఎంసీపీఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం రోజున ఎంసీపీఐ(యు), అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకేఎఫ్) ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం దుగ్గొండి మండలంలోని తిమ్మంపేట, గిర్నిబావి, మందపల్లి, చాపలబండ, అడవిరంగాపురం గ్రామాల్లో పర్యటించి రైతుల పంట పొలాలను సందర్శించింది. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి క్షేత్రస్థాయిలో నెలకొన్న కరువు పరిస్థితులను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోయాయని, చెరువులు, కుంటలు, బోర్లలో నీటి నిల్వలు తగ్గిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి పెట్టుబడులు పెట్టిన రైతుల పంటలు సరైన దిగుబడి రాకముందే ఎండిపోతున్నాయని, దీంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతోందని అన్నారు. జిల్లాలో సుమారు 2 లక్షల 90 వేల ఎకరాల్లో పంటలు సాగు చేసినప్పటికీ, కనీసం 50 శాతం విస్తీర్ణంలో కూడా ఆశించిన దిగుబడులు వచ్చే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంతటి తీవ్ర కరువు పరిస్థితులు నెలకొన్నప్పటికీ, క్షేత్రస్థాయిలో శాస్త్రీయంగా కరువు తీవ్రతను అంచనా వేయకుండా కేవలం ఎనిమిది మండలాలను మధ్యస్థ కరువు మండలాలుగా ప్రకటించడం అన్యాయమని విమర్శించారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి వరంగల్ జిల్లాను తీవ్ర కరువు ప్రాంతంగా ప్రకటించాలని, తక్షణమే ప్రత్యేక నిధులు కేటాయించి రైతులకు, వ్యవసాయ కూలీలకు కరువు సహాయక చర్యలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఏఐకేఎఫ్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుసుంబ బాబురావు మాట్లాడుతూ, కరువు కారణంగా పంటల దిగుబడులు కోల్పోయిన రైతులకు వాణిజ్య పంటలకు ఎకరానికి రూ.50 వేల చొప్పున, ఇతర పంటలకు ఎకరానికి రూ.30 వేల చొప్పున నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్రానికి రూ.50 వేల కోట్ల ప్రత్యేక కరువు సహాయక నిధులు కేటాయించేలా అధికార బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. అలాగే పశుగ్రాసం, తాగునీరు, సాగునీటి ఎద్దడి నివారణతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కొరత లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ పంట పొలాల సందర్శనలో ఎంసీపీఐ(యు) డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్, మండల కార్యదర్శి సింగతి మల్లికార్జున్, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగెల్లి కొమురయ్య, మండల సహాయ కార్యదర్శి ఏల్లబోయిన రాజు, నాయకులు నాగెల్లి భాస్కర్, తడుక కౌసల్య, భూపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



కాశీ విశ్వేశ్వర రంగనాథ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు





హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్24(లోకల్ గైడ్ న్యూస్) : వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాశిబుగ్గలో గల కాశీ విశ్వేశ్వర రంగనాథ స్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ తొలి మేయర్, వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో ఉండాలని, ఆధ్యాత్మిక చైతన్యంతో సమాజం మరింత అభివృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో 19, 20వ డివిజన్ల మాజీ కార్పొరేటర్లు, డివిజన్ ఇన్‌చార్జులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గుండెపోటుతో మరణించిన వీఆర్వో ఆర్ దశరథ నాయక్ ఆకస్మిక మృతి.

భౌతిక కాయంపై పుష్పగుచ్ఛా నుంచే శ్రద్ధాంజలి ఘటించిన జిల్లా కలెక్టర్. బి చంద్రశేఖర్ రెవెన్యూ అధికారులు కలెక్టర్ కే శ్రీనివాస్ జిల్లా ఉన్నతాధికారులు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : సోమవారం గుండెపోటుతో ఆకస్మికంగా మరణించిన నల్గొండ జిల్లా రెవెన్యూ అధికారి ఆర్. దశరథ్ నాయక్ భౌతిక ఖాయం పై జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ జిల్లా ఉన్నతాధికారులు మంగళవారం సూర్యాపేట జిల్లా, పాలకవీడు మండలం, కల్మట తండాలోని దివంగత డిఆర్ఓ ఆర్. దశరథ నాయక్ స్వగృహం వెళ్లి పుష్పగుచ్ఛాలుంచి శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు.డిఆర్ఓ దశరథ నాయక్ మృతి బాధాకరమని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కీర్తిశేషులు దశరథ నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నల్గొండ జిల్లా యంత్రాంగం తరఫున దశరథ నాయక్ కు నివాళులర్పించారు.జిల్లా కలెక్టర్ తో పాటు, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెండ్డి

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

పాల్గొన్న కౌన్సిలర్ రవి యాదవ్



నారాయణపేట నవంబర్ 24: నారాయణపేట పట్టణంలోని 18 వార్డులో మంగళవారం వార్డు కౌన్సిలర్ జి.రవితేజ యాదవ్,అధికారులు స్మార్ట్ రేషన్ కార్డుల ను పంపిణీ చేశారు. రేషన్ షాప్ నెంబర్ 35 లో మొత్తం 640 స్మార్ట్ రేషన్ కార్డుల ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ రవితేజ యాదవ్ మాట్లాడుతు స్మార్ట్ రేషన్ కార్డులు పదిలంగా ఉంటా యని ఈ కార్డు అన్ని ప్రభు త్వ పథకాలకు ఉపయోగ పడుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎన్.రఘుబాబు, జి.పి అశోక్,డీలర్ సర్వారాజ్ తదితరులు పాల్గొన్నారు.

టి ఆర్ ఎస్ పేట మండల యువత అధ్యక్షుడిగా రవి



నారాయణపేట నవంబర్ 24 : తెలంగాణ రక్షణ సేన కల్వకుంట్ల కవిత ఆదేశాల మేరకు నారాయణపేట మండలం, కోటకొండ గ్రామానికి చెందిన ముగి రవి ని తెలంగాణ రక్షణ సేన పార్టీ నారాయణపేట మండల యువత అధ్యక్షు డిగా జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ నియ మించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా నియమితు లైన మండల యువత అధ్యక్షులు పార్టీ సిద్ధాంతా లు, ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, యువతను పార్టీ వైపు ఆకర్షించి సంఘటిత పర చాలని, మండలంలోని గ్రామాల్లో పార్టీని క్షేత్ర స్థాయిలో బలోపేతం చేయాలని సూచించారు. యువత సమస్యలపై నిరంతరం పోరాడుతూ, ప్రజా సమస్యల పరి ష్కారానికి కృషి చేయాలని, పార్టీ నాయకులు, కార్యక ర్తలను సమన్వయం చేసు కుంటూ తెలంగాణ రక్షణ సేన అభివృద్ధికి అంకిత భావంతో పనిచేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నారాయణపేట తెలంగాణ రక్షణ సేన పార్టీ మండల అధ్యక్షులు సందుల రాజు, తెలంగాణ రక్షణ సేన నాయకులు మెట్టు నర్సిం హా, ఉషాపోళ్ల నర్సిములు, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో ఎమ్మెల్యే గణపతి హోమం, సత్య నారాయణ స్వామి వ్రతం



నారాయణపేట నవంబర్ 24 : నారాయణపేట పట్ట ణంలోని సి వి ఆర్ భవన్ లో కార్తీక పూర్ణిమ సంద ర్భంగా నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్నిక రెడ్డి దంపతులు మంగళవారం భక్తి శ్రద్ధలతో గణపతి హోమం, సత్య నారాయణ స్వామి వ్రతం నిర్వహించా రు.ఈ సందర్భంగా నియో జకవర్గ ప్రజలు ఆయురా రోగ్యాలు,సుఖ సంతోషా లతో సిరి సంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించా రు.అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించా రు.ఈ కార్యక్రమంలో నియోజక వర్గం ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు



నారాయణపేట నవంబర్ 24: కార్తీక పౌర్ణమి పర్వది నాన్ని పురస్కరించుకుని మాగనూరు మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆల యంలో భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలునిర్వహించారు.ఈ సందర్భంగా ఓబుల్ శెట్టి అనిత, ఉదయ్ కుమా ర్ దంపతుల ఆధ్వర్యంలో స్వామివారికి సత్యనారా యణ వ్రతం, మహాభిషేకం నిర్వహించడంతో పాటు అన్నప్రసాదము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీక రించారు.భక్తుల సహకారం తో ప్రతి పౌర్ణమి సందర్భం గా ఆలయంలో ప్రత్యేక అభిషేకం పూజలు, అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వ హించడం ఆనందంగా ఉందని ఆలయ కమిటీ అధ్యక్షుడు రమేష్ గౌడ్, కోశాధికారి కృష్ణయ్య, కార్యదర్శి భరత్ తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మం లో ఆలయ కమిటీ కోశాధికారికే,కృష్ణయ్య,కార్యదర్శి భరత్ కుమార్ పూజారి ప్రభు, సర్పంచ్ తనయుడు దండు సత్య నారాయణ,గ్రామ పెద్దలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కేశంపేట మండలానికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి దక్కేనా

15 ఏళ్లుగా ఎదురుచూపులు...ఈసారైనా అవకాశం కల్పించాలంటున్న నాయకులు.

చైర్మన్ పదవి కోసం మండల కాంగ్రెస్ నాయకుల పైరవీలు..

ఎమ్మెల్యే దృష్టిలో పడేందుకు నేతల ఆరాటం



కేశంపేట,(లోకల్ గైడ్): షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి మండలానికి దక్కుతుందా? అన్న చర్చ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో జోరుగా సాగుతోంది. గత 15 ఏళ్లుగా కేశంపేట మండలానికి చెందిన పలువురు అప్పట్లో బిఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిపై ఆశలు పెట్టుకున్నప్పటికీ, ఇప్పటివరకు ఆ అవకాశం దక్కలేదనే అభిప్రాయం స్థానిక నాయకుల్లో వ్యక్తమవుతోంది.ప్రస్తుతం మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి భర్తీపై చర్చ మొదలవడంతో కేశంపేట మండల కాంగ్రెస్ నాయకుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఈసారి ఎలాగైనా మండలానికి ప్రాధాన్యత కల్పించాలని పలువురు నాయకులు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తమ రాజకీయ అనుభవం, పార్టీకి చేసిన సేవలు, కార్యకర్తలతో ఉన్న సంబంధాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లేందుకు నాయకులు ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.మరోవైపు చైర్మన్ పదవిని ఆశిస్తున్న నాయకులు తమకు అవకాశం కల్పించాలని పార్టీ ముఖ్య నేతల వద్ద పైరవీలు చేస్తున్నట్లు సమాచారం. షాద్‌నగర్ నియోజక వర్గంలో కేశంపేట మండలం రాజకీయంగా కీలకమైన ప్రాంతం కావడంతో ఈసారి మార్కెట్ కమిటీ పదవుల కేటాయింపులో తమ మండలానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్థానిక కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నాయి.ఇప్పటికే పలువురు ఆశావహులు ఎమ్మెల్యే దృష్టిలో పడేందుకు ప్రయత్నాలు చేస్తుండగా, చివరకు అధిష్ఠానం ఎవరికి అవకాశం కల్పిస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. 15 ఏళ్ల నిరీక్షణకు ఈసారైనా తెరపడుతుందా? లేక కేశంపేట మండలానికి మరోసారి నిరాశే మిగులుతుందా? అన్నది రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

ఫలించిన కంచర్ల సాగు, తాగునీటి పోరాటం!

సీఈ తో ఫోన్‌లో మాట్లాడి నీటి విడుదలకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి.

రేపు ఉదయం 11 గంటల నుంచి డి-39, డి-40 కాలువలకు నీటి విడుదల

తాగునీటి అవసరాల కోసం చెరువులను నింపేందుకు అంగీకరించిన నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్

ఆందోళన సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయాలని అధికారులతో మాట్లాడిన కంచర్ల.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నల్లగొండ తిప్పర్తి మండలంలోని గ్రామాల్లో నెలకొన్న తీవ్ర తాగునీటి సమస్య పరిష్కారం కోసం మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి చేపట్టిన పోరాటం ఫలించింది. తాగునీటి అవసరాల కోసం డి-39, డి-40 కాలువల ద్వారా నీటిని విడుదల చేసేందుకు నీటిపారుదల శాఖ అధికారులు అంగీకరించారు.గత వారం తిప్పర్తి మండలానికి చెందిన రైతులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి చందనపల్లి గేట్ల వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. మండలంలోని పలు గ్రామాల్లో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడిందని, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వెంటనే డి-39, డి-40 కాలువల ద్వారా నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా స్పందించిన జిల్లా నీటిపారుదల శాఖ అధికారులు సోమవారం నుంచే కాలువలకు నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. అయితే రెండు రోజులు గడిచినా అధికారులు ఇచ్చిన హామీ అమలుకు నోచుకోకపోవడంతో కంచర్ల భూపాల్ రెడ్డి నేరుగా నీటిపారుదల శాఖ చీఫ్ ఇంజినీర్ తో ఫోన్‌లో మాట్లాడారు. తిప్పర్తి మండలంలో నెలకొన్న తాగునీటి సమస్య తీవ్రతను వివరించి, ప్రజలకు తక్షణమే నీటిని అందించాల్సిన అవసరాన్ని ఆయన దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై సానుకూలంగా స్పందించిన చీఫ్ ఇంజినీర్.. వర్షాలు లేకపోవడంతో తీవ్ర నీటి కొరత ఏర్పడిందని, ప్రస్తుతం ఉదయ సముద్రంలో తాగునీటి అవసరాల కోసం ఒక టీఎంసీ నీరు నిల్వ ఉందని తెలిపారు. సమస్య తీవ్రతను పరిగణనలోకి తీసుకుని రేపు ఉదయం 11 గంటల నుంచి డి-39, డి-40 కాలువల ద్వారా తాగునీటి అవసరాల కోసం చెరువులను నింపేందుకు నీటిని విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో కంచర్ల భూపాల్ రెడ్డి సాగు, తాగునీటి కోసం చేపట్టిన పోరాటానికి సానుకూల ఫలితం లభించినట్లయింది. తిప్పర్తి మండల గ్రామాల ప్రజలకు తాగునీటి సమస్య నుంచి ఉపశమనం కలిగించే దిశగా కీలక ముందడుగు పడింది.

బహుజన సభను విజయవంతం చేయాలి

రాజ్యాంగ దినోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించిన

డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మైలారం ప్రదీప్ కుమార్ (టక్కు)



గండిపేట, నవంబర్ 24 లోకల్ గైడ్: నవంబర్ 26న బహుజన్ సేనా ఆధ్వర్యంలో నిర్వహించనున్న రాజ్యాంగ దినోత్సవ సభకు బహుజనులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని డీసీసీ వైస్ ప్రెసిడెంట్ మైలారం ప్రదీప్ కుమార్ (టక్కు) పిలుపునిచ్చారు. మంగళవారం తన కార్యాలయంలో రాజ్యాంగ దినోత్సవ సభకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి కల్పించిన హక్కులు, సమానత్వం, సామాజిక న్యాయం వంటి అంశాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ నెల 26న నిర్వహించనున్న సభకు బహుజనులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మంగళారం నరేందర్,బక్కని సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసం దైవారాధనకు మోక్షానికి సకల సంవృద్ధికి మార్గం ..

హరి,హర ఆరాధన శివుడు, విష్ణువు ఇద్దరికీ ప్రీతిపాత్రమైన మాసం...

దీపారాధన నోములు వ్రతాలు ఈ మాసం ప్రత్యేకతలు..



లోకల్ గైడ్ న్యూస్ 24 కొండుర్గ్ : కార్తీక మాసం విశిష్టతలకూ నిలయం అనాది నుండి హిందూ సాంప్రదాయంలో ఎంతో ఘనమైన. చరిత్రకు పెట్టింది పేరు,కార్తీక మాసంలో చేస్తున్న దైవారాధన మరెప్పుడూ ఉండదని,సిరి సంపదలకు,ముక్తికి మార్గం అని, తత్వవేత్తలు చెబుతున్నారు,ఈ మాసంలో దేవాలయ వద్ద భక్తులు,బారులు తీరి,సంప్రదాయ బద్దంగా మహా శివుణ్ణి విష్ణు దైవంను భక్తి శ్రద్ధలతో పూజిస్తారు,కార్తీక మాసంలో,భక్తుల మొక్కులు ఇట్టే తీరుతాయని ఎన్నో అరిష్టాలు దూరమవుతూ.దైవానుగ్రహం,సంకల్పిస్తోందని,భక్తులు నమ్మకం, భక్తులు,విశేష పూజలు చేస్తూ ఉసిరి చెట్ల వద్ద దీపాలు పెట్టడం ,కార్తీక స్నానం సూర్యోదయానికి ముందే నదులు, చెరువులు ఇంట్లోనే గంగాదేవి ని స్మరిస్తూ స్నానం చేయడం,ఆచారం,ఉపవాసాలు ,వ్రతాలు సోమవారాలు,ఏకాదశి, క్షీరాబ్ధి ద్వాదశి, కార్తీక పౌర్ణమి రోజుల్లో పూజలు, ఉపవాసాలు, కార్తీక పురాణ పఠనం వన భోజనాలు,ఆధ్యాత్మిక,సంప్రదాయాలలో ఒక భాగం,,.కార్తీక మాసం తెలుగు చాంద్రమాన సంవత్సరంలో ఎనిమిదవ నెల.పౌర్ణమి రోజున చంద్రుడు కృత్తికా నక్షత్రంతో కలిసి సంచరిస్తాడు కాబట్టి ఈ మాసానికి కార్తీక మాసం అని పేరు వచ్చింది. శివకేశవుల ఆరాధనకు అత్యంత విశిష్టమైనదిగా భావిస్తారు. నక్తం, ఉపవాసాలు,పగలంతా ఉపవాసం ఉండి రాత్రి నక్షత్ర దర్శనం తర్వాత భోజనం చేయడం, కార్తీక పురాణ పఠనం, దాన ధర్మాలు, వనభోజనాలు,నోములు,గౌరమ్మ,పూజలు,ప్రాచీన సంప్రదాయం,గా కొనసాగుతుంది,ఈసంవత్సరం,కార్తీక మాసం నవంబరు 10, 2026న ప్రారంభమై డిసెంబరు 8,2026 తో ముగుస్తుంది...

అలకాపూర్ రోడ్ నెం.13లో బ్లాస్టింగ్‌పై స్థానికుల ఆందోళన

నిర్మాణ పనుల్లో భద్రతా ప్రమాణాలు పాటించాలి..

బీఆర్ఎస్ నాయకుల క్షేత్రస్థాయి పరిశీలన



గండిపేట, నవంబర్ 24 (లోకల్ గైడ్) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నార్సింగి సర్కిల్, నెక్నంపూర్ డివిజన్ అలకాపూర్ టౌన్‌షిప్ రోడ్ నెం.13లో లాన్సమ్ బిల్డర్స్ చేపడుతున్న నూతన భవన నిర్మాణ పనుల్లో బ్లాస్టింగ్ నిర్వహిస్తున్న నేపథ్యంలో స్థానిక నివాసితులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల భద్రత, ఆస్తుల పరిరక్షణ దృష్ట్యా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిర్మాణ ప్రాంతాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. బ్లాస్టింగ్ కార్యకలాపాలు చేపట్టే ముందు స్థానిక నివాసితులకు ముందస్తు సమాచారం అందించాలని సూచించారు. చుట్టుపక్కల ఉన్న భవనాలు, మౌలిక సదుపాయాలకు నష్టం కలగకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రకంపనల తీవ్రతను, సమీపంలోని ఆస్తులకు నష్టం కలిగే అవకాశాలను తగ్గించేందుకు బహిరంగ బ్లాస్టింగ్‌కు బదులుగా నిబంధనలకు అనుగుణంగా నియంత్రిత బ్లాస్టింగ్ పద్ధతులు పాటించాలని తెలిపారు. బ్లాస్టింగ్ కారణంగా సమీప భవనాలకు నష్టం వాటిల్లినట్లు గుర్తిస్తే, నష్టాన్ని అంచనా వేసి సంబంధిత బిల్డర్లు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సంబంధిత శాఖల అధికారులు తగిన పర్యవేక్షణ చేయకపోవడం వల్లే బిల్డర్లు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారనే ఆందోళనను నాయకులు వ్యక్తం చేశారు. ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర గనులు, భూగర్భశాస్త్ర శాఖ అధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి నిర్మాణ ప్రాంతాన్ని తనిఖీ చేయాలని కోరారు. బ్లాస్టింగ్‌కు సంబంధించి బిల్డర్లు అనుమతులు, భద్రతా ప్రమాణాలు, నియంత్రణ నిబంధనలు పాటిస్తున్నారో లేదో పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు.స్థానిక నివాసితుల భద్రతతో పాటు వారి ఆస్తుల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, సమస్య పరిష్కారమయ్యే వరకు సంబంధిత అధికారులతో సంప్రదింపులు కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణికొండ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, నాయకులు గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్ రెడ్డి, అందే లక్ష్మణ్ రావు, గోరుకంటి విఠల్, షేక్ ఆరిఫ్, మాల్యాద్రి నాయుడు, విజయలక్ష్మి, రాజేంద్రప్రసాద్, దేవి ప్రియ, యాలాల కిరణ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

కలియుగ సత్యం.. మారుతున్న సమాజంలో విలువలకు కనుమరుగవుతున్న ప్రాధాన్యత!

పుస్తకాలు ఫుట్‌పాత్‌పై.. బూట్లు షోరూమ్‌లో.. కుక్కలు భవనాల్లో.. ఆవులు రోడ్లపై..

ఆలోచింపజేస్తున్న నేటి సమాజ పరిస్థితులు



సైబరాబాద్, నవంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : కలియుగ సత్యం ఏమిటి? అనే ప్రశ్న నేటి సమాజంలో చోటుచేసుకుంటున్న మార్పులను అద్దం పడుతోంది. ఒకప్పుడు మనిషి జీవితంలో అత్యంత విలువైనవిగా భావించిన విద్య, సంస్కారం, కుటుంబ బంధాలు, మానవత్వం నేడు క్రమంగా ప్రాధాన్యత కోల్పోతున్నాయనే ఆవేదన వ్యక్తమవుతోంది. సమాజంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, మారుతున్న జీవనశైలి, మానవ సంబంధాల్లో తగ్గుతున్న ఆప్యాయతలు ఎన్నో ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. బూట్లు కొనడానికి ప్రజలు షోరూమ్‌లకు వెళ్తుంటే, జ్ఞానాన్ని అందించే పుస్తకాలు మాత్రం ఫుట్‌పాత్‌లపై అమ్ముడవుతున్నాయి. మద్యం కొనడానికి నగదు వెచ్చించడానికి వెనుకాడని కొందరు, ఆరోగ్యానికి అవసరమైన పాలు కొనడానికి మాత్రం అప్పు అడిగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. కుక్కలు ఖరీదైన భవనాల్లో సౌకర్యవంతమైన జీవితాన్ని గడుపుతుంటే, పశు సంపదకు ప్రతీకలైన ఆవులు రోడ్లపై తిరుగుతున్నాయి. ఇక కుటుంబ వ్యవస్థలో వస్తున్న మార్పులు మరింత ఆందోళన కలిగిస్తున్నాయి. ఉన్నత చదువులు, ఉద్యోగాలు, మెరుగైన జీవన ప్రమాణాల కోసం పిల్లలు విదేశాలకు వెళ్తుంటే, జీవితమంతా పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడిన తల్లిదండ్రులు వృద్ధాప్యంలో వృద్ధాశ్రమాలకు చేరాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఇవన్నీ ప్రతి ఒక్కరూ ఒక్కసారి ఆలోచించాల్సిన సామాజిక వాస్తవాలు. ఆధునికత పేరుతో మనం ఎంత దూరం ప్రయాణిస్తున్నామన్నది కాదు, మానవత్వం, కుటుంబ విలువలు, విద్య, సంస్కృతి, బాధ్యతలకు ఎంత ప్రాధాన్యత ఇస్తున్నామన్నదే ముఖ్యం. సంపదతో పాటు సంస్కారం, సౌకర్యాలతో పాటు ఆప్యాయత, అభివృద్ధితో పాటు మానవత్వం కూడా పెరిగినప్పుడే సమాజానికి నిజమైన అర్థం ఉంటుంది. ఇదే నేటి కలియుగ సత్యం మనకు అందిస్తున్న సందేశం.

ఆమనగల్లు లో ఘనంగా 'గత్తెర' సినిమా ప్రారంభోత్సవం

మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి చేతుల మీదుగా క్లాప్‌తో ప్రారంభం

కడ్తాల్‌కు చెందిన కమ్లికర్ రజనీకాంత్ దర్శకత్వంలో రజనీష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై చిత్రం నిర్మాణం



లోకల్ గైడ్ఆమనగల్లు, నవంబర్ 24 : రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మున్సిపాలిటీ కేంద్రంలో రజనీష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్న 'గత్తెర' సినిమా ప్రారంభోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కడ్తాల్ మండలానికి చెందిన కమ్లికర్ రజనీకాంత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ చిత్రంలో మిస్టర్ ఇండియా రాకేష్ కథానాయకుడిగా నటిస్తుండగా, రూపావతి, ప్రవళిక కథానాయికలుగా నటిస్తున్నారు. ప్రముఖ సినీ నటులు బాబుమోహన్, తనికెళ్ల భరణి, జబర్దస్త్ రాజమౌళి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ సందర్భంగా చిత్ర బృందం మాట్లాడుతూ.. 'గత్తెర' చిత్రాన్ని ప్రేక్షకులకు నచ్చేలా, సందేశాత్మకంగా రూపొందిస్తున్నామని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం అనే ప్రధాన ఇతివృత్తంతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు వెల్లడించారు. ఆమనగల్ ప్రాంతంలో సినిమా చిత్రీకరణ జరగడం స్థానికంగా సంతోషకరమైన విషయమని, దీనివల్ల ఈ ప్రాంతానికి సినీ రంగంలో గుర్తింపు లభించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. కడ్తాల్ మండలానికి చెందిన కమ్లికర్ రజనీకాంత్ దర్శకుడిగా సినీ రంగంలోకి అడుగుపెట్టి, ఆమనగల్ ప్రాంతాన్ని చిత్రీకరణ వేదికగా ఎంచుకోవడం స్థానికుల్లో ఆసక్తిని కలిగిస్తోంది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రముఖులు చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలియజేసి సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్, మాజీ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్‌రెడ్డి, సర్పంచ్ రాయకంటి బిక్షపతి, ఉపసర్పంచ్ యాదగిరిరెడ్డి, కౌన్సిలర్ మహేష్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చేగూరి వెంకటేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అవ్వారి శివలింగం, రంగారెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు షాబుద్దీన్, ఎన్ఎస్‌యూఐ నాయకుడు ఫరీద్, యూత్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్, వేణుగోపాల్, శ్రీను, శ్రీరాములు, విక్రమ్, కుమార్ తదితరులు, చిత్ర యూనిట్ సభ్యులు, నటీనటులు, అభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

శివనామస్మరణతో మార్మోగిన కారేపల్లి మండలంలోని శివాలయాలు

కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు.. దీపారాధనలతో ఆధ్యాత్మిక శోభ



కారేపల్లి, నవంబర్ 24 (లోకల్ గైడ్): కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని కారేపల్లి మండలవ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. మండలంలోని వివిధ గ్రామాల్లో ఉన్న శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని పరమశివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. హరహర మహాదేవ శంభో శంకర నామస్మరణతో శివాలయాలు మార్మోగాయి. మండలంలోని కారేపల్లి,ఉసిరికాయలపల్లి,గాదెపాడు,పేరుపల్లి,మణిక్యారం,గేటు కారేపల్లి,అనంతరం,లింగంబంజర, కోటిలింగాల, బిక్యా తండా తదితర గ్రామాల్లో భక్తులు కార్తీక పౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు చేరుకుని దీపాలు వెలిగించి ప్రత్యేక దీపారాధనలు చేశారు. కొందరు భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టి శివుడికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్తీక మాసంలో పౌర్ణమికి ఎంతో విశిష్టత ఉండటంతో భక్తులు ఉదయం నుంచే పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయాల్లో పూజారులు ప్రత్యేక అర్చనలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. పలు గ్రామాల్లో ఆలయ ప్రాంగణాలు దీపాల వెలుగులతో ప్రత్యేక శోభను సంతరించుకున్నాయి. కుటుంబ సమేతంగా ఆలయాలకు తరలివచ్చిన భక్తులు శివుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం వేళల్లో దీపాలు వెలిగించడంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. కార్తీక పౌర్ణమి వేడుకలతో కారేపల్లి మండలమంతా భక్తి పారవశ్యంలో మునిగిపోయింది.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెడ్డి

కార్తీక మాసం శివారాధనకు ఎంతో పవిత్రమైనది.

నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి.

కార్తీక మాసం సందర్భంగా ఛాయా సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు.





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : కార్తీక మాసం శివారాధనకు ఎంతో పవిత్రమైన మాసమని, కార్తీక పౌర్ణమి రోజున ఛాయా సోమేశ్వర స్వామివారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు .నల్లగొండ పట్టణంలోని పానగల్ శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగళవారం నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు .వేద మంత్రోచ్చరణాల మధ్య భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ అర్చకులు మేయర్ కుటుంబ సభ్యులకు ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు అందజేశారు .ఈ సందర్భంగా మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తిభావంతో పూజలు నిర్వహిస్తూ, ఆధ్యాత్మిక చింతనతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని కోరారు.నల్లగొండ పట్టణంలోని పానగల్ ఛాయా సోమేశ్వర ఆలయం ఎంతో చారిత్రక, ఆధ్యాత్మిక ప్రాశస్త్యం కలిగిన దేవాలయమని అన్నారు.ఆలయ అభివృద్ధికి ఇటీవల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారి సహకారంతో రూ.20 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు.ఈ నిధులతో ఆలయాన్ని ఆధ్యాత్మికంగా, పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కేసాని వేణుగోపాల్ రెడ్డి, అల్లి సుభాష్ యాదవ్, ఆలకుంట్ల ఝాన్సీ నాగరత్నం రాజు, మామిడి కార్తీక్, ఆలకుంట్ల నాగరాజు, ఆలయ చైర్మన్ కొండల ఎల్లయ్య,జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఏడుదొడ్ల వెంకటరామిరెడ్డి, ఏదుళ్ళ శ్రీధర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగల కార్తీక దీపోత్సవం.

హాజరైన ఎమ్మెల్యే గడ్డం వినోద్





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 2వ ఏఎంసి క్రీడా మైదానంలో హిందు ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తీక దీపోత్సవ వేడుకలు సోమవారం రాత్రి వైభవోపేతంగా జరిగింది.ఈ వేడుకలకు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్తీక దీపోత్సవ వేడుకలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు కార్తీక మాసం హిందు సంప్రదాయాల్లో ఎంతో విశిష్టమైందని,భక్తి,ఆధ్యాత్మికత,పవిత్రతకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.కార్తీక దీపోత్సవం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావాన్ని,ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.ఇలాంటి సంప్రదాయ వేడుకలను నిర్వహిస్తున్న హిందూ ఉత్సవ సమితి నిర్వాహకులను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.బెల్లంపల్లి నియోజకవర్గ ప్రజలందరు సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలతో విరాజిల్లాలని ఆకాంక్షిస్తు ప్రతి ఒక్కరికీ కార్తీక దీపోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు,బెల్లంపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి దావ స్వాతి,హిందూ ఉత్సవ సమితి కమిటీ సభ్యులు,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

హామీ నిలుపుకున్న మంత్రి కాంగ్రెస్ పార్టీ నాయకులు



కృష్ణ లోకల్ గైడ్ నవంబర్ 24 : ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మంత్రి శ్రీహరి కృష్ణ మండలం అయినపూర్ బిసుగురు లింగంపల్లి గ్రామ ప్రజలు బిటి రోడ్డు ఎరుగని గ్రామస్తులు బిటి రోడ్డు కు 4 కోట్లు మంజూరు చేయించి పనులను ప్రారంభించి మక్తల్ ఎమ్మెల్యే రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి మాట నిలుపుకున్నారు. ఆనందానికి అంతులేకుండపోయింది. మండలం కేంద్రములోని కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో స్థానిక పత్రిక సమావేశం కాంగ్రెస్ పార్టీ మండ ల అధ్యక్షులు విజయప్ప గౌడ మంగళవారం మాట్లాడారు.శాసనసభ ఎన్నికల ముందు మండ లం ప్రజలకు ఇచ్చినా హమీ ఒక్కొక్కటిగా నెరవేరస్తు ప్రజలు గుండెలో చిరస్తా యిగా ఉండేలా ప్రజలు సమస్యలు తమ సమస్య లుగా భావించి అభివృద్ధి పనులు నిర్వహిస్తున్నట్లు అన్నారు. కృష్ణ నుండి గురుజాల గ్రామానికి బిటి రోడ్డు నిర్మాణం, ఇప్పుడు ఇనాపూరు నుండి సుకూరు లింగపలి వరకు బిటి రోడ్డు మంజూరు నిర్వహించడం హర్షించ తగ్గ విషయం అని అన్నారు.గత ప్రభుత్వం పరిపాలనలో వెనుక బడ్డ మండలానికి ఎలాంటి అభివృద్ధి పనులు నిర్వ హించకుండా కాలయాపన చేసిన నాటి పాలకులు వల్ల కానీ అభివృద్ధి పనులు మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అభివృద్ధి పనులు శ్రీకారం చేసినట్లు వారు అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి నేటి వరకు సరైన రహదారి సౌకర్యం లేని గ్రామాలు గురుజాల, సుకూరు లింగపలి, కూన్సీ నుండి అడవిఖానాపూరు, చేగుంట నుండి అడవి ఖానాపూరు వెళ్ళే మట్టి రోడ్డులు వల్ల వర్షాకాలంలో స్థానిక ప్రజలు పడే ఇబ్బందులు వల్ల దగ్గర నుండి చూసిన సందర్భలు ఉన్నాయి, దింతో రాబో యే రోజులో బిటి రోడ్డుగా మార్చెందుకు మంత్రి వాకిటి శ్రీహరి సిద్ధం ఉన్నట్లు వారు అన్నారు.మండలం ప్రజల కు అవసరం ఉన్నా అర్ధా రాత్రి అత్యవసర చికిత్స కోసం మండలం కేంద్ర ములో ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం నూతన భవనం, ప్రజలు పిల్లలు ప్రభుత్వం పాఠశాలలో అన్ని మౌలిక వసతులతో కూడిన విద్య , వ్యవసాయనీకి సాగు, తాగు నీరు వ్యాపార రంగాలకు ఎంతో ప్రయో జనం చేకూరుతుంది. గ్రామాల మధ్య అనుసం ధానం మెరుగుపడి ప్రాంత అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుంది.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ మండలం ఉపాధ్యక్షులు వాకిట్ నారాయణ, కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సర్పీ రాజ్ , నాగేశ్వర్ రావ్, స్థానిక సర్పంచ్ శరణ్య స్వామి ప్రభాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్ రెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు మంజీర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇనాపూరు నుండి సుకూరు లింగపలి గ్రామ వరకు బిటి రోడ్డు పనులు



కృష్ణ లోకల్ గైడ్ నవంబర్ 24 : కృష్ణ మండలం పరిధిలోని ఇనాపూరు నుండి సుకూరు లింగపలి గ్రామ వరకు బిటి రోడ్డు పనులు నిర్మాణనీకి మంగళవారం కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గం నాయకులు శేషగిరి మంగళవారం పూజలు నిర్వహించి పనులు ప్రారంబించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసుకూరు లింగపలి గ్రామానికి వర్షకాలంలో రాకపోకాలకు, ఇబ్బంది పడుతున్నా ప్రజలును దృష్టిలో పెట్టు కుని మంత్రి వాకిటి శ్రీహరి ఐనాపూరు నుండి సుకూరులింగపలి వెళ్ళే బిటి రోడ్డు నిర్మాణం పను లు ప్రభుత్వం 4కోట్లు మంజూరు చేయించారని అనిఅన్నారు.పనులు వేగవంతంగా నిర్వహించి నాణ్యమైన రోడ్డు నిర్మాణం చేయాలనీ అయన అన్నా రు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శరన్నయ్య స్వామి, కాంగ్రెస్ పార్టీ మండలం అధ్యక్షులు విజయప్ప గౌడ , యూత్ అధ్యక్షులు సర్పరాజ్, పల్లె సురేష్ , నాగప్ప, తదితరులు పాల్గొన్నారు.

గురునానక్ బోధనలు సమాజానికి స్ఫూర్తిదాయకం

కార్తీక పౌర్ణమి వెలుగులు ప్రతి ఇంటా సుఖసంతోషాలు నింపాలి

శుభాకాంక్షలు తెలిపిన..మిరియాల ప్రీతం



శేరిలింగంపల్లి, నవంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : అన్ని మతాలను సమదృష్టితో చూడాలని, కులమతాలకు అతీతంగా మానవులందరూ సమానమేనని బోధించిన సిక్కుల ఆరాధ్య దైవం, ఆదిగురువు గురునానక్ జయంతి సందర్భంగా ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మిరియాల సీతమ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గురునానక్ అందించిన బోధనలు నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ప్రేమ, శాంతి, సోదరభావం, సమానత్వం, మానవత్వం వంటి విలువలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని ఆకాంక్షించారు. మతాల మధ్య ఐక్యత, పరస్పర గౌరవం, సర్వమత సమభావం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. గురునానక్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజంలో శాంతి, సామరస్యాలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పవిత్రమైన కార్తీక మాసంలో అత్యంత విశిష్టమైన కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ప్రతి ఇంటా భక్తిశ్రద్ధలతో వెలిగించే దీపాలు ప్రజల జీవితాల్లో అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానజ్యోతులను వెలిగించాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం, సిరిసంపదలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. ఈ పవిత్ర పర్వదినాలు ప్రజల మధ్య ఐక్యతను, ప్రేమాభిమానాలను మరింత పెంపొందించాలని, ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని మిరియాల సీతమ్ ఆకాంక్షించారు.

మురుగునీటి సమస్యకు మ్యాజిక్ డ్రైనేజీతో పరిష్కారం

నిజామాబాద్ జిల్లాలోని మునిపల్లి, ఆలూర్ గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టుగా నిర్మాణం

నీరు నిల్వ ఉండదు.. దుర్వాసన, దోమలకు చెక్



హైదరాబాద్, నవంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : గ్రామాలలో మురుగునీటి సమస్యలు, దుర్వాసన, దోమల బెడదకు పరిష్కారం చూపే లక్ష్యంతో ప్రభుత్వం వినూత్నంగా చేపట్టిన మ్యాజిక్ డ్రైనేజీ విధానం ప్రజల ప్రశంసలు అందుకుంటోంది. నిజామాబాద్ జిల్లాలోని మునిపల్లి, ఆలూర్ గ్రామాల్లో పైలట్ ప్రాజెక్టు కింద ఈ విధమైన డ్రైనేజీలను నిర్మించారు. సాధారణ మురుగు కాలువలకు భిన్నంగా ఉండే ఈ విధానంలో నీరు భూమిలోకి ఇంకిపోయేలా ఏర్పాట్లు చేశారు. ఈ మ్యాజిక్ డ్రైనేజీ నిర్మాణంలో సుమారు రెండు అడుగుల లోతులో గుంతలు తవ్వి, వివిధ పరిమాణాల్లో కంకర పొరలను నింపుతున్నారు. తొలుత 60 ఎంఎం కంకర, ఆ తర్వాత 40 ఎంఎం, చివరగా 20 ఎంఎం కంకరతో పొరలుగా ఏర్పాటు చేస్తున్నారు. ప్రతి రెండు మీటర్లకు ఒక ఇంకుడు గుంత తరహాలో నిర్మాణం చేపడుతున్నారు. ఉపాధి హామీ పనుల కింద ఈ గుంతలను తవ్వించినట్లు స్థానికులు తెలిపారు. సాధారణ మురుగు కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి, నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వస్తుందని, దోమలు, ఈగలు పెరుగుతాయని గ్రామస్తులు చెబుతున్నారు. మ్యాజిక్ డ్రైనేజీలో నీరు భూమిలోకి ఇంకిపోవడంతో నీరు నిల్వ ఉండటం లేదని, ఫలితంగా దుర్వాసన, దోమల సమస్య తగ్గుతోందని పేర్కొంటున్నారు. కాలువల్లో చెత్త పేరుకుపోవడం, తరచూ శుభ్రం చేయించాల్సిన ఇబ్బందులు కూడా తగ్గుతాయని అభిప్రాయపడుతున్నారు. వర్షాలు కురిసినప్పుడు నీరు భూమిలోకి ఇంకడం వల్ల భూగర్భ జలాల పెరుగుదలకు కూడా కొంతవరకు దోహదపడే అవకాశం ఉందని భావిస్తున్నారు. అంతేకాకుండా కాలువలు తెరిచి ఉండే ప్రమాదం లేకపోవడంతో పిల్లలు సైకిళ్లపై వెళ్లేటప్పుడు జారిపడే సమస్య తగ్గి భద్రత పెరుగుతుందని గ్రామస్తులు చెబుతున్నారు. ప్రస్తుతం రెండు గ్రామాల్లోని కొన్ని వీధుల్లో మాత్రమే ఈ విధానాన్ని అమలు చేశారు. ప్రజల నుంచి మంచి స్పందన రావడంతో ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు నిర్మించాలనే లక్ష్యానికి అనుగుణంగా, మ్యాజిక్ డ్రైనేజీల ద్వారా గ్రామంలోని ప్రతి వీధిని భూగర్భ జలాల పెంపునకు ఉపయోగపడేలా రాష్ట్ర మంతట మార్చవచ్చనే ఆశాభావం వ్యక్తమవుతోంది.

మద్దిమడుగులో సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠకు భూమిపూజ

ప్రతి గిరిజన లంబాడీ బిడ్డ స్వచ్ఛందంగా తరలిరావాలి --

మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ పిలుపు



లోకల్ గైడ్ఆమనగల్లు, నవంబర్ 24 : ఈ నెల 26వ తేదీన పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిమడుగు ఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో సుమారు 20 ఎకరాల విశాలమైన స్థలంలో బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ భూమిపూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ పత్యా నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రతి గిరిజన లంబాడీ బిడ్డ స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గిరిజనుల ఆరాధ్య దైవమైన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ భూమిపూజకు మద్దిమడుగు పుణ్యక్షేత్రాన్ని ఎంపిక చేయడం గిరిజన సమాజానికి సంతోషకరమైన విషయమని పత్యా నాయక్ పేర్కొన్నారు. నల్లమల అటవీ ప్రాంతంలోని మద్దిమడుగు క్షేత్రంలో ఈ కార్యక్రమం నిర్వహించడం వల్ల రాష్ట్రంలోని గిరిజన లంబాడీ సోదరులకు ఆధ్యాత్మికంగా అందుబాటులో ఉండే అవకాశం కలుగుతుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో కూడా సేవాలాల్ మహారాజ్ విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నప్పటికీ, గిరిజనులు అధికంగా నివసించే తండాలు, గిరిజన గూడాలకు అందుబాటులో ఉండే ప్రాంతాల్లో కాకుండా హైదరాబాద్ వంటి దూర ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేశారని ఆయన విమర్శించారు. ప్రస్తుత ప్రభుత్వం గిరిజనుల విశ్వాసాలు, ఆచారాలకు ప్రాధాన్యతనిస్తూ నల్లమల నడిబొడ్డున పవిత్రమైన మద్దిమడుగు క్షేత్రంలో విగ్రహ భూమిపూజ చేపట్టడం పట్ల గిరిజన సోదరులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. గిరిజనుల అభ్యున్నతికి, వారి హక్కులకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాలు చారిత్రాత్మకంగా కృషి చేశాయని పేర్కొంటూ, గిరిజనులు నేడు అనుభవిస్తున్న రిజర్వేషన్ ఫలాలు ఇందిరాగాంధీ హయాంలో తీసుకున్న నిర్ణయాల ఫలితంగానే సాధ్యమయ్యాయని పత్యా నాయక్ అన్నారు. గిరిజన సమాజ అభివృద్ధికి ప్రభుత్వం మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వెల్దండ మండల సింగిల్ విండో వైస్ చైర్మన్ శంకర్ నాయక్, గిరిజన నాయకులు బిచ్యా నాయక్, మాజీ ఎంపీపీ అనిత విజయ్ నాయక్, సర్పంచ్ రాజేశ్వరి మల్లేష్ నాయక్, ఉపసర్పంచ్ సురేష్ నాయక్, సింగిల్ విండో డైరెక్టర్లు ఆనంద్ కుమార్, కిషన్ నాయక్, ఆదివాసీ రాష్ట్ర కోఆర్డినేటర్ కృష్ణ నాయక్, మాజీ సర్పంచ్ పంతు నాయక్, రాగ్య నాయక్, మల్లేష్ నాయక్, శ్రీను నాయక్, శ్రీధర్ నాయక్ తదితర గిరిజన నాయకులు పాల్గొన్నారు.

పీఎం రహత్ పథకంతో రోడ్డు ప్రమాద బాధితురాలికి ఉచిత వైద్యం

రూ.13,430 ఆసుపత్రి బిల్లును తిరిగి చెల్లించిన మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యం



సైబరాబాద్, నవంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : మేడ్చల్ జిల్లా జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన 58 ఏళ్ల మహిళకు పీఎం రహత్ పథకం ద్వారా నగదు ఖర్చు లేకుండా పూర్తి వైద్య చికిత్స అందించారు. ప్రమాద బాధితులకు ఆర్థిక భారం లేకుండా వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా బాధితురాలి కుటుంబానికి ఊరట లభించింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. నవంబర్ 5, 2026న సాయంత్రం 4:45 గంటల సమయంలో బాలమణి (58) కాశవాడ నుంచి లాల్‌గడి మలక్‌పేట్ గ్రామానికి తిరిగి వస్తుండగా, మార్గమధ్యంలో ఓ ద్విచక్ర వాహనంపై లిఫ్ట్ తీసుకుని ప్రయాణిస్తున్నారు. ఈ క్రమంలో లాల్‌గడి మలక్‌పేట్-కాశవాడ గ్రామాల మధ్య ఎదురుగా వస్తున్న టీఎస్ 36 ఎన్ 6345 నంబరు గల కారు డ్రైవర్ అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడుపుతూ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టారు. దీంతో బాలమణి కిందపడిపోవడంతో కుడి చేతికి, శరీరంలోని ఇతర భాగాలకు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న ఆమె కుమారుడు జి. మహేష్ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని తల్లిని చికిత్స నిమిత్తం మెడిసిటీ ఆసుపత్రికి తరలించారు. బాధితురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ గురువయ్య కేసు నంబరు 276/2026 కింద భారతీయ న్యాయ సంహిత సెక్షన్ 125(ఎ) ప్రకారం కేసు నమోదు చేశారు. అనంతరం పీఎం రహత్ పథకం గురించి ఆసుపత్రి యాజమాన్యానికి, సంబంధిత అధికారులకు సమాచారం అందించారు. ఈ పథకం గురించి ముందుగా తెలియక బాధితురాలి కుమారుడు ఆసుపత్రిలో రూ.13,430 బిల్లు చెల్లించారు. పథకం వర్తిస్తుందని నిర్ధారణ కావడంతో ఆసుపత్రి యాజమాన్యం ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించింది. అనంతరం బాధితురాలికి అందించిన తదుపరి వైద్య చికిత్స మొత్తం పీఎం రహత్ పథకం కింద ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా బాధితురాలి కుటుంబ సభ్యులు తమకు ఆర్థిక భారం లేకుండా వైద్యం అందించిన జీనోమ్ వ్యాలీ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ గురువయ్య, సైబరాబాద్ ఆర్‌టీఏఎం సెల్, ఆరోగ్యశ్రీ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. “సైబరాబాద్ పోలీసుల విజ్ఞప్తి” రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని సైబరాబాద్ పోలీసులు తెలిపారు. పీఎం రహత్ పథకం ద్వారా అర్హులైన ప్రమాద బాధితులకు నగదు రహిత వైద్య చికిత్స అందుబాటులో ఉందని పేర్కొన్నారు. ప్రజలు ఈ పథకంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రమాదం జరిగిన వెంటనే పోలీసులకు, సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

మహేశ్వరంలో లబ్ధిదారులకు సిఎం ఆర్ ఎఫ్ చెక్కుల పంపిణీ.



మహేశ్వరం: (లోకల్ గైడ్ న్యూస్) : పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన అన్నారు. మంగళవారం మహేశ్వరం గ్రామంలో పలువురుకి అయన సి ఎం ఎం ఆర్ ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ....ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ, వారికి అవసరమైన సహాయం అందించేందుకు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజల కష్టాలను గుర్తించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేయడం అభినందనీయమని అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ సబితా ఇంద్రారెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి అభివృద్ధిలో మాజీ మంత్రివర్యులు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడం వల్ల ఇది సాధ్యమైందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వైద్య ఖర్చుల భారం తగ్గించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ, వారికి అవసరమైన ఆర్థిక సహాయం ఎంతో అవసర పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు స్వర్ణగంటి సంజీవ, రేవెళ్ల చంద్రమౌళి, సున్నం కృష్ణ, అవులకాడి శ్రీశైలం, మాజీ సర్పంచ్ స్వర్ణగంటి ఆనంద్, పి.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, గ్రామశాఖ అధ్యక్షుడు కటికల మహేందర్, డి. కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి వేడుకలు..

ఉసిరి చెట్టు కింద దీపారాధన, సామూహిక భోజనాలు



గండిపేట, నవంబర్ 24 (లోకల్ గైడ్) : కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మణికొండలోని లాంకో హిల్స్ సమీపంలో ఉన్న శ్రీ ఎల్లమ్మ ఆలయంలో మహిళలు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆలయ ప్రాంగణంలోని ఉసిరి చెట్టు కింద మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలందరూ కలిసి సామూహిక భోజనాల్లో పాల్గొన్నారు. భక్తి, ఆధ్యాత్మికతతో పాటు మహిళల మధ్య ఐక్యత, ఆత్మీయతను చాటిచెప్పేలా ఈ వేడుకలు ఆనందోత్సాహాల మధ్య జరిగాయి. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ డైరెక్టర్ లక్ష్మీశ్రీ, షకీలా రెడ్డి, బిందు, ప్రభావతి తదితరులతో పాటు మణికొండకు చెందిన పలువురు మహిళలు పాల్గొన్నారు.

లేమామిడిలో ఉచిత కంటి వైద్య శిబిరం.

కేశంపేట,(లోకల్ గైడ్) : మండల పరిధిలోని లేమామిడి గ్రామంలో పేద ప్రజలకు ఉచిత కంటి వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక శిబిరాన్ని శంకర నేత్రాలయ మొబైల్ ఐ సర్జికల్ యూనిట్, హైదరాబాద్ ఆధ్వర్యంలో డాక్టర్ గోగు సుధీర్ రెడ్డి, గోగు వెంకట్ నారాయణ రెడ్డి సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు.అందుకు సంబంధించిన కరపత్రాలను మంగళవారం మండల కేంద్రంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 27వ తేదీ నుంచి డిసెంబర్ 3వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు లేమామిడి బస్టాప్ సమీపంలో కంటి పరీక్షలు నిర్వహిస్తారని ఆపరేషన్లు అవసరమైన వారికి నవంబర్ 30 నుంచి డిసెంబర్ 4వ తేదీ వరకు శంకర నేత్రాలయ వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచితంగా ఆపరేషన్లు చేస్తారని తెలిపారు.ఆపరేషన్ చేయించుకున్న వారికి ఐఓఎల్ లెన్స్‌లు, కంటి అద్దాలు, మందులు ఉచితంగా అందజేస్తారని,ఆధునిక మైక్రోస్కోపిక్ స్మాల్ ఇన్సిషన్ పద్ధతిలో కుట్లు లేకుండా శస్త్రచికిత్స నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. చికిత్స అనంతరం రెండు గంటల్లోనే ఇంటికి వెళ్లే సదుపాయం కూడా కల్పిస్తున్నారు.కంటి పరీక్షలు, ఆపరేషన్ల కోసం వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు జిరాక్స్, ఫోన్ నంబర్ తీసుకురావాలని సూచించారు. బీపీ, షుగర్ తదితర సమస్యలతో బాధపడేవారు తమకు సంబంధించిన మందులను వెంట తీసుకురావాలని కోరారు.మరిన్ని వివరాలకు 9666979676, 9000744176, 9912120966. ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీశైలం గౌడ్, భూపాల్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, జగన్ రెడ్డి, నర్సింహా యాదవ్,రామ్ రెడ్డి, ఆంజనేయులు, కృష్ణయ్య, యాదయ్య, నాగరాజు మురళిమోహన్ తదితరులు పాల్గొన్నారు.

సైబరాబాద్ మూవ్స్--

2026 ఏర్పాట్లను పరిశీలించిన ఉన్నతాధికారులు

నవంబర్ 26 నుంచి 28 వరకు రాయదుర్గం టీ-హబ్‌లో మూడు రోజుల కార్యక్రమం



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెండెళ్లి

రీ సర్వే పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి

అధికారులకు సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ ఆదేశం



చర్ల : లోకల్ గైడ్ న్యూస్ : భూ రీసర్వే ప్రక్రియలో భాగంగా భూముల వివరాలు, సరిహద్దులు, సర్వే మ్యాప్‌లను క్షుణ్ణంగా పరిశీలించాలని, భూ రికార్డుల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ సర్వే ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ఠ అధికారులను ఆదేశించారు. మంగళవారం చర్ల మండలంలోని గోగుపాక (జెడ్) గ్రామంలో జరుగుతున్న భూ పునఃసర్వే పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పట్టాదారులతో మాట్లాడి సర్వే ప్రక్రియపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం తహసీల్దార్, సర్వేయర్, గిర్దావర్, జీపీఓలు, లైసెన్స్ పొందిన సర్వేయర్లతో మాట్లాడి గ్రామంలో జరుగుతున్న రీసర్వే పనుల వివరాలు, పురోగతిని సమీక్షించారు. అలాగే భూ వినియోగ సర్వే (ఎంజాయ్‌మెంట్ సర్వే) పునఃపరిశీలన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న భూ పునఃసర్వే పనుల్లో ఎలాంటి తప్పిదాలు జరగకుండా ఖచ్చితమైన భూ రికార్డుల నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. నిర్దేశిత ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ నిర్ణీత గడువులోగా సర్వే పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వే సమయంలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సర్వేయర్ బృందానికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ నరసింహారావు, సర్వేయర్ రాజబాబు, జీపీఓలు, రెవెన్యూ అధికారులు, లైసెన్స్ పొందిన సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

హోటళ్లు, రెస్టారెంట్లకు ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన

తప్పనిసరి రిజిస్ట్రేషన్, వ్యర్థాల విభజనపై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సూచనలు



సైబరాబాద్, నవంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ఆధ్వర్యంలో హోటళ్లు, రెస్టారెంట్ల నిర్వాహకులకు ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలు–2026పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సీపీసీబీ) రూపొందించిన అధికారిక వెబ్‌సైట్ ద్వారా తప్పనిసరి రిజిస్ట్రేషన్ చేసుకునే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా వ్యర్థాలను ఉత్పత్తి చేసిన చోటే తడి, పొడి తదితర విభాగాలుగా వేరు చేయడం, తడి వ్యర్థాలను ప్రాంగణంలోనే శాస్త్రీయ పద్ధతుల్లో శుద్ధి చేయడం, మిగిలిన వ్యర్థాలను అధీకృత కేంద్రాలకు తరలించి శుద్ధి చేయడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర భారీ స్థాయిలో వ్యర్థాలను ఉత్పత్తి చేసే సంస్థలు సీపీసీబీ పోర్టల్ ద్వారా తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, నిబంధనలను కచ్చితంగా పాటించాలని సీఎంసీ అధికారులు సూచించారు. వ్యర్థాల నిర్వహణలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించడం ద్వారా మున్సిపల్ వ్యవస్థపై భారం తగ్గించడంతో పాటు పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన సుస్థిర సైబరాబాద్ నిర్మాణానికి సహకరించాలని అధికారులు పిలుపునిచ్చారు.

ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చొరవతో

రూ.2.22 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు.

కేశంపేటలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ప్రజాప్రతినిధులు,

బీఆర్ఎస్ నాయకులు.





కేశంపేట,(లోకల్ గైడ్): అనారోగ్య సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అండగా నిలిచారు. ఆయన సిఫారసు మేరకు కేశంపేట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఎనిమిది మంది లబ్ధిదారులకు రూ.2.22 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరయ్యాయి. మంగళవారం మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. అల్వాల్‌కు చెందిన ఆలూరు సరళమ్మ, దత్తాయిపల్లికి చెందిన టి.చెన్నకేశవులు, ఇప్పలపల్లికి చెందిన ఆకె సరిత, ఖైర్తాన్‌పల్లికి చెందిన కుమ్మరి ఆంజనేయులు, తొమ్మిదిరేకులకు చెందిన గంజి లక్ష్మయ్య, జర్పుల రవి, లేమామిడికి చెందిన దిద్దెల అంజమ్మ, కొత్తపేటకు చెందిన నిర్ధవెల్లి పరుశురాములకు చెక్కులు పంపిణీ చేశారు.ఆపద సమయంలో సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందించి ఆదుకున్న ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కేశంపేట సర్పంచ్ బొజ్జం సంతోష శ్రీశైలం యాదవ్, పోమాలపల్లి సర్పంచ్ బుర్రి స్వప్న భూపాల్ రెడ్డి, ఖైర్తాన్‌పల్లి సర్పంచ్ తనయుడు శివ యాదవ్, మాజీ సర్పంచులు శేఖర్ పంతులు, శ్రీశైలం గౌడ్, తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, నాయకులు బాలరాజ్ గౌడ్, కృష్ణయ్య, శేఖర్, రాంరెడ్డి, ఉప సర్పంచ్ యారం రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్య, జగన్ రెడ్డి, లక్ష్మయ్య, జగత్ రెడ్డి, నాగరాజు, మురళి, చింటూ, శశి, కిషోర్, చౌలపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ కు సమ్మె నోటీసు.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ప్రభుత్వ ఆసుపత్రులలో పనిచేస్తున్న సానిటేషన్,పేషెంట్ కేర్,సెక్యూరిటీ సిబ్బంది,సూపర్వైజర్లు డిసెంబర్ 7నుండి చేస్తున్న సమ్మె నోటీసును సిబ్బంది జిల్లా కలెక్టర్ అందజేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కార్మికులు మాట్లాడుతు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్ పేషెంట్ కేర్ సెక్యూరిటీ సిబ్బంది,సూపర్వైజర్ కార్మికులను ఐ హెచ్ ఎఫ్ ఎం ఎస్ నుండి ఐ ఎఫ్ ఎం ఐ ఎస్ లో విలీనం చేయాలని,అదేవిధంగా ఖచ్చితమైన వేతనం 26వేలు నేరుగా ఉద్యోగుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గతంలో ఎన్నోసార్లు ధర్నాలు చేసి దరఖాస్తులు ఇచ్చినప్పటికీ తమ సమస్యలు పట్టించుకునే నాధుడే నాధులే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే తమ సమస్యల పరిష్కారానికి డిసెంబర్ 7నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయనున్నట్లు వారు పేర్కొన్నారు.ఇప్పటికే కాంట్రాక్టర్లు చాలీచాలని జీతాలు ఇస్తున్నారని,అదేవిధంగా ఈపీఎఫ్,ఈఎస్ఐ కట్టడం లేదని,అడిగితే ఖాతా నెంబర్లు సైతం ఇవ్వడం లేదని,అనేక ఆసుపత్రులలో జీతం ఈపీఎఫ్,ఈఎస్ఐ అడిగిన వారిని సదరు కాంట్రాక్టర్ కార్మికులను వ్యక్తిగతంగా టార్గెట్ చేసి విధులకు రావద్దని హెచ్చరిస్తు భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాకుండా ఇష్టరాజ్యంగా ఆసుపత్రిలో సమయపాలన లేకుండా ఓవర్ టైం డ్యూటీలు చేయిస్తున్నారని ఈ విషయమే ప్రభుత్వం చొలు తీసుకొని తమ సమస్యలు పరిష్కరించాలని కోరారు.ప్రమాద బీమా 20లక్షల రూపాయలు,ఈపీఎఫ్ లో యాజమాన్యం షేరు ప్రభుత్వమే చెల్లించాలి,మహిళా కార్మికులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలి,ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా క్యాజువల్ సెలవులు ఇవ్వాలి,ప్రతి కార్మికునికి ఈఎస్ఐ కార్డు ఇవ్వాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిలో ఎస్ కె ఇబ్రహీం,డి రమేష్,అన్వర్,శ్రీకాంత్,సాయి,చంద్రమౌళి తదితరులు ఉన్నారు

అయ్యప్ప స్వాములకు అన్నప్రసాదం అరటాకు లో వడ్డించాలి: మున్సిపల్ కమిషనర్

అన్నదాన పోషకులు వెంకటేశ్వర నాయక్ లావణ్య దంపతులు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 24 (లోకల్ గైడ్) : అయ్యప్ప స్వాములకు వడ్డించే అన్న ప్రసాదాన్ని అరటాకులోనే వడ్డించాలని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ స్పష్టం చేశారు. సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయంలో చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్, లావణ్య దంపతులు మంగళవారం దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప మాలధారణ స్వాములకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్న ప్రసాద వితరణ లో ప్లాస్టిక్ విస్తర్లు , ప్లాస్టిక్ గ్లాసులు వాడటం మానేయాలని పిలుపునిచ్చారు. స్వాములకు వడ్డించే అన్న ప్రసాదం పవిత్రమైనదని దానిని అరటాకు లోనే వడ్డించా లని అన్నారు. అరటాకు లో భోజనం చేయడం సంప్రదాయానికి, ఆరోగ్యానికి మంచిదని పర్యావరణానికి మేలు చేస్తుందని తెలిపారు. అరటాకుల కోసం ఎంత ఖర్చు అయినా తాను అందిస్తానని దేవాలయ కమిటీకి హామీ ఇచ్చారు. అయ్యప్ప దీక్షలో తాను ఎంతో సంతృప్తిగా ఆనందంగా దీక్ష కొనసాగిస్తున్నాని తెలియజేశారు. శబరిమల అయ్యప్ప దీక్ష తీసుకోవడం ఇది రెండవసారి అని తెలియజేశారు దేవాలయ అభివృద్ధి విషయంలో తన సహకారం దేవాలయ కమిటీకి ఎప్పుడు ఉంటుందని చెప్పారు మున్సిపల్ కమిషనర్ కుటుంబ సభ్యులు కూతురు హాసిని, కుమారుడు ప్రజయ్, బావమరిది హుస్సేన్ అన్న ప్రసాద వితరణ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి, మాజీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్, ప్రధాన కార్యదర్శి తూర్పాటి శంకర్, పెద్ద గోని రమేష్ గౌడ్, బండ శివకృష్ణ తదితర అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

గూడెం కార్తీక పౌర్ణమి జాతర బందోబస్తు పరిశీలించిన సిపి





మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని దండేపల్లి మండలం గూడెం సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా నిర్వహించనున్న కార్తీక జాతరను పురస్కరించుకుని బందోబస్తు ఏర్పాట్లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంతో పాటు,రాయపట్నం గోదావరి ఘాట్ వద్ద భక్తుల రద్దీ,ట్రాఫిక్ నియంత్రణ,బందోబస్తు ఏర్పాట్లు,పార్కింగ్,భక్తుల రాకపోకలు తదితర అంశాలను సమీక్షించారు.జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆలయ ప్రాంగణంలో భక్తులు ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకునేలా క్యూలైన్లను క్రమబద్ధీకరించాలని,భక్తుల రద్దీకి అనుగుణంగా అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.ప్రతాలు,పూజా కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాల్లోను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.జాతర సందర్భంగా భారీగా వాహనాలు వచ్చే అవకాశం ఉన్నందున ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ట్రాఫిక్ ప్రణాళికను అమలు చేయాలని,వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించడంతోపాటు అవసరమైన ప్రాంతాల్లో పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు.ప్రధాన రహదారులు,ఆలయ పరిసర ప్రాంతాలు,రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో నిరంతర నిఘా కొనసాగించాలని,అదేవిధంగా రాయపట్నం గోదావరి ఘాట్ వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టాలని సూచించారు.భక్తులు నదిలోకి వెళ్లకుండా అవసరమైన చోట్ల భద్రతా బారికేడ్లు ఏర్పాటు చేయాలని,ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి పోలీసు సిబ్బందిని అప్రమత్తంగా ఉంచాలని సూచించారు.నదిలో భక్తుల భద్రత కోసం గజ ఈతగాళ్లను (శిక్షణ పొందిన ఈతగాళ్లను) అందుబాటులో ఉంచాలని,అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించే విధంగా రక్షణ చర్యలను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. మహిళలు, పిల్లలు, వృద్ధులు దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు.జాతర సందర్భంగా విధులు నిర్వహించే ప్రతి పోలీసు అధికారి,సిబ్బంది తమకు కేటాయించిన ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని,ఏదైనా సమస్య తలెత్తిన వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించి సమన్వయంతో పరిష్కరించాలని ఆదేశించారు.భక్తుల భద్రతే పోలీసుల ప్రధాన ప్రాధాన్యతగా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి కార్తీక పౌర్ణమి జాతరను ప్రశాంతమైన,సురక్షితమైన వాతావరణంలో విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.ఆయన వెంట మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్,ఎఆర్ ఏసీపీ ప్రతాప్,లక్సెట్టిపేట సీఐ రమణమూర్తి, బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ శ్రీనివాసరావు,ఎస్ఐలు సురేష్,రాజవర్ధన్ తదితరులు ఉన్నారు.

భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి ఏర్పాట్లు..

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆలయానికి వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.దండేపల్లి మండలం గూడెంగుట్టలోని రమా సహిత సత్యనారాయణ స్వామిని సతీ సమేతంగా మంగళవారం దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు కార్తీక పౌర్ణమి సందర్భంగా సత్యనారాయణ స్వామి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకోవడంతో పాటు సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఈ మేరకు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా జిల్లా యంత్రాంగం,స్థానిక సంస్థల ఆధ్వర్యంలో పూర్తి స్థాయిలో పారిశుధ్యం,త్రాగునీటి సరఫరా,పార్కింగ్ తదితర ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ దీపాలంకరణతో పాటు ఇతర అవసరమైన ఏర్పాట్లు చేయగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో క్యూలైన్ల నిర్వహణ,పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ప్రతి సంవత్సరం సుమారు లక్ష మందికి పైగా భక్తులు ఈ క్షేత్రాన్ని సందర్శిస్తున్నారని,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు చేపడుతున్నామని తెలిపారు.సత్యనారాయణ స్వామి ఆశీస్సులతో జిల్లా ప్రజలతో పాటు రాష్ట్ర,దేశ ప్రజలందరికీ శాంతి,సామరస్యం,సుఖసంతోషాలు,సర్వతోముఖాభివృద్ధి కలగాలని ఆకాంక్షించారు.

ఆలయ వార్షికోత్సవానికి ఎమ్మెల్యేకు ఆహ్వానం..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : బెల్లంపల్లి నియోజకవర్గం కాసిపేట1వ ఇంక్లైన్‌లోని మైసమ్మ తల్లి ఆలయ 25వ వార్షికోత్సవ వేడుకలకు హాజరుకావాలని గని అధికారులు నాయకులు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రిక అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గని ఆవరణలో జరిగే ఎంతో ప్రతిష్టాత్మకమైన వార్షికోత్సవ వేడుకలు హాజరై అందరిని సంతోషింప చేయాలని కోరారు.

సోనియా రచించిన పుస్తకం అందజేసిన నాయకులు.

భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత,మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ రచించిన జర్నీ ఆఫ్ లవ్ పుస్తకాన్ని డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కు బహుకరించారు.ఈ సందర్భంగా పుస్తకంలోని అంశాలు,సోనియా జీవిత ప్రయాణం,వ్యక్తిగత అనుభవాలు, భారతదేశంతో ఆమెకున్న అనుబంధం,ప్రజాసేవకు సంబంధించిన విశేషాల గురించి చర్చించారు.ఆమె జీవిత ప్రయాణం,అనుభవాలు,కాంగ్రెస్ పార్టీకి ఆమె అందించిన నాయకత్వం గురించి ఈ పుస్తకం వివరిస్తుందని పేర్కొన్నారు.ఆహ్వాన పత్రిక అందజేసిన వారిలో గని వెల్ఫేర్ ఆఫీసర్,ఏఐటీయూసీ కాసిపేట పిట్ సెక్రటరీ దాగం మల్లేశ్ తదితరులు ఉన్నారు.

తిరుమలేశుని దర్శించు కున్న నందు నామాజీ

నారాయణపేట నవంబర్ 24 : కార్తీక పూర్ణిమ సందర్భంగా మంగళవారం నారాయణపేట మండలం తిరుమల దేవుని గుట్ట తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి నీ కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్తీక పూర్ణిమ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలందరూ ఆయురా రోగ్యాలు,సుఖ సంతో షాలతో వర్ధిల్లాలని మన సారా కోరుకున్నా రు.అం దరి జీవితాల్లో కార్తీక పూర్ణి మ వెలుగులు విరజిల్లాలని ఆకాంక్షించారు.

అన్నపూర్ణ పథకం ద్వార భోజన వసతులు

బెల్లంపల్లి (లోకల్ గైడ్) : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం శాంతిఖని బస్తి నివాసి గోషిక రాజమ్మ.మారుపాక మల్లయ్య ల అంత్యక్రియలు అనంతరం కుటుంబ సభ్యులకు బంధుమిత్రులకు అన్నపూర్ణ పథకం ద్వారా భోజన వసతులు ఏర్పాటు చేసినట్లు చైర్మన్ మోటూరి కుమారస్వామి,వైస్ చైర్మన్ రంగ రామన్నలు తెలిపారు.ఒక కుటుంబంలో ఒకరిని కోల్పోయి దుఃఖంలో ఉన్న వారికి ఓదార్పుగా భోజనం వసతులు ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని అసోసియేషన్ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

గూడెం ఆలయ నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం..



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని దండేపల్లి మండలంలోని గూడెం రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానంలో మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,ఈఓ శ్రీనివాస్ ల ఆధ్వర్యంలో ఆలయ నూతన పాలక కమిటీ సభ్యులు మంగళవారం ప్రమాణ సకారం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నూతన కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధికి,భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.అదేవిధంగా ఆలయ పవిత్రతను కాపాడుతు భక్తుల విశ్వాసానికి అనుగుణంగా దేవస్థానం అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.కార్తీక పౌర్ణమి పర్వదినాన నూతనంగా నియమితులైన కమిటీ సభ్యులను శాలువాలతో సన్మానించి,హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సత్యనారాయణ స్వామి దర్శనానికి వచ్చిన భక్తులకు పులిహోర,నైవేద్యం పంపిణీ చేసారు.ఆలయ నూతన పాలక కమిటీ ప్రమాణ స్వీకారంలో కొక్కిరాల సురేఖ,వంగపల్లి పూర్ణచందర్రావు,మాదంశెట్టి సత్యనారాయణ,సువర్ణం వెంకటరమణ,బొల్లం భీమయ్య,తాండ్ర లింగయ్య,బొలిశెట్టి కిషన్,అక్కల శకుంతల,పుప్పిరెడ్డి బాపురెడ్డి,ఆకుల తిరుపతి,బొద్దున సంధ్యారాణి,గట్టు స్రవంతి,అడ్డగురి రమేష్ లు ఉన్నారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్,లక్షెట్టిపేట్ మున్సిపల్ చైర్మన్ దొంత అంజలి,వైస్ చైర్మన్ మోత్కూరు రాజేశ్వరి,మార్కెట్ కమిటీ చైర్మన్లు అక్కల వెంకటేశ్వర్లు,రామగిరి బానేష్,సింగిల్ విండో చైర్మన్లు నాగభూషణం,ముత్యాల శ్రీనివాస్,దేవేందర్ రెడ్డి,గడ్డం త్రిమూర్తి,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అర్కాల హేమలత,మంచిర్యాల పట్టణ మహిళా అధ్యక్షురాలు గజ్జల హేమలత,కార్పొరేటర్లు,కౌన్సిలర్లు,సర్పంచ్లు,ఉప సర్పంచ్లు,వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

బుగ్గ దేవాలయంలో సబ్ కలెక్టర్ ప్రత్యేక పూజలు



బెల్లంపల్లి (లోకల్ గైడ్) : కార్తీక పౌర్ణమి పురస్కరించుకొని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ కుమార్ కన్నాల గ్రామంలో కొలువైయున్న బుగ్గ రాజా రాజేశ్వర స్వామి దేవాలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా రాజరాజేశ్వర స్వామికి పంచామృతములతో అభిషేకం,అర్చన పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవాలయ అధికారులు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి అభిషేకానంతరం దేవాలయ మండపంలో సబ్ కలెక్టర్ ను దేవాలయ కార్యనిర్వహణాధికారి గర్రెపల్లి వేణుగోపాల్ గుప్త శాలువాతో ఘనంగా సన్మానించారు.అర్చకులు సతీష్ శర్మ ఆశీర్వచనం చేసారు.ఆయన వెంట బెల్లంపల్లి తాహసిల్దార్ ఎల్ కృష్ణ తదితరులు ఉన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ రెడ్డి

అప్పాయిగూడెంలో సేవాగుణం చాటిన సర్పంచ్ దండు ప్రవీణ్..

మృతురాలి కుటుంబానికి రూ.5 వేల సాయం

ఎట్టి వీరమ్మ మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు పరామర్శ



కారేపల్లి, నవంబర్ 24 (లోకల్ గైడ్) : ఆపదలో ఉన్నవారికి అండగా నిలుస్తూ అప్పాయిగూడెం గ్రామ సర్పంచ్ దండు ప్రవీణ్ తన సేవాగుణాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన ఎట్టి వీరమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబానికి తన సొంత నిధుల నుంచి సాంత్వన సహాయంగా రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ దండు ప్రవీణ్ మాట్లాడుతూ.. గ్రామంలో ఎవరైనా మృతి చెందినప్పుడు వారి కుటుంబాలు తీవ్ర విషాదంలో ఉంటాయని, అలాంటి కష్ట సమయంలో బాధిత కుటుంబాలకు తన వంతు సహాయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో సొంత నిధుల నుంచి ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎట్టి సంధ్యారాణి, వార్డు సభ్యులు వాంకుడోత్ రమేష్, గ్రామ పెద్దలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భక్తి మార్గంలో అన్నదాన బాట..

అయ్యప్ప స్వాములకు అండగా కాంగ్రెస్ నేతలు

కారేపల్లి సాయిబాబా ఆలయంలో 41 రోజుల అన్నదాన కార్యక్రమం ప్రారంభం



కారేపల్లి, నవంబర్ 24(లోకల్ గైడ్ న్యూస్) : అయ్యప్ప స్వాముల సేవలో భాగంగా భక్తి, సేవాభావంతో చేపట్టిన అన్నదాన కార్యక్రమం ఆదర్శనీయమని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, బెల్ కంపెనీ డీజీఎం గూగులోతు రవి నాయక్ అన్నారు. కారేపల్లిలోని శ్రీ సాయిబాబా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప స్వాముల దీక్షా శిబిరం వద్ద గురుస్వాముల ఆధ్వర్యంలో 41 రోజుల పాటు నిర్వహించనున్న అన్నదాన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాలధారణ చేసి అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములకు అన్నప్రసాదం అందించారు. అయ్యప్ప స్వాముల దీక్షా కాలంలో భక్తులకు అన్నదానం చేయడం గొప్ప ఆధ్యాత్మిక సేవ అని, అన్నదానం ద్వారా సేవాభావం, భక్తి భావాలు మరింత పెంపొందుతాయని వారు పేర్కొన్నారు. దీక్షా కాలం పూర్తయ్యే వరకు 41 రోజుల పాటు స్వాములకు అన్నదాన కార్యక్రమం కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో గురుస్వాములు, అయ్యప్ప స్వాములతో పాటు కాంగ్రెస్ నాయకులు గూగులోతు సంతోష్ నాయక్, పీఎస్ఆర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ తోగర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహణ

నవంబర్ 20 నుండి డిసెంబర్ 20 వరకు మియాపూర్ ప్రశాంత్ నగర్‌లో అన్నదాన భిక్ష

భక్తులకు మరాపు గంగాధర్ రావు ఆహ్వానం



సైబరాబాద్, నవంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : ఓం శ్రీ స్వామియే శరణం అయ్యప్ప అనే భక్తి నినాదంతో అయ్యప్ప స్వాముల సేవలో భాగంగా మియాపూర్‌లో నవంబర్ 20 నుండి డిసెంబర్ 20వ తేదీన ఆదివారం వరకు అయ్యప్ప స్వాములకు అన్నదాన (భిక్ష) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. మియాపూర్‌లోని జె.పి. నగర్, ప్రశాంత్ నగర్, రోడ్ నంబర్ 4లో ఈ అన్నదాన కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమం మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 3.00 గంటల వరకు కొనసాగనుంది. అయ్యప్ప స్వాములు, గురుస్వాములు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించాలని నిర్వాహకులు కోరుతున్నారు. అయ్యప్ప స్వాముల సేవ చేయడం, భక్తులకు అన్నదానం చేయడం ఎంతో పుణ్యప్రదమైన కార్యమని నిర్వాహకులు పేర్కొన్నారు. అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు భక్తిశ్రద్ధలతో భిక్ష ఏర్పాటు చేయడం ద్వారా ఆధ్యాత్మిక భావన, సేవాభావం, సోదరభావం పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి భక్తులు, స్థానిక ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మారాపు గంగాధర్ రావు (ఎంజిఆర్) 30వ పడి గురుస్వామి, బిఆర్ఎస్. సీనియర్ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. కార్యక్రమ వివరాలు: తేదీ:నవంబర్ 20 నుండి డిసెంబర్ 20 2026, ఆదివారం వరకు జరుగును, సమయం: మధ్యాహ్నం 12.30 నుంచి 3.00 గంటల వరకు, వేదిక: రోడ్ నంబర్ 4, ప్రశాంత్ నగర్, జె.పి.నగర్, మియాపూర్-500049. సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:9000055688, 9912773456, 9108787565, 8332894949.

ఘనంగా గురునానక్ జయంతి వేడుకలు

గురుద్వారా లో ప్రత్యేక పూజలు. అన్నదానం.







నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. : సిక్కు మత స్థాపకుడు సిక్కుల తొలి గురువైన గురునానక్ దేవ్ 557వ జన్మదినాన్ని మంగళవారం నల్లగొండ పట్టణంలోని గురుద్వారాలో ఆ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గురుద్వాలను అందమైన పూలు దీపాలతో అలంకరించారు. తెల్లవారుజామునుండే గురుద్వారాలో పవిత్ర గ్రంథ పారాయణం శబద్ కీర్తనలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ సందర్భంగా మత గురువులు మాట్లాడుతూ భగవంతుడు ఒక్కడేనని, ఏక్ ఓంకార్ భావన,సత్యం, నిజాయితీ,అహింస,స్త్రీ పురుష సమానత్వం, కుల వ్యవస్థ వ్యతిరేకత, నిస్వార్థ సేవ గురునానక్ బోధనల సారాంశం అన్నారు, అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు వర్షిత్ రెడ్డి పాల్గొని గురుద్వారా లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గురుద్వార్ కమిటీ అధ్యక్షుడు కులదీప్ సింగ్ బండారి,సమేందర్ సింగ్ బండారి,కురుమూర్తి బండారి,దర్శన్ సింగ్ లోహియా రాకేబీర్ సింగ్, డాక్టర్ అమర్చిత్ సింగ్, హరిప్రీత్సింగ్,ఉపేందర్ కౌర్, సిమ్రాన్ విత్,సరపూ జిత కౌర్,హేమ కౌ ర్ తార, ఇంద్రజిత్ కౌర్,తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్లు, వాణిజ్య వీధుల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం

1,478 దుకాణాల్లో తనిఖీలు.. 42 నోటీసులు జారీ చేసిన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

సైబరాబాద్, నవంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా 10వ రోజు శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్ జోన్ల పరిధిలోని మార్కెట్లు, వాణిజ్య వీధులు, షాపింగ్ ప్రాంతాల్లో విస్తృతంగా శుభ్రత పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా 65 మార్కెట్లు, 108 వాణిజ్య వీధులు, 5 షాపింగ్ కాంప్లెక్స్‌లలో పారిశుద్ధ్య పనులు నిర్వహించారు. మొత్తం 1,478 దుకాణాలను తనిఖీ చేయగా, 1,266 దుకాణాల్లో 'నో బిన్– నో ట్రేడ్' విధానాన్ని అమలు చేశారు. నిబంధనలు పాటించని దుకాణాలకు 42 నోటీసులు జారీ చేశారు. ప్రతి దుకాణంలో చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలని, తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి బాధ్యతాయుతంగా పారవేయాలని వ్యాపారులకు అధికారులు సూచించారు. మార్కెట్లు, వాణిజ్య ప్రాంతాల్లో పరిశుభ్రత ప్రమాణాలు పెంచడం, చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవడం, వ్యాపారుల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు, దుకాణదారుల భాగస్వామ్యంతో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సైబరాబాద్ నిర్మాణానికి సీఎంసీ కట్టుబడి ఉందని పేర్కొన్నారు.

కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి







మహేశ్వరం, బాడంగ్ పేట్ :(లోకల్ గైడ్ న్యూస్) : మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని కాలనీల్లో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రా రెడ్డి అన్నారు. మంగళవారం బడంగ్‌పేట్ సర్కిల్ గుర్రంగూడ పరిధిలోని గడ్డం ఎంక్లేవ్ వన్ అండ్ త్రీ, సాయి ఉమెన్స్ కాలనీ ఫేజ్-1, ఆదిత్యనగర్ ఫేజ్-3 తదితర కాలనీలను అధికారులు, స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ స్థానిక సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ముఖ్యంగా ఆయా కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థకు సంబంధించి చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై స్థానికులతో మాట్లాడి, గతంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ప్రతిపాదనల్లో కొన్ని పనులకు ప్రభుత్వ ఆమోదం లభించిందని తెలిపారు. అన్ని కాలనీల్లో మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అల్మాస్‌గూడలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు వెళ్లే మార్గంలో సుమారు రూ.80 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ పనులకు టెండర్ ప్రక్రియ పూర్తయిందని, ఆ పనులను ఈరోజు ప్రారంభించనున్నట్లు తెలిపారు. అలాగే సుమారు రూ.1.20 కోట్ల వ్యయంతో రోడ్డు పనులు ఇప్పటికే ప్రారంభించామని, ఈ పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేసి కాలనీవాసులకు అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమని వెల్లడించారు. 22ఐ నిబంధనతో ఆందోళన చెందుతున్న కాలనీవాసుల సమస్యలను పరిష్కరించాలి -- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిముఖ్యంగా ఆదిత్యనగర్ ఫేజ్-3 కాలనీవాసులు తమ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తాము ఎన్నో ఏళ్ల క్రితమే ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసి, ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నామని, ప్రభుత్వ భూమితో తమకు ఎలాంటి సంబంధం లేదని, తమ ఆస్తులపై ఉన్న 22ఐ నిబంధనను తొలగించి తమకు విముక్తి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 22ఐ నిబంధన కారణంగా అనేక కాలనీల్లో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురయ్యారని, ఎన్నో ఏళ్ల క్రితమే స్థలాలు కొనుగోలు చేసి ఇళ్లు నిర్మించుకున్న సామాన్య ప్రజలు ఈ సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ ఈ అంశంపై తాము పోరాటం చేస్తూనే ఉన్నామని పేర్కొన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి స్పందిస్తూ, 22ఐ సమస్యకు సంబంధించి అన్ని అంశాలను పరిశీలించి తొలగిస్తున్నామని, ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో తొలగించామని స్పష్టం చేశారని తెలిపారు. అయితే కొన్ని కాలనీల్లో ఇప్పటికీ 22ఐ నిబంధన తొలగించకపోవడంతో కాలనీవాసులు ఆందోళన చెందుతున్నారన్నారు. తమ సమస్య ఇంకా పరిష్కారం కాలేదంటూ అనేక మంది ఫోన్లు చేసి తన దృష్టికి తీసుకువస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే పరిశీలించి తొలగించిన తరహాలోనే ఇంకా 22ఐ నిబంధన కొనసాగుతున్న కాలనీల సమస్యలను కూడా వెంటనే పరిశీలించి, అర్హులైన బాధితులకు న్యాయం చేయాలని కోరారు. ఎన్నో ఏళ్లుగా నివాసం ఉంటున్న ప్రజలు తమ ఇళ్ల విషయంలో అభద్రతాభావానికి గురికాకుండా, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి 5లక్షల జీవిత భీమా.....

రాష్ట్ర కార్మిక మంత్రి గడ్డం వివేకానంద



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : రాష్ట్రంలోని పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని ప్రారంభించిందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ,కర్మాగార,గనులు భూగర్భ శాఖల మంత్రి గడ్డం వివేకానంద అన్నారు.మంగళవారం జిల్లాలోని చెన్నూర్ మండలం గంగారం గ్రామంలో నిర్వహించిన ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం నమోదు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు,మండల పరిషత్ అభివృద్ధి అధికారి అజ్మత్ అలీ,మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి లతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ పేదల సంక్షేమం కోసం గరీబీ హటావో నినాదంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు,అసైన్డ్ భూముల పంపిణీ వంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని,గతంలో రైతులకు మాత్రమే పరిమితమైన రైతు భీమా పథకాన్ని మరింత విస్తరించి,రాష్ట్రంలో కోటి మందికి పైగా ప్రజలకు జీవిత భీమా భద్రత కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని అమలు చేస్తుందని తెలిపారు.గంగారం గ్రామంలో సుమారు 450కుటుంబాలకు ఈ పథకం ద్వారా భీమా భద్రత కల్పించనున్నట్లు తెలిపారు.కుటుంబంలో సంపాదించే వ్యక్తికి అనుకోని ప్రమాదం సంభవించి మరణిస్తే ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా 5లక్షల రూపాయల భీమా పరిహారం అందించడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.గత 10సంవత్సరాల తర్వాత గంగారం గ్రామానికి మొదటి విడతలో 28ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయగా,25ఇండ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయని తెలిపారు.గ్రామంలో ఇంకా 35ఇండ్లు అవసరమని అధికారులు గుర్తించారని,అందులో 20ఇండ్లు తక్షణమే మంజూరు చేయిస్తామని,మిగిలిన15 ఇండ్లు3,4 నెలలలో సమీక్షించి మంజూరు చేయిస్తామని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించేందుకు అల్పాహార పథకాన్ని ప్రారంభించామని,వారంలో 5రోజులు ఇడ్లీ,పూరీ,సెట్ దోశ,ఉప్మా వంటి అల్పాహారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు.ద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మంచి ఫలితాలు సాధించాలని సూచించారు.నియోజకవర్గంలో పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి శాఖల ద్వారా పెద్ద ఎత్తున రహదారుల అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు.గంగారం నుంచి ఊతుపల్లి వరకు 3కోట్లతో బిటి రోడ్డు నిర్మాణం పూర్తయిందని,ఇతర రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు తెలిపారు.నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల అభివృద్ధికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా 70కోట్లు,హామ్ క్రింద సుమారు 80కోట్లు,ఆర్ అండ్ బి శాఖ ద్వారా 63కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యాయని,గోదావరి పుష్కరాల పనులకు 70కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతు ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం నమోదు ప్రక్రియ జిల్లాలో కొనసాగుతుందని,రేషన్ కార్డులో నమోదై ఉన్న18నుండి 59సంవత్సరాల వయస్సు కలిగిన కుటుంబ సభ్యులలో కుటుంబం కోసం సంపాదించే వ్యక్తిని భీమా కోసం ఎంపిక చేసు కోవచ్చని తెలిపారు.ఎంపిక చేసిన భీమా పొందే వ్యక్తికి ఏదైనా అనుకోని ప్రమాదం జరిగి మరణిస్తే,ఆ కుటుంబానికి 5లక్షల రూపాయల భీమా పరిహారం అందు తుందని తెలిపారు.కుటుంబ సభ్యులే నామినీలుగా ఉండి,వారికి అందవలసిన భీమా పరిహార వాటాలను కుటుంబ సభ్యులు నిర్ణయించి అధికారులకు తెలియ జేయాలని సూచించారు.నమోదు ప్రక్రియ పూర్తయిన వెంటనే సంబంధిత వ్యక్తి మొబైల్‌కు దరఖాస్తు సమర్పించినట్లుగా సందేశం వస్తుందని,అందులో భీమా పొందే వ్యక్తి,నామినీల వివరాలు,వారికి అందే పరిహారం వాటాల వివరాలను తెలుసుకోవచ్చని,ఈ ప్రక్రియ మొత్తం ఆన్‌లైన్‌లో పారదర్శకంగా నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇప్పటికే రైతు భీమా,మత్స్యకారులు,గీత కార్మికులకు సంబంధించిన ఇతర భీమా పథకాల వివరాలను సేకరించి,ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం పరిధిలో సమగ్రంగా నమోదు చేయనున్నట్లు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఆరోగ్య భద్రత కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా10లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సహాయం అందిస్తుందని,జీవిత భీమా ద్వారా కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పిస్తుందని తెలిపారు.జిల్లాలో అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకంలో నమోదు చేసుకునేలా సంతృప్త స్థాయిలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

సైబరాబాద్ మూవ్స్‌తో ట్రాఫిక్ రద్దీకి స్వస్తి పలకండి

ప్రజా రవాణా, కార్‌పూలింగ్‌ను ప్రోత్సహించండి..

సీపీ డాక్టర్ ఎం.రమేష్

సైబరాబాద్, నవంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రతి ఒక్కరూ వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించి, వాహనాలను పంచుకొని ప్రయాణించే విధానం, ప్రజా రవాణా వ్యవస్థను వినియోగించుకోవాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్, ఎస్సీఎస్సీ ఛైర్మన్ డాక్టర్ ఎం. రమేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. నవంబర్ 26, 27, 28 తేదీల్లో రాయదుర్గంలోని టీ-హబ్‌లో నిర్వహించనున్న మూడు రోజుల పట్టణ రవాణా కార్యక్రమం 'సైబరాబాద్ మూవ్స్-2026'పై కమిషనరేట్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. "హాయ్ బోలో, దిల్ ఖోలో, నో సోలో, సాథ్ చలో" అనే నినాదంతో ప్రజలందరూ ఈ ఉద్యమంలో భాగస్వాములు కావాలని కోరారు. ద్విచక్ర వాహనాలపై మరొకరితో కలిసి ప్రయాణించాలని, కార్లలో ఒక్కరే కాకుండా ఇతరులతో కలిసి వెళ్లాలని సూచించారు. మెట్రో, ఎంఎంటీఎస్, ఆర్టీసీ బస్సులను వినియోగించుకోవాలని తెలిపారు. సైకిల్ ప్రయాణికులకు ప్రత్యేక మార్గాలు, సురక్షిత ప్రయాణ సదుపాయాలు కల్పిస్తామని వెల్లడించారు. జేఎన్‌టీయూ నుంచి ఐకియా ఐటీ కారిడార్ వైపు వచ్చే వారిలో సుమారు 65 శాతం మంది ఒకే సమయంలో రాకపోకలు సాగించడం వల్ల ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయని వివరించారు. ఆర్టీసీ సహకారంతో అదనపు బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. ఫీనిక్స్, ఇన్ఫోసిస్ సంస్థలు ఉద్యోగుల్లో కార్‌పూలింగ్‌ను ప్రోత్సహించేందుకు ముందుకొచ్చాయని చెప్పారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్, ఆర్టీసీ, హెచ్ఎండీఎల్, హెచ్ఎండీఏ సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములుగా ఉన్నాయని పేర్కొన్నారు. శేరిలింగంపల్లి డీసీపీ నీహెచ్.శ్రీనివాస్ మాట్లాడుతూ..ఐటీ సంస్థలు, ఆసుపత్రులు, విద్యాసంస్థలతో చర్చించి ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఆచరణాత్మక సూచనలు సేకరిస్తున్నట్లు తెలిపారు. కూకట్‌పల్లి జోన్ డీసీపీ రితిరాజ్ మాట్లాడుతూ.. 'ట్రాఫిక్ టాక్స్' కార్యక్రమం ద్వారా ప్రజల భాగస్వామ్యంతో పరిష్కారాలు రూపొందిస్తున్నామని, మూడు రోజుల పాటు ప్రజా రవాణాను వినియోగించాలని కోరారు. టీ-హబ్‌లో వివిధ సంస్థల ప్రతినిధులతో కార్యశాలలు, సదస్సులు నిర్వహించి ప్రజల నుంచి వినూత్న ఆలోచనలు స్వీకరిస్తామని ట్రాఫిక్-1 డీసీపీ డాక్టర్ ఎస్. రవికుమార్ తెలిపారు. ట్రాఫిక్‌ను సృష్టించేది మనమే.. తగ్గించాల్సిన బాధ్యత కూడా మనదేనని ట్రాఫిక్-1 అదనపు డీసీపీ హనుమంత రావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్సీఎస్సీ సీఈఓ నవీద్ ఆలం ఖాన్, ఇతర సీనియర్ ట్రాఫిక్, శాంతిభద్రతల విభాగం అధికారులు పాల్గొన్నారు. రద్దీ లేని సైబరాబాద్‌ను అనుభవించి, ఈ కార్యక్రమం సందేశాన్ని పదిమందికి చేరవేయాలని సీపీ డాక్టర్ ఎం.రమేష్ ప్రజలను కోరారు.

జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్, ఇన్స్పైర్ పీఎంశ్రీ పాఠశాలల ప్రత్యేక సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలు!

ఈ ఏడాది డిసెంబర్ మొదటి వారంలో ఈ ప్రదర్శనలు "సుస్థిర, వికసిత్ భారత్ కోసం సైన్స్, టెక్నాలజీ ఇన్నోవేషన్" అనే ప్రధాన ఇతివృత్తంతో జరగనున్నాయి.

రంగారెడ్డి జిల్లా విద్యాశాఖ కార్యాలయం





రాజేంద్ర నగర్, (లోకల్ గైడ్): జిల్లాస్థాయి సైన్స్ ఫెయిర్ పోటీలలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, జిల్లా పరిషత్, అన్ని రకాల ప్రైవేట్, కేజీబి బివి ,టి జి ఎం ఎస్, రెసిడెన్షియల్ తదితర అన్ని యాజమాన్యాల పాఠశాలల విద్యార్థులు విధిగా పాల్గొనాలని జిల్లా విద్యాశాఖ అధికారులు తెలియ చేశారు. ప్రతి పాఠశాల వినూత్న ప్రాజెక్ట్ ప్రదర్శించేలా ప్రధానోపాధ్యాయులు, సైన్స్ ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులను సన్నద్ధం చేయాలని సూచించారు. విద్యార్థుల పరిశోధనల కోసం 7 ఉప-అంశాలు విద్యార్థులు తమ వినూత్న శాస్త్రీయ ఆలోచనలను, పరిశోధనా ప్రాజెక్టులను క్రింది 7 ఉప-అంశాల ఆధారంగా రూపొందించి ప్రదర్శించాల్సి ఉంటుంది. 1. మెరుగైన జీవితం కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ దైనందిన జీవిత సమస్యలను పరిష్కరించడంలో ఏఐ సాంకేతికత పాత్ర. 2. గ్రీన్ ఎనర్జీ & పర్యావరణ పరిరక్షణ, పునరుత్పాదక ఇంధన వనరులు, కాలుష్య నియంత్రణ, పర్యావరణ రక్షణ మార్గాలు. 3. మ్యాథమెటికల్ మోడలింగ్, కంప్యూటేషనల్ థింకింగ్ గణిత నమూనాల ద్వారా క్లిష్టమైన సమస్యలకు పరిష్కారాలు కనుగొనడం. 4. ఆరోగ్యం, పరిశుభ్రత, పారిశుధ్యం ప్రజారోగ్యం, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పెంపొందించే పద్ధతులు. 5. దేశీయ వ్యవసాయ పద్ధతులు మన సాంప్రదాయ, సేంద్రీయ, సుస్థిర వ్యవసాయ విధానాల విశిష్టత. 6. గ్రామీణ పరివర్తన కోసం సైన్స్ గ్రామాల్లో ఉపాధి, రవాణా, మౌలిక వసతుల మెరుగుదలకు తోడ్పడే తక్కువ ఖర్చుతో కూడిన సాంకేతిక ఆవిష్కరణలు.7. విపత్తు నిర్వహణ ప్రకృతి వైపరీత్యాలను ముందస్తుగా గుర్తించడం, ఎదుర్కొనే ప్రణాళికలు రక్షణ చర్యలు. జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనతో పాటు గత ఏడాది ఇన్స్పైర్ విజేతలకు కీలక సూచన: గత ఏడాది జిల్లా మొత్తంలో ఇన్స్పైర్ అవార్డుకు ఎంపికైన 82 ప్రాజెక్టుల విద్యార్థులు, గైడ్ ఉపాధ్యాయులు విధిగా పాల్గొనాలని సూచించారు.

పీఎంశ్రీ పాఠశాలలకు ప్రత్యేక గ్యాలరీ:

ఈ సంవత్సరం నుంచి కేంద్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పీఎంశ్రీ పాఠశాలల విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఒక గ్యాలరీని ఏర్పాటు చేయనున్నారు. ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు తాము రూపొందించిన అత్యాధునిక, సృజనాత్మక ప్రాజెక్టులను ఈ ప్రత్యేక గ్యాలరీలో ప్రదర్శించాల్సి ఉంటుంది. అందుకోసం అన్ని పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు ఈ మూడు ప్రదర్శనలు (సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్, పి.ఎం.శ్రీ వైజ్ఞానిక ప్రదర్శన) ప్రాజెక్టులను సిద్ధం చేసి, జిల్లాస్థాయి ప్రదర్శనకు సిద్ధం చేయాల్సిందిగా జిల్లా సైన్స్ అధికారి

వై . శ్రీనివాసరావు తెలిపారు. ఇతర వివరాలకు .సెల్:9395390985 లో

సంప్రదించాలని సూచించారు. .

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటపల్లి రాంరెడ్డి

మృతుల కుటుంబాలకు నివాళి అర్పించిన సమ్మిగౌడ్



కేసముద్రం, నవంబర్ 24: కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు సబ్ స్టేషన్ తండాకు చెందిన (గౌరవ రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి వ్యక్తిగత వంటవాని) వాంకుడోత్ దూప్ సింగ్ తల్లి వాంకుడోత్ నేజి మరియు గుగులోత్ రవి మృతిచెందిన విషయం తెలుసుకున్న కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మిగౌడ్ చిలువేరు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల పార్థివదేహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాత ప్రభాకర్ దంపతులు, గ్రామ పార్టీ అధ్యక్షుడు వాంకుడోత్ భీల్య నాయక్, సురేష్ నాయక్, సుభద్ర, పార్వతి, రాజా నాయక్ వాంకుడోత్, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

సగరుల న్యాయమైన డిమాండ్ల
పరిష్కారానికి కృషి చేస్తా: పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ

సగర సంఘం నాయకుల వినతిపత్రం..

సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి సమస్యలు తీసుకెళ్తానని హామీ





సైబరాబాద్, నవంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : సగరుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర సగర సంఘం పిలుపు మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, గ్రేటర్ హైదరాబాద్ సగర సంఘం అధ్యక్షులు మోడల రవి సగర ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అంజయ్య నగర్, హఫీజ్‌పేట్, కొండాపూర్, లింగంపల్లి, రాయదుర్గం తదితర ప్రాంతాల సగర సంఘాల నాయకులు వివేకానంద నగర్‌లోని గాంధీ నివాసంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సగరుల ప్రధాన డిమాండ్లను నాయకులు వివరించారు. సగర ఫెడరేషన్‌ను కార్పొరేషన్‌గా మార్చి పాలక మండలి నియమించాలని, జీవో 59ను సవరించి ప్రభుత్వ కాంట్రాక్టు పనుల్లో సగరులకు రిజర్వేషన్ శాతం పెంచాలని కోరారు. సగరులను నిర్మాణ రంగ కార్మికులుగా గుర్తించి ఆరోగ్య భద్రత కార్డుతో పాటు పెన్షన్ పథకం అమలు చేయాలని, ట్యాంక్‌బండ్‌పై శ్రీశ్రీశ్రీ భగీరథ మహర్షి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, సగరులను బీసీ-డీ నుంచి బీసీ-ఏలోకి మార్చాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ రాష్ట్రంలోనూ సగరులకు చట్టసభల్లో ప్రాతినిధ్యం లేదని, దీంతో కులస్తుల సమస్యలు, హక్కులు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల విషయంలో అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఆరెకపూడి గాంధీ స్పందిస్తూ శేరిలింగంపల్లి సగరులు తనకు ఎంతో అండగా నిలిచారని, వారి అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. సగరుల న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని, అవకాశం వస్తే శాసనసభలోనూ వారి సమస్యలపై తన గొంతు వినిపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర సంఘం కోశాధికారి కానుగంటి శ్రీనివాస్ సగర, గ్రేటర్ ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకట్రాములు సగర, గ్రేటర్ యువజన సంఘం మాజీ అధ్యక్షులు ఎర్రంశెట్టి సీతారాం సగర, ఆయా ప్రాంతీయ సంఘాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, పెద్ద సంఖ్యలో సగర బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శివాలయంలో కార్తీక పౌర్ణమి పూజలు



లోకల్ గైడ్, నవంబర్ 24 : మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని 31వ వార్డులో ఉన్న శ్రీ శివాలయాన్ని దర్శించుకొని, పరమశివునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, మహబూబాబాద్ పట్టణ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పట్టణంలోని పలు వార్డుల కౌన్సిలర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టణ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, భక్తులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్1నుండి3వరకు చలో పార్లమెంటును జయప్రదం చేయండి.

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడులను తక్షణమే రద్దు చేయాలని. కనీస వేతనాన్ని 42 వేలకు పెంచాలని. పెన్షన్ పెంచి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ ఒకటి రెండు మూడు తేదీలలో నిర్వహించనున్న ఆక్యూపై ఢిల్లీ పార్లమెంట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు.కనగల్లు కేంద్రంలోని వేముల నాగయ్య స్మారక భవనం దగ్గర కార్మికులతో కలిసి చలో పార్లమెంట్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ కార్మికుల శ్రమతో సృష్టించిన సంపదను యజమానులు కొల్లగొట్టి కుబేరులుగా మా రుతున్నరని అన్నారు. పాలకవర్గాలకు కార్మికుల సంక్షేమం పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు.కేంద్రంలోని మోదీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వీటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని అన్నారు. కార్మికుల హక్కులు ఉద్యోగ భద్రత ప్రమాదంలో పడడమే కాకుండా కనీస వేతనాలు 8 గంటల పని విధానానికి విఘాతం కలుగుతుందని ఆరోపించారు. సమ్మె చేసే హక్కు పై ఆంక్షలు విధిస్తూ కోట్లాధి కార్మికులను కార్మిక చట్టాల రక్షణ పరదికి దూరం చేసే ప్రయత్నం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని. కనీస వేతనం 42 వేలు ఇవ్వాలని పెన్షన్ పెంచి అమలు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను నిలిపివేయాలనే డిమాండ్ల సాధన కోసం నిర్వహించే చలో పార్లమెంట్ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నెలగొందరాసి లింగయ్య కనగల్ మండల కేంద్ర హమాలి యూనియన్ నాయకులు ఏటిల్లి కృష్ణయ్య , శంకరయ్య, సాయమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ డాక్టర్ లకావత్ రామ్‌సింగ్‌కు ప్రతిష్ఠాత్మక అసోసియేట్ ఫెలోషిప్ అవార్డు

పశువుల పునరుత్పత్తి శాస్త్రంలో విశేష సేవలకు జాతీయ స్థాయి గుర్తింపు.



రాజేంద్ర నగర్ , నవంబర్ 24(లోకల్ గైడ్) : తెలంగాణ రాష్ట్రానికి చెందిన ప్రముఖ పశువైద్య శాస్త్రవేత్త, ప్రొఫెసర్ డాక్టర్ లకావత్ రామ్‌సింగ్‌కు ప్రతిష్ఠాత్మకమైన ఐ ఎస్ఎస్ఏఆర్ అసోసియేట్ ఫెలోషిప్ అవార్డు -- 2026 లభించింది. పశువుల పునరుత్పత్తి శాస్త్ర రంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలు, పరిశోధనలు, విద్యా రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా ఈ జాతీయ స్థాయి గౌరవం దక్కింది. ఇండియన్ సొసైటీ ఫర్ ది స్టడీ ఆఫ్ యానిమల్ రీప్రొడక్షన్ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఆమోదంతో డాక్టర్ రామ్‌సింగ్ ఈ ప్రతిష్ఠాత్మక ఫెలోషిప్‌కు ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్ పశువైద్య కళాశాల, పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయంలో వెటర్నరీ గైనకాలజీ అండ్ ఆబ్స్టెట్రిక్స్ విభాగంలో ప్రొఫెసర్ మరియు విభాగాధిపతిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ అవార్డును 2026 నవంబర్ 25వ తేదీన బీహార్ రాష్ట్రంలోని పాట్నా బీహార్ వెటర్నరీ కాలేజీలో నిర్వహించనున్న 41వ వార్షిక సదస్సు, జాతీయ సమావేశంలో ప్రదానం చేయనున్నారు. ఈ మేరకు జనరల్ సెక్రటరీ డాక్టర్ ఎం. సెల్వరాజు అధికారికంగా డాక్టర్ రామ్‌సింగ్‌కు అవార్డు ఎంపిక సమాచారాన్ని తెలియజేశారు. పశువుల పునరుత్పత్తి సామర్థ్యాన్ని మెరుగుపరచడం, పశు సంపద అభివృద్ధి, పరిశోధన, విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడం వంటి రంగాల్లో ఆయన చేస్తున్న కృషికి ఈ అవార్డు ఒక గుర్తింపుగా నిలుస్తోంది. డాక్టర్ రామ్‌సింగ్‌కు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు లభించడం పట్ల పశువైద్య శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రానికి, పీవీ నరసింహారావు తెలంగాణ పశువైద్య విశ్వవిద్యాలయానికి ఈ జాతీయ స్థాయి పురస్కారం గర్వకారణంగా నిలిచింది.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు..





వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, నవంబర్24(లోకల్ గైడ్ న్యూస్) : వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్మాణ పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పాఠశాల నిర్మాణాన్ని నిర్దేశిత ప్రమాణాలతో చేపట్టాలని సూచించారు. నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకుండా, నాణ్యత విషయంలో రాజీ పడకుండా పనులను వేగవంతం చేసి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే ఈ విద్యాసంస్థ నిర్మాణాన్ని ప్రాధాన్యతగా తీసుకొని సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ వైస్ చైర్మన్ నిమ్మాని శేఖర్ రావు, వర్ధన్నపేట మండల అధ్యక్షులు పోశాల వెంకన్న, వర్ధన్నపేట పాక్స్ చైర్మన్ అబ్బిడి రాజిరెడ్డి, మల్లారెడ్డి పల్లె ప్యాక్స్ చైర్మన్ కుమార్ స్వామి గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర వైస్ చైర్మన్ తుల రవి, కట్రియాల గ్రామశాఖ అధ్యక్షురాలు తీగల సునీత, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నల్గొండలో సబ్ జూనియర్ బాలికల రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ శిక్షణ శిబిరం ప్రారంభం

క్రీడాకారులు పట్టుదలతో శిక్షణ పొంది జాతీయస్థాయిలో తెలంగాణకు గుర్తింపు తీసుకురావాలి.

బిజెపి రాష్ట్ర నాయకులు .నల్లగొండ నియోజకవర్గం రాంటెస్టెడ్ ఎమ్మెల్యే

పిల్లిరామరాజు యాదవ్



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ : నల్గొండ జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సబ్ జూనియర్ బాలికల రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ శిక్షణ శిబిరం నల్గొండలో ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ఎంపికైన బాలికా క్రీడాకారులకు 18 రోజుల పాటు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నారు. అనంతపురంలో జరగనున్న జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో తెలంగాణ జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయాన్ని సాధించేలా క్రీడాకారులను తీర్చిదిద్దడం ఈ శిబిరం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు పుల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ, పట్టుదలతో లక్ష్యం వైపు ముందుకు సాగాలని సూచించారు. జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్ ప్రత్యేక చొరవతో క్రీడాకారులకు మైదానం, వసతి, భోజనం తదితర సౌకర్యాలు కల్పించడం అభినందనీయమన్నారు. ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకుని జాతీయస్థాయి పోటీల్లో తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్, జనరల్ సెక్రటరీ బొమ్మపాల గిరి, కార్పొరేటర్లు బొజ్జ శంకర్, దాసరి సాయి, రాఖీ, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్ యాదవ్, ఓరుగంటి శ్రీనివాస్,అశోక్ ముదిరాజ్, కోచ్ సంజయ్, అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు, వారి తల్లిదండ్రులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన బాలికా క్రీడాకారులు పాల్గొన్నారు.

రెండవ రోజు శాంతియుతంగా దీక్ష చేస్తున్న ప్రొఫెసర్ తేజశ్రీ ని అదుపులోకి కాంచన్ బాగ్ పీ ఎస్ కు తరలింపు.





రాజేంద్ర నగర్, (లోకల్ గైడ్): శాంతియుతంగా రెండో రోజు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న బాధితురాలు, ప్రొఫెసర్ తేజశ్రీ ని రాజేంద్రనగర్ పోలీసులు అదుపులోకి తీసుకొని కాంచన్ బాగ్ పీ ఎస్ కు తరలించారు. రాజేంద్ర నగర్ లోని అగ్రికల్చర్ యూనివర్సిటీలోని ధర్నా చౌక్ వద్ద మంగళవారం శాంతియుతంగా బాధిత మహిళా అధ్యాపకురాలు ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. రెండో రోజు శాంతియుతంగా కొనసాగుతున్న దీక్ష సమయంలో పోలీసులు బలవంతంగా ఆమెను అదుపులోకి తీసుకొని కాంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆమెకు సంఘీభావం తెలుపుతున్న డా. సల్లా సౌజన్య, విద్యార్థి నాయకుడు, పీహెచ్‌డీ పరిశోధక విద్యార్థి రాజ్‌కుమార్ తదితరులను కూడా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్‌పై పోలీసులు దౌర్జన్యంగా వ్యవహరిస్తూ, కొడుతూ బలవంతంగా అరెస్టు చేయడం తీవ్ర ఆందోళన కలిగించింది. పోలీసుల దౌర్జన్యంలో ఆయన దుస్తులు కూడా చిరిగిపోయాయి. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న పరిశోధక విద్యార్థి పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తిస్తూ అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టాసా ప్రధాన కార్యదర్శి సల్లా సౌజన్య తెలిపారు. ప్రొఫెసర్లు, విద్యార్థులు ఓ మహిళా ప్రొఫెసర్ కు న్యాయం కావాలని పోరాడుతుంటే నేరస్తులకు పట్ల ప్రవర్తించిన విధంగా ప్రొఫెసర్ల పట్ల పోలీసుల వ్యవహార శైలి ఏమాత్రం సరైనది కాదన్నారు. ఈ సందర్భంగా అరెస్టయిన వారిని పరామర్శించి సంఘీభావం తెలియజేసేందుకు డా. కె. పవన్ చంద్రారెడ్డి, సత్యమూర్తి, రాజు, మణి తదితరులతో పాటు రాజ్‌కుమార్ తల్లిదండ్రులు కూడా కంచన్‌బాగ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నారు.

తొలి లక్షణాలే ప్రాణం కాపాడుతాయి -నిర్లక్ష్యం వద్దన్న డాక్టర్ సుకుమార్

30 ఏళ్లు దాటితే తప్పక పరీక్షలు, ఆరోగ్యంపై ప్రజలకు అవగాహన కల్పించిన..డాక్టర్ సుకుమార్



సైబరాబాద్, నవంబర్ 24 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : పురుషులు ఆరోగ్య సమస్యల తొలి లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ సుకుమార్ సూచించారు. మారుతున్న జీవనశైలి, పొగాకు వినియోగం, అనారోగ్యకరమైన ఆహారం, నిద్రలేమి, మానసిక ఒత్తిడి కారణంగా 30-40 ఏళ్ల వయసులోనే పురుషులు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. గుండె జబ్బులు, మధుమేహం, క్యాన్సర్, ప్రోస్టేట్ సమస్యలు ప్రారంభ దశలో పెద్దగా లక్షణాలు కనిపించకుండానే అభివృద్ధి చెందే అవకాశం ఉందని తెలిపారు. నోటిలో పుండ్లు తగ్గకపోవడం, కారణం లేకుండా బరువు తగ్గడం, మలంలో లేదా మూత్రంలో రక్తం కనిపించడం, మలవిసర్జనలో మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయకూడదన్నారు. నోటి, పెద్దపేగు, ప్రోస్టేట్ క్యాన్సర్లను తొలిదశలో గుర్తిస్తే మెరుగైన చికిత్స అందించవచ్చని వివరించారు. అధిక రక్తపోటు, మధుమేహం, కొలెస్ట్రాల్ సమస్యలు అవయవాలను నెమ్మదిగా దెబ్బతీస్తాయని తెలిపారు. అవసరమైన ఆరోగ్య పరీక్షలతో పాటు వయసు, ఆరోగ్య పరిస్థితులకు అనుగుణంగా పెద్దలు టీకాలు తీసుకోవాలని సూచించారు. 50 ఏళ్లు దాటిన పురుషులలో ప్రోస్టేట్ గ్రంథి పెరుగుదల, ప్రోస్టేట్ క్యాన్సర్ సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయని తెలిపారు. తరచూ మూత్రవిసర్జన, రాత్రిపూట పలుమార్లు మూత్రానికి వెళ్లడం, మూత్రధార బలహీనంగా ఉండటం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే మూత్రాశయం, మూత్రపిండాల సమస్యలు తలెత్తవచ్చని హెచ్చరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుకుమార్ ప్రజలకు ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండి, క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా రామేశ్వరం ఆలయం వద్ద భారీ పోలీసు బందోబస్తు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకోవాలని సూచన.



షాద్‌నగర్, నవంబర్ 24, (లోకల్ గైడ్) : కార్తీక పౌర్ణమి సందర్భంగా శ్రీ రామేశ్వరంలోని ఆలయం వద్ద భారీ పోలీసు బందకొస్తున్న ఏర్పాటు చేశారు. ప్రత్యేక పూజల కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని షాద్ నగర్ ఏసిపి లక్ష్మి నారాయణ సూచించారు. ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని సుప్రసిద్ధ శ్రీ రామేశ్వరం ఎంతో పురాతన చారిత్రాత్మక ఆలయంగా పేరుగాంచింది. కార్తీక పౌర్ణమి సందర్భంగా స్థానికంగానే కాకుండా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అత్యధిక సంఖ్యలో రావటంతో అక్కడి ఏర్పాట్లను షాద్‌నగర్ ఏసీపీ సందర్శించి పరిశీలించారు. పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. భక్తుల రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, భక్తుల భద్రతతో పాటు వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రామేశ్వరం తో పాటు వివిధ ప్రాంతాల్లోని ఆలయాల వద్ద కార్తీక పౌర్ణమి వేడుకలు సజావుగా జరిగేందుకు ఫ్యూచర్ సిటీ పోలీసులు అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టారు.

గురునానక్ జయంతి వేడుకల్లో పాల్గొన్న మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : ఖగురునానక్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో మతసామరస్యం,సోదర భావం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు.నల్లగొండ పట్టణం 30 డివిజన్ నిక్కువాడ గురుద్వార్ లో నిర్వహించిన గురునానక్ జయంతి వేడుకలు మేయర్ దంపతులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గురునానక్ బోధించిన ప్రేమ, శాంతి, సమానత్వం, సేవాభావం వంటి ఆదర్శాలు ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఆమె పేర్కొన్నారు. గురునానక్ ఆశయాలు అందరికీ ఆదర్శమని తెలిపారు.

తుర్కపల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్డిపిఓ: శ్రీనివాస్ నాయుడు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి భువనగిరి నవంబరు 24 (లోకల్ గైడ్) : యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ శ్రీ అక్షాన్ష్ యాదవ్ ఆదేశాల మేరకు ఎస్ డి పి ఓ శ్రీనివాస్ నాయుడు తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌ను వార్షికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులు, క్రైమ్ ఫైల్స్, సిబ్బంది కిట్ ఆర్టికల్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ సిబ్బందితో పరేడ్ నిర్వహించి, వారి పనితీరు, క్రమశిక్షణ, విధి నిర్వహణ తీరును సమీక్షించారు. అనంతరం సిబ్బందికి పలు కీలక సూచనలు చేస్తూ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని, ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించి పరిష్కరించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేస్తూ, రికార్డుల నిర్వహణలో క్రమశిక్షణ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట రూరల్ సీఐ ఎం. శంకర్, తుర్కపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఎచ్ఓ శివకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

డిసెంబర్ 1న నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో వన సమారాధన

చెరుకూరి వారి మామిడి తోటలో వన మహోత్సవం

జిల్లాలోని నాయి బ్రాహ్మణ కుటుంబ సభ్యులు తరలిరావాలి

నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్



ఖమ్మం నవంబర్ 24: లోకల్ గైడ్: : నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్య వేదిక ఆధ్వర్యంలో డిసెంబర్ 1న ఖమ్మం లోని చెరుకూరి వారి మామిడి తోటలో వన సమారాధన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో మంగళ వారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో యలమందల జగదీష్ మాట్లాడుతూ.. ఈ వనమ హోత్సవ వేడుకల్లో జిల్లాలోని నాయి బ్రాహ్మణ ఉద్యోగులు, వ్యాపారులు, వృత్తిదారులు, కుల కుటుంబ సభ్యులు, అన్ని మండలాలు, గ్రామాల్లోని నాయి బ్రాహ్మణ కుటుంబాల వారు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నాయి బ్రాహ్మణుల ఆత్మీయ కలయికతో స్నేహాలను, బంధుత్వాలను పంచుకుందామన్నారు. తమ ఐక్యత ను తెలియజేద్దామన్నారు. ఈ వన సమారాధననను ఒక మహా యజ్ఞంలా గా తీసుకుని నాయి బ్రాహ్మణ ఉద్యోగ యూనియన్లు, ఖమ్మం నగర నాయి బ్రాహ్మణ పాలక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ వన భోజనాల ద్వారా స్నేహాలను, బంధుత్వాలను, బంధాలను కలుపుకుందామని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో నగర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్, ఉద్యోగుల సంఘం నాయకులు జిడుగు వెంకట రామకృష్ణ, దేవరకొండ సైదులు, రంగారావు , గౌరవ అధ్యక్షులు నంద్యాల రాము, సురభి సైదులు, జిల్లా నాయకులు నంద్యాల నరసింహ రావు, రావులపాటి శ్రీను, గౌరవ సలహాదారులు దోమకొండ నాగేశ్వరరావు, శ్రీ గాద శ్రీనివాసరావు, సూత్రాల శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీపతి రామనాథం, శ్రీరాముల సైదులు, కొలిపాక రాఘవేంద్రరావు, కోశాధికార

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటపల్లి రెడ్డి

శ్రీ కాలభైరవ స్వామి ఉత్సవాలను జయప్రదం చేయాలి

కామారెడ్డి జిల్లా (లోకల్ గైడ్) : రామారెడ్డి మండలం ఇసన్నపల్లి, (రామారెడ్డి) లో వెలిసిన శ్రీ కాలభైరవ స్వామి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయ ఈవో బి.ప్రభు , ఆలయ చైర్మన్ చింతల శంకర్ మాట్లాడుతూ స్వామివారి జన్మదిన వేడుకలు తేదీ 28-112026 శనివారం నుండి తేదీ 2-12-2026 బుధవారం వరకు జరిగే ఉత్సవాలకు ఇరు గ్రామాల ప్రజా ప్రతినిధులు ఆలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు సహకరించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అన్నారు, భక్తులకు నీటి సమస్య, మరుగుదొడ్ల సమస్యలు లేకుండా చూస్తామన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా శాంతి భద్రతలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంతులు శ్రీనివాస్ శర్మ, అసిస్టెంట్ ఈవో లక్ష్మణ్, డైరెక్టర్లు శెట్టిపల్లి రాజు, శెట్టిపల్లి బైరయ్య, ఎర్ర శ్రీనివాస్, గంగ రాజ గౌడ్, భూక్య తులసి రామ్ సింగ్, గోపాల్, ఆలయ సిబ్బంది వంశీకృష్ణ, నాగరాజు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ లో ఘోర రోడ్డు ప్రమాదం ఎనిమిదేళ్ల బాలుడు మృతి



చౌటుప్పల్ నవంబర్ 24 (లోకల్ గైడ్) : యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ ఎక్స్ రోడ్ వద్ద తేదీ 23-11-2026 న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఎనిమిదేళ్ల బాలుడు మృతి చెందాడు. సూర్యాపేట జిల్లా, మేళ్లచెరువు మండలం, రామాంజనేయ తండాకు చెందిన భూక్య శ్రీను సన్నాఫ్ విట్యా, వయస్సు 35 సంవత్సరాలు, వృత్తి వ్యవసాయం. అతనికి 8 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు కవల మగ పిల్లలు ఉన్నారు. వారిలో పెద్ద కుమారుడైన భూక్య శ్రీ చరణ్‌ను చదువు నిమిత్తం చౌటుప్పల్‌లో నివాసం ఉంటున్న తన పెద్దనాన్న భూక్య వాసు వద్దకు పంపించగా, అప్పటి నుండి చౌటుప్పల్‌లో ఉంటూ 3వ తరగతి చదువుకుంటున్నాడు. తేదీ 23-11-2026 న రాత్రి సుమారు 8:00 గంటలకు బాలుడు భూక్య శ్రీ చరణ్ తన పెద్దమ్మ భూక్య దీపికతో కలిసి చౌటుప్పల్‌లోని వలిగొండ రోడ్డులో ఉన్న గుడికి వెళ్లి దర్శనం చేసుకుని తిరిగి వస్తుండగా, రాత్రి 9:05 గంటల సమయంలో వలిగొండ ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు దాటుతున్నాడు. అదే సమయంలో విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న బొలెరో మ్యాక్స్ వాహనం నంబర్ ఎం హెచ్ 19 సి ఎక్స్ 1937 డ్రైవర్ విజయ్ చవాన్ సన్నాఫ్ నారాయణ, మహారాష్ట్రకు చెందిన వ్యక్తి, వాహనాన్ని అతివేగంగా , అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి రోడ్డు దాటుతున్న బాలుడు శ్రీ చరణ్‌ను ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో బాలుడికి తల , మెడ భాగాల్లో తీవ్రంగా గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై బాలుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొలెరో వాహన డ్రైవర్ పై కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపపడు తున్నారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026 పోటీలను విజయవంతం చేయాలి...

స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మయాంక్ శ్రీవాస్తవ

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026' ఆర్చరీ పోటీల ఏర్పాట్లను పరిశీలించిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్

సర్దార్ పటేల్ స్టేడియంలో క్రీడా మౌలిక సదుపాయాలు, ప్రాక్టీస్ మరియు పోటీ ప్రాంగణాలపై సంతృప్తి వ్యక్తం చేసిన డిప్యూటీ డైరెక్టర్ జనరల్





ఖమ్మం, నవంబర్ - 24: లోకల్ గైడ్ బ్యూరో : జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలను అత్యుత్తమ ప్రమాణాలతో నిర్వహించి , విజయవంతం చేయాలని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మయాంక్ శ్రీవాస్తవ అన్నారు. జిల్లాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026 జాతీయ స్థాయి ఆర్చరీ పోటీల నిర్వహణకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించేందుకు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మయాంక్ శ్రీవాస్తవ మంగళవారం స్థానిక సర్దార్ పటేల్ స్టేడియాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా స్టేడియంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, క్రీడా సామగ్రి, క్రీడాకారుల ప్రాక్టీస్ గ్రౌండ్‌తో పాటు ఆర్చరీ పోటీల నిర్వహణకు సిద్ధం చేస్తున్న ప్రధాన పోటీ ప్రాంగణాన్ని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ క్షుణ్ణంగా పరిశీలించారు. పోటీల నిర్వహణకు అవసరమైన మౌళిక సదుపాయాలు, క్రీడాకారులకు కల్పిస్తున్న సౌకర్యాలు, ప్రాక్టీస్, పోటీ ప్రాంగణాల ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026 జాతీయ స్థాయి ఆర్చరీ పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం, క్రీడా శాఖ సమన్వయంతో చేపడుతున్న పనులను అభినందించారు. జిల్లాలో ఇట్టి జాతీయ స్థాయి పోటీలను అత్యుత్తమ ప్రమాణాలతో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సమన్వయంతో చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ & ఖమ్మం ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నోడల్ అధికారి పారస్ కుమార్, ఖేలో ఇండియా డిప్యూటీ డైరెక్టర్ హరీశ్ బాబు, తెలంగాణ హై పెర్ఫార్మెన్స్ డైరెక్టర్ డాక్టర్ రఘు, వెన్యూ కోఆర్డినేటర్ రూపేష్ కుమార్, జిల్లా యువజన మరియు క్రీడల అధికారి తుంబూరు సునీల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగబద్ధమైన పాలన కోసమే నా పోరాటం

పార్టీల ప్రభావం, ప్రలోభాలకు అతీతంగా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ

కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు మళ్లీ ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు: నలమాస కృష్ణ గౌడ్





ఖమ్మం, నవంబర్ 24 : లోకల్ గైడ్ : రాజ్యాంగబద్ధమైన పాలన, సామాజిక న్యాయం, పట్టభద్రుల హక్కుల పరిరక్షణే లక్ష్యంగాఖమ్మం--వరంగల్--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు హైకోర్టు న్యాయవాది నలమాస కృష్ణ తెలిపారు. రాజకీయ పార్టీల ప్రభావం, డబ్బు, కుల సమీకరణాలకు అతీతంగా పట్టభద్రుల గొంతుకగా శాసనమండలిలో నిలబడటమే తన లక్ష్యమని పేర్కొన్నారు.మంగళవారం ఖమ్మం నగరంలోని వేదిక ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తనది మూడు దశాబ్దాల ప్రజా ఉద్యమ ప్రస్థానమని, విద్యార్థి ఉద్యమాలు, తెలంగాణ ఉద్యమం, సామాజిక న్యాయ పోరాటాల్లో చురుకుగా పాల్గొన్నానని తెలిపారు. అవినీతి, అక్రమాలు, అన్యాయాలపై పోరాడుతూ అనేక కేసులు ఎదుర్కొన్నానని చెప్పారు. గతంలో ఎమ్మెల్సీలుగా పనిచేసినవారు పట్టభద్రులు, నిరుద్యోగులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఎంతవరకు కృషి చేశారో ప్రజలు సమీక్షించుకోవాలని సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు గతంలో ఇచ్చిన ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగ భృతి తదితర హామీలను అమలు చేయకుండా మళ్లీ ఓట్లు అడగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఉన్నత విద్యలు అభ్యసించిన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.ఎన్నికల్లో డబ్బు, కుల బలం, రాజకీయ పలుకుబడికి కాకుండా అభ్యర్థుల వ్యక్తిత్వం, పోరాట పటిమ, ప్రజా సమస్యలపై అవగాహనకు పట్టభద్రులు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో అవినీతి వ్యవస్థీకృతమై సామాన్యులకు లంచం లేకుండా పనులు జరగని పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దల అవినీతిని కాపాడేందుకు చిరుద్యోగుల పై దాడి చేస్తున్నారని, ప్రభుత్వ యంత్రాంగంలో వ్యవస్థాగతమైన అవినీతి ఫలాల్లో పెద్దలకు వాటాలు లేవా అని ప్రశ్నించారు.కులవృత్తులు, వెనుకబడిన వర్గాల జీవనాధారాల పరిరక్షణతో పాటు సమసమాజ నిర్మాణానికి పాలకులు కృషి చేయాలని అన్నారు.తనకు రాజకీయ అండదండలు, ఆర్థిక బలం లేకపోయినా ప్రజా ఉద్యమాల్లో తనతో కలిసి పనిచేసిన మేధావులు, శ్రేయోభిలాషుల ప్రోత్సాహంతో స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి దిగినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర సాధన లో ఏ నినాదాలు డిమాండ్ లు లేవనెత్తామో తెలంగాణ సాధించిన తర్వాత కూడా ఆ నినాదాలు అపరిష్కృతంగా ఉన్నాయి. రాష్ట్ర సాధన ఉద్యమమే మొత్తంగా భారత ప్రభుత్వానికి అంటే రాజ్యానికి వ్యతిరేకంగా తెలంగాణ సమాజం చేసిన తిరుగుబాటు. ఆ తిరుగుబాటులో పాల్గొన్న వాళ్లు చాలా మంది మంత్రులయ్యారు. ప్రజా ప్రతినిధులు అయ్యారు. ముఖ్య మంత్రులు అయ్యారు. మరి అదే ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన నేను మాత్రం రాజద్రోహం కేసులు ఎదుర్కొంటున్నాను. కారణం ? అపరిష్కృతంగా ఉన్న తెలంగాణ ఉద్యమ నినాదాల కోసం పోరాడాను కాబట్టే నామీద కేసులు అయ్యాయి. వాటిని ఉద్యమ స్ఫూర్తి తోనే ఫేస్ చేస్తాను అన్నారు. రాష్ట్రంలో పట్ట భద్రులు ఎదుర్కొనే సమస్యలు వాటికి పరిష్కారాల విషయంలో అధికార ప్రతిపక్ష సభ్యుల తో బహిరంగ చర్చ కు సిద్ధమని ఖమ్మం చైతన్యవంతమైన పౌర సమాజం అందుకు చొరవ తీసుకోవాలని కృష్ణగౌడ్ విజ్ఞప్తి చేశారు. పట్టభద్రుల సమస్యలను శాసనమండలిలో ప్రస్తావిస్తూ, నిరుద్యోగులు, ఉద్యోగుల హక్కుల కోసం నిరంతరం పోరాడతానని స్పష్టం చేశారు.రాజ్యాంగ విలువలు, సామాజిక న్యాయం, నిరుద్యోగ యువత భవిష్యత్తు, పట్టభద్రుల హక్కుల పరిరక్షణ కోసం తనకు మద్దతు ఇవ్వాలని నలమాస కృష్ణ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులు అర్పపల్లి విద్యాసాగర్ రావు, గోపా శ్రీనివాస్ గౌడ్,నాయకులు, టి జె ఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి, కోయ చంద్రమోహన్, సంగమేశ్వరరావు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధిపై చర్చకు కాంగ్రెస్ శ్రేణులు సిద్ధం..

సవాల్ విసిరి ముఖం చాటేసిన బీఆర్ఎస్ నేతలు

పదేళ్ల పాలనలో ఏం చేశారో చెప్పే ధైర్యం ఉందా

ఆధారాలతో చర్చకు వచ్చాం..

హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్24 (లోకల్ గైడ్ న్యూస్) : వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు విసిరిన బహిరంగ సవాల్‌కు సమాధానం చెప్పలేక, మధ్యలో మాజీ ఎమ్మెల్యేలు, బీఆర్ఎస్ నాయకులు ప్రతిసవాళ్లు విసరడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకులు విమర్శించారు. అభివృద్ధిపై చర్చకు సిద్ధమంటూ ప్రకటించిన బీఆర్ఎస్ నేతలు, తాము ఇచ్చిన పిలుపు మేరకు అనుమకొండ చౌరస్తాకు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. నిన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో వరంగల్ అభివృద్ధి జరిగిందని నిరూపించే ధైర్యం ఉంటే, వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పోటీకి రావాలని, అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధం కావాలని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. దీనికి స్పందించాల్సిన కేటీఆర్ మౌనం వహించగా, బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు ప్రెస్‌మీట్ పెట్టి సాయంత్రం ఐదు గంటలకు అనుమకొండ చౌరస్తాకు రావాలని ప్రతిసవాల్ విసిరారు. దీంతో బీఆర్ఎస్ నేతల ప్రతిసవాల్‌ను స్వీకరించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున డీసీసీ భవన్ నుంచి



ర్యాలీగా అనుమకొండ చౌరస్తాకు చేరుకున్నారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తరఫున చర్చకు నాయిని అన్న రావాల్సిన అవసరం లేదని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలమే చర్చకు సరిపోతామని నాయకులు స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. నాయిని రాజేందర్ రెడ్డి కేటీఆర్‌కు సవాల్ విసిరితే మధ్యలో మాజీ ఎమ్మెల్యేలు ఎందుకు స్పందిస్తున్నారని ప్రశ్నించారు. కేటీఆర్‌కు సమాధానం చెప్పడానికి నాయిని రాజేందర్ రెడ్డి ఒక్కరే కాదని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులందరూ సిద్ధంగా ఉన్నారని తెలిపారు.పదేళ్లు అధికారంలో ఉండి వరంగల్ నగరానికి, హనుమకొండకు ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రారంభించిన ప్రాజెక్టులు ఎన్ని పూర్తిచేశారు? ఎన్ని శిలాఫలకాలు వేశారు ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు ఎన్ని చేపట్టారు? అనే ప్రశ్నలకు బీఆర్ఎస్ నేతలు సమాధానం చెప్పాలని నిలదీశారు. గత పదేళ్ల పాలనలో భూకబ్జాలు, ల్యాండ్ సెటిల్మెంట్లు, కాంట్రాక్టర్ల నుంచి కమీషన్ల వసూళ్లు తప్ప వరంగల్ అభివృద్ధికి ఆశించిన స్థాయిలో పనులు చేయలేదని ఆరోపించారు. అనేక కీలక ప్రాజెక్టులను అసంపూర్తిగా వదిలేసి, ఉమ్మడి వరంగల్ జిల్లాను తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఆరు జిల్లాలుగా విభజించారని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో పలు కీలక అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నామని నాయకులు తెలిపారు. తాము చర్చకు వస్తే కేవలం మాటలతో రాలేదని, జీవోలు, నిధుల కేటాయింపులు, ప్రభుత్వ నిర్ణయాలు, అభివృద్ధి పనులకు



సంబంధించిన ఆధారాలతో వచ్చామని పేర్కొన్నారు. కాళోజీ కళాక్షేత్రం నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు కుడా, పర్యాటక శాఖల సమన్వయంతో సుమారు రూ.80 కోట్లతో పనులు చేపట్టి, నిర్మాణ నాణ్యత, భవన పటిష్టత అంశాలను పరిశీలిస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. మామునూరు విమానాశ్రయ అభివృద్ధికి అదనంగా 253 ఎకరాల భూసేకరణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రూ.205 కోట్లకు పైగా నిధులు ఖర్చు చేసిందని వెల్లడించారు. నగర ప్రజలకు మెరుగైన తాగునీటి సరఫరా అందించేందుకు సుమారు రూ.550 కోట్లతో వాటర్ వర్క్స్ ఆధునీకరణ పనులు చేపట్టారు. పాత నాలుగు అంగుళాల పైపుల స్థానంలో ఎనిమిది అంగుళాల పైపులైన్లు ఏర్పాటు చేస్తున్నారు. పాలిటెక్నిక్, ఐటీఐ సంస్థల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారు.హనుమకొండలో ఐటీ టవర్ ఏర్పాటుకు కృషి చేస్తున్నారని తెలిపారు. వరంగల్‌ను విద్యా, వైద్య, ఐటీ, పారిశ్రామిక, రవాణా రంగాల్లో అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులకు కొత్త ఊపిరి పోస్తూ, నగరానికి అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని పేర్కొన్నారు.బీఆర్ఎస్ నేతలకు కాంగ్రెస్ నాయకులు మరోసారి బహిరంగ సవాల్ విసురుతూ.. కేటీఆర్‌కు నిజంగా తన పదేళ్ల పాలనపై నమ్మకం ఉంటే వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి వచ్చి పోటీ చేయాలని, అభివృద్ధిపై బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు. మధ్యలో నాయకులు ప్రకటనలు చేయడం కాదని, ప్రజల ముందుకు వచ్చి పదేళ్ల పాలనకు సంబంధించిన లెక్కలు చెప్పాలని అన్నారు. హనుమకొండ నడిబొడ్డున మాటలతో కాకుండా అభివృద్ధి పనులు, నిధులు, ప్రభుత్వ ఉత్తర్వులు, ప్రాజెక్టుల స్థితిగతుల ఆధారంగా చర్చించేందుకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ మార్క విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, విజయశ్రీ, రాజాలి, మామిండ్ల రాజు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ,మైనారిటీ సెల్ చైర్మన్ అజీజ్, ఎస్సీ అధ్యక్షులు సాంబయ్య,నాయకులు పెరుమాండ్ల రామకృష్ణ,పులి అనిల్,అంబేద్కర్ రాజు,పులి రాజు,బంక సంపత్,తోట పవన్, తడక సుమన్,సమత, తబ్బు, రహిమున్నీస, వినయ్, అల్వార్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది...

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఏదులాపురం మున్సిపాలిటీలోని 25, 26వ వార్డుల్లో రూ. 2.49 కోట్లతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన

గత 45 రోజుల్లో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో రూ. 40 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎల్-3 నుంచి ఎల్-1 సమస్యలను త్వరలో పరిష్కరిస్తాం : జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

గుర్రాలపాడు--కోట నారాయణపురం రోడ్డు నిర్మాణానికి రూ. 2.70 కోట్లతో శంకుస్థాపన



ఖమ్మం : నవంబర్,24: లోకల్ గైడ్ బ్యూరో : అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.మంగళవారం ఏదులాపురం మున్సిపాలిటీలోని 25, 26వ వార్డుల్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి మంత్రి పర్యటించి రూ.2 కోట్ల 49 లక్షల వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, ఖమ్మం రూరల్ మండలంలోని గుర్రాలపాడు--కోట నారాయణపురం రోడ్డు నుంచి ఆబాండ్షిప్ వరకు రూ.2 కోట్ల 70 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత 35 నెలలుగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేకపోయినప్పటికీ పేద ప్రజలకు అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎక్కడా అభివృద్ధి కుంటు పడకుండా అభివృద్ధి, సంక్షేమానికి సమాన ప్రాధాన్యతనిస్తూ పాలన కొనసాగిస్తున్నామని చెప్పారు. పేద ప్రజల సంక్షేమం, నిరుద్యోగులకు భరోసా, భద్రత కల్పించడం లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలను జీర్ణించుకోలేని ప్రతిపక్షాలు నేడు ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ విష ప్రచారానికి పాల్పడుతున్నాయని మండిపడ్డారు.

అమరుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం గత తొమ్మిదిన్నర సంవత్సరాల పాలనలో ఒక కుటుంబం కోసమే పనిచేసిందని విమర్శించారు. కృష్ణా నదిలో తెలంగాణకు జరిగిన అన్యాయంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు వాస్తవాలను వివరిస్తుంటే ప్రతిపక్ష నాయకులు అసత్యాలు మాట్లాడుతూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.నాగార్జునసాగర్ నుంచి పల్నాడుకు నీటిని తరలించేందుకు గత పాలకుల హయాంలోనే జీవో జారీ అయినప్పటికీ అప్పటి పాలకులు మౌనంగా ఉన్నారని, నేడు అదే అంశంపై విమర్శలు చేయడం సరి కాదని అన్నారు. కృష్ణా నదిలో తెలంగాణకు 570 టీఎంసీల నీటి వాటా రావాల్సి ఉండగా గత పాలకులు కేవలం 299 టీఎంసీలకే అంగీకరించారని విమర్శించారు. పోతిరెడ్డి పాడు సామర్థ్యాన్ని పెంచుతున్న సమయంలో మంత్రిగా ఉన్న హరీశ్ రావు ఏం చేశారని మంత్రి ఘాటుగా ప్రశ్నించారు. వైఎస్ జగన్ హయాంలో పోతిరెడ్డిపాడు సామర్థ్యాన్ని రెట్టింపు చేస్తూ జీవో విడుదల చేసినప్పుడు కేసీఆర్ ప్రభుత్వం ఎందుకు స్పందించలేదని నిలదీశారు. గతంలో జరిగిన తప్పిదాలకు సమాధానం చెప్పకుండా నేడు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేయడం తగదన్నారు.గోదావరి జలాల వినియోగంలో గత పాలకుల నిర్లక్ష్యం:గోదావరి నదిపై గత పాలకులు నిర్మించిన బ్యారేజీల పరిస్థితి కారణంగా నేడు కొన్ని ప్రాంతాల్లో సాగునీటి సమస్యలు ఎదురవుతున్నాయని మంత్రి అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తుకే ప్రాజెక్టు నిర్మించేలా గత పాలకులు ఒప్పందాలు చేసుకోవడం వల్ల గ్రావిటీ ద్వారా గోదావరి జలాలను తరలించుకునే అవకాశాన్ని తెలంగాణ ప్రజలు కోల్పోయారని తెలిపారు. గత పాలకులు చేసిన తప్పులను సరిదిద్దేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అనేక పర్యాయాలు కేంద్ర ప్రభుత్వంతో, మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నారని చెప్పారు. ఇటీవల ప్రధానమంత్రిని, అనంతరం మహారాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి పాత ఒప్పందాల పునఃపరిశీలనకు సానుకూలత సాధించే దిశగా కృషి చేశారని తెలిపారు. గతంలో జరిగిన ఒప్పందాలను పునఃపరిశీలించేలా కృషి చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కుతుందని పేర్కొన్నారు. కృష్ణా నది పరివాహక ప్రాంత రైతులకు గత పాలకులు తీవ్ర అన్యాయం చేశారని, పదేళ్ల పాలనలో ఎక్కడైనా బ్రాంచ్ కెనాల్స్, పంట కాలువలు తవ్విన సందర్భాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. కృష్ణా, గోదావరి నదులపై అనేక ప్రాజెక్టులను పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో తెలంగాణ ప్రాంతంలో అనేక ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టారని, ఆ ప్రాజెక్టుల ఫలితాలను తమ ఖాతాలో వేసుకోవాలని చూడటం సరికాదన్నారు. గత పాలకులు భూసేకరణ కోసం ఖర్చు చేసిన నిధుల కంటే ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టుల భూసేకరణ కోసం అధిక నిధులు ఖర్చు చేశామని మంత్రి తెలిపారు. ప్రతిపక్షాలు చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో తగిన సమాధానం చెబుతారని అన్నారు. తెలంగాణకు కృష్ణా, గోదావరి నదీ జలాల్లో రావాల్సిన వాటాను కాంగ్రెస్ ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ తాకట్టు పెట్టబోదని స్పష్టం చేశారు. జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ గత 45 రోజుల వ్యవధిలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ. 40 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయడంతో పాటు ఎప్పటి కప్పుడు ప్రారంభించి ప్రజలకు అందుబాటు లోకి తీసుకువస్తున్నామని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరుగుతుండటం సంతోషంగా ఉందన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ఎదురవుతున్న ఎల్-3 నుంచి ఎల్-1 సమస్యలను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం త్వరలోనే పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఆర్ ఎస్ఇ జి. వెంకట్ రెడ్డి, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ఏదులాపురం మున్సిపల్ చైర్ పర్సన్ పోకబత్తిని అనిత, మునిసిపల్ కమిషనర్ ఏ. శ్రీనివాస రెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు రూ. 5 లక్షల 'ఇందిరమ్మ జీవిత బీమా' రక్షణ కవచం...

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శా

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

అవకాడో, దానిమ్మ.. ఇలా పండించవచ్చు!





ద్రాక్ష, డ్రాగన్ ఫ్రూట్ లేదా తీగజాతి పంటలను ఆకారంలో ఉండే ఇనుప ట్రెల్లిస్ పద్ధతిలో సాగు చెయ్యటం తెలిసిందే. అయితే, ప్రటెల్లి ఫ్రూట్స్ రైతు ఉత్పత్తిదారుల కంపెనీ (ఎఫ్‌పీసీ) దానిమ్మ, అవకాడో వంటి పొద పంటలను సైతం వినూత్నంగా ఈ పద్ధతిలోనే సాగు చేస్తోంది. మహారాష్ట్ర రాష్ట్రం నాసిక్ సమీపంలో పింపాల్‌గోన్ బసంత్ వద్ద ప్రటెల్లి ఫ్రూట్స్ వ్యవసాయ క్షేత్రం ఉంది. అనంత్ బి మోర్ దీనికి చైర్మన్‌గా ఉన్నారు. భారతీయ ఉద్యాన తోటల సాగు రంగంలో ఇదొక విప్లవాత్మక మార్పుగా చెప్పుకోవచ్చు. డ్యూక్ 7 వేరు మూలంపై గ్రాఫ్ట్ చేసిన మలుమ అవకాడో చెట్లను, భగువ రకం దానిమ్మ చెట్లను ట్రెల్లిస్ పద్ధతిలో సాగు చేస్తున్నారు. ప్రెసిషన్ ఫార్మింగ్‌లో భాగంగా ట్రెల్లిస్ పద్ధతిలో ద్రాక్షతో పాటు దానిమ్మ, అవకాడో తోటలను పెంచుతున్నారు. మొక్కలు నాటేటప్పుడే శాస్త్రీయ పద్ధతిలో నేలను సిద్ధం చేస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ, ఆధునిక నీటి యాజమాన్య పద్ధతిని అనుసరిస్తున్నారు. కొమ్మలను ట్రెల్లిస్‌కు అనుగుణంగా ప్రూనింగ్ చేస్తూ పెంచుతున్నారు. కొమ్మలన్నిటికీ సూర్యరశ్మి, గాలి తగలడానికి, కాయ కోతకు, పిచికారీ చేసే ద్రావణాలు/ పురుగుమందులు చెట్టు మొత్తానికీ అందించడానికి, సమర్థవంతంగా చీడపీడలను నియంత్రించ డానికి.. ఇలా ఈ పద్ధతి ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని చెబుతున్నారు. కాయలన్నిటికీ ఎండ తగిలేలా చూడటం ద్వారా మచ్చలు లేని, నిగారింపుతో కూడిన నాణ్యమైన కాయలను పండిస్తోంది ప్రటెల్లి ఫ్రూట్స్ ఎఫ్‌పీసీ. సమస్యాత్మక వాతావరణ పరిస్థితుల్లో, భారీ వర్షాల తర్వాత కూడా ఆరోగ్యదాయకమైన దానిమ్మ పండ్ల దిగుబడి తీస్తుండటం విశేషం. ఎఫ్‌పీసీ సభ్యులైన రైతులకు అధిక దిగుబడులు సాధించడానికి లాభదాయకమైన, మెరుగైన సాగు పద్ధతులపై ఈ ఎఫ్‌పీసీ శిక్షణ ఇస్తోంది.

25-26 తేదీల్లో బయోచార్‌పై జాతీయ సదస్సు

భూసారం పెంపుదలతో పాటు పర్యావరణ కాలుష్యాన్ని గణనీయంగా తగించటంలో ప్రత్యేక పద్ధతుల్లో తయారు చేసే కట్టె బొగ్గు (బయోచార్) ప్రాధాన్యాన్ని సంతరించుకుంటున్నది. అంతర్జాతీయంగా కార్బన్ క్రెడిట్స్ పొందే అవకాశం ఉండటంతో రైతులతో పాటు అనేక మంది వ్యక్తులు, వాణిజ్య సంస్థలు బయోచార్ ఉత్పత్తి రంగంలోకి ప్రవేశిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 25,26 తేదీల్లో 'ప్రోగ్రెస్సివ్ బయోచార్ సొసైటీ, హైదరాబాద్' ఆధ్వర్యంలో హైదరాబాద్ యూసఫ్‌గూడలోని ఎన్ఐ-ఎంఎస్ఎంఈ (నిమ్స్‌మే) ఆడిటోరియంలో జాతీయ సదస్సుజరగనుంది.ముందుగారిజిస్ట్రేషన్‌చేసుకోవాలి.ఇతర వివరాలకు.. సొసైటీఅకడమిక్స్ డైరెక్టర్ డా.ఎం.ఎ. ఆరిఫ్ ఖాన్ - 97018 76662.

కొత్త రూల్.. ఎలక్ట్రిక్ వాహనాలకు సౌండ్ తప్పనిసరి!



రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకుని.. 2027 అక్టోబర్ 1 నుంచి అన్ని ఎలక్ట్రిక్ కార్లు, బస్సులు, ట్రక్కులకు అకౌస్టిక్ వెహికల్ అలర్ట్ సిస్టమ్ ను తప్పనిసరి చేయాలని రోడ్డు రవాణా - రహదారుల మంత్రిత్వ శాఖ ప్రతిపాదించింది. అక్టోబర్ 2026 తర్వాత.. తయారయ్యే అన్ని కొత్త ఎలక్ట్రిక్ వాహనాలు తప్పనిసరిగా ఈవీఏవీఎస్ కలిగి ఉండాలని మంత్రిత్వ శాఖ ఒక ముసాయిదా నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ సిస్టం వల్ల ఎలక్ట్రిక్ కారు కూడా సౌండ్ చేస్తుంది. ఈ సౌండ్ వల్ల కారును ఎవరైనా సులభంగా గుర్తించవచ్చు. అమెరికా, జపాన్, కొన్ని యూరోపియన్ యూనియన్ దేశాలు ఇప్పటికే హైబ్రిడ్ వాహనాలలో AVAS వాడకాన్ని తప్పనిసరి చేశాయి. ఇది రోడ్డు ప్రమాదాలను తగ్గించడంలో సహాయపడుతోంది. దీనిని దృష్టిలో ఉంచుకుని రోడ్డు రవాణా - రహదారుల మంత్రిత్వ శాఖ ఇండియాలో కూడా ఈ విధానం అమలు చేయాలని సంకల్పించింది. నిజానికి ఎలక్ట్రిక్ కార్లు.. ఫ్యూయెల్ కార్ల మాదిరిగా సౌండ్ చేయవు.



దీనివల్ల ముందు వెళ్తున్న కారుకు లేదా వ్యక్తులకు వెనుక ఒక కారు వస్తుందనే విషయం తెలియకుండా పోతుంది. ఇలాంటి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకునే ఎలక్ట్రిక్ కార్లలో అకౌస్టిక్ వెహికల్ అలర్ట్ సిస్టమ్ ఉండాలని మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

పోషకాల రాగి... మధుమేహ వ్యాధిగ్రస్తులకు దివ్యౌషధం

రాగి సంగటి, జావపై మక్కువ చూపుతున్న ప్రజలు
మార్కెట్‌లో పదార్థాలకు డిమాండ్
ఆశాజనకంగా ధరలు
పెరిగిన పంట సాగు
మధుమేహ వ్యాధిగ్రస్తులకు దివ్యౌషదం



ప్రధాన ఆహార పంటల్లో రాగి పంట ఒకటి. చిరుధాన్యం పంటగా రాగి పండిస్తారు. ఖరీఫ్, రబీ సీజన్లతో పాటు వేసవిలో కూడా రాగి సాగు అధికంగా చేస్తారు. రాగిలో క్యాల్షియం అధికంగా ఉండడం, కొవ్వుపదార్థాలు తక్కువగా ఉండడం, పీచుపదార్థం కావడం, వరి, గోధుమల కంటే పోషకాల శాతం ఎక్కువ ఉన్న మంచి పౌష్టికాహారం కావడంతో ఇటీవల కాలంలో రాగి వినియోగం పెరిగింది. దీంతో రాగి సాగు విస్తీర్ణం ప్రస్తుతం పెరిగింది. ప్రభుత్వాలు కూడా రాగి పంటకు మద్దతు ధర కల్పించడంతో రైతులు లాభాలు పొందుతున్నారు.

బంగారుపాళెం: నియోజకవర్గంలో రైతులు చిరుధాన్యాల పంటల సాగుపై దృష్టి సారించారు. ముఖ్యంగా రాగి పంట సాగుపై ఆసక్తి చూపుతున్నారు. నీటి తడులకు అవకాశం ఉన్న రైతులు రాగి పంటతో పాటు వేరుశనగ సాగు చేస్తున్నారు. ప్రస్తుతం రాగులకు మంచి గిరాకీ ఉంది. గతంలో గ్రామాల్లో రాగి, జొన్న, సజ్జ, కొర్ర, సామ, అరికె పంటలు సాగు చేసేవారు. క్రమంగా ఆయా పంటల సాగు తగ్గుతూ వచ్చింది. ప్రస్తుతం కొన్ని గ్రామాల్లో రాగి, కొర్ర పంట సాగు చేస్తున్నారు. గ్రామాల్లో మధ్యాహ్న రాగి సంగటి వాడుతున్నారు. హోటళ్లలో కూడా రాగిసంగటి అందుబాటులో ఉంటోంది. షుగర్ వ్యాధిగ్రస్తులు ఎక్కువగా రాగి సంగటి తినడానికి ఇష్టపడుతున్నారు. దీంతో రాగి వ్యాధ్యాన్యానికి డిమాండ్ పెరిగింది. వరి కోసిన తరువాత రాగిపంట సాగు చేస్తున్నారు. రాగులు కిలో రూ.30 నుంచి రూ.40 వరకు ధర పలుకుతోంది. దీంతో రాగి పంట సాగుతో మంచి లాభాలు రాబడుతున్నారు.

అధిక దిగుబడినిచ్చే రకాలు..

రాగి పంటలో అధిక దిగుబడినిచ్చే రకాల్లో మేలైన రకం మారుతిరకం. ఈ రకం పంట 85 రోజుల నుంచి 90 రోజుల్లో దిగుబడి వస్తుంది. తెగుళ్లను తట్టుకుని 10 క్వింటాళ్ల వరకు దిగుబడి ఇస్తుంది. అన్ని ప్రాంతాల్లో సాగు చేసేందుకు వీలుగా ఉంటుంది. మిగతా రకాలైన వేగావతి, సువర్ణముఖి, వకుళ, భారతి, హిమ, శ్రీచైతన్య రకాలు కూడా అధిక దిగుబడినిస్తాయి.

బంగారుపాళెంలో సాగు చేసిన రాగి పంట

విత్తనశుద్ధి ఇలా..

రాగి పంట సాగు చేసే సమయంలో విత్తనశుద్ధి అవసరం. కిలో విత్తనానికి 2 గ్రాముల కార్బండిజం అనే మందు కలిపి విత్తనశుద్ధి చేయడం ద్వారా పంటకు తెగుళ్లు సోకకుండా ఉంటాయి. నారు నాటే పద్ధతిలో అయితే ఒక ఎకరానికి నారు కావాలంటే 2 కేజీల విత్తనాన్ని 5 సెంట్ల భూమిలో నారుమడిలో పోయాలి. 21 రోజుల తరువాత నారు నాటాలి. పొలం దున్నిన తరువాత ఆఖరి దుక్కిలో మూడు నుంచి నాలుగు టన్నుల పశువుల ఎరువులు వాడాలి. ఖరీఫ్‌లో వర్షాధారంగా పండించే రాగి పంటకు 24 కిలోల నత్రజని, 12 కిలోల భాస్వరం, 8 కిలోల పొటాషియం వేయాలి. అగ్గి తెగుళ్ల నివారణకు ట్రై సైక్లోజెల్ 6 గ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. వెర్రి తెగులు నివారణకు 2 గ్రాముల మెటలాక్సిల్‌ను లీటరు నీటిలో కలిపి స్ప్రే చేస్తే సరిపోతుంది. కాండం తొలిచే పురుగు నివారణకు కొరాజిన్ 3 మిల్లీలీటరును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి. ఈవిధంగా పంట సస్యరక్షణ చేస్తే పంట అధిక దిగుబడి వస్తుందని వ్యవసాయ అధికారులు వెల్లడిస్తున్నారు.



రాగితో ఆరోగ్యం..

రాగి ఆహారంగా తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చు. రాగులతో చేసే సంగటి, రాగి జావ, రొట్టె తీసుకోవడం ఎంతో మంచిది. రాగులు 100 గ్రాములు తీసుకుంటే, అందులో 344 మిల్లీ గ్రాముల క్యాల్షియం, 328 క్యాలరీలు, 3,6 గ్రాముల పీచు పదార్థాలు, 7.3 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. అందుకే పూర్వం ఎక్కువగా రాగులతో చేసిన పదార్థాలే తినేవారు. రాగి జావ తాగితే రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు అదుపులో ఉంటాయి. రాగులు వాడకంతో బరువు తగ్గుతారు.

మిరాకిల్ మునగ: కరువును తట్టుకుంటుంది..లాభాల సిరి!

అధిక సాంద్రత పద్ధతిలో విత్తనోత్పత్తి చేసిరైతులకు ఇస్తున్నరాస్ కేవీకే

నీరు నిలవని ఇసుక గల ఒండ్రు నేలల్లో మునగ మంచి దిగుబడినిస్తుంది

కరువు వంటి ప్రతికూల వాతావరణాన్ని తట్టుకోవటానికి మునగ సాగు దోహద పడుతుంది. మెట్ట ప్రాంతాల్లో పండించుకోవచ్చు. మునగ కాయలతో పాటు ఆకుల పొడి, గింజల ద్వారా అదనపు ఆదాయం సమకూర్చుకోవచ్చు. గొప్ప రోగ నిరోధక, ఔషధ లక్షణాల కారణంగా మునగ ఉత్పత్తులకు ఔషధ పరిశ్రమలో అధిక డిమాండ్ ఉంది. మునగ ఆకును పొడి రూపంలో లేదా గుళికలు లేదా మాత్రలుగా విక్రయిస్తారు. దీని గింజల నుండి తీసిన నూనెలను ఆహార పదార్థాలు, సౌందర్య సాధనాల తయారీకి, వివిధ యంత్ర నూనెల తయారీకి ఉపయోగిస్తారు. 3 సంవత్సరాలలోపు ఆయిల్?మ్ తోటల్లో అంతర పంటగా కూడా మునగను సాగు చేసుకోవచ్చు. తిరుపతి జిల్లాలోని రాస్ కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి, సీనియర్ శాస్త్రవేత్త డా. ఎస్. శ్రీనివాసులు మునగ సాగుపై అందించిన వివరాలు...

మునగ (మోరింగ ఒలిఫెరా-) కరువును తట్టుకునే చెట్టు. మునగ కాయలు, ఆకులు, పువ్వులకు అధిక పోషక విలువలకు నిలయం . మునగ ఆకులు, గింజలు లేదా పండ్లు, పువ్వులు, వేర్లలో విటమిన్లు ఎ, సి, కాల్షియంతో పాటు మానవ ఆరోగ్యానికి ముఖ్యమైన అన్ని ఇతర ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. మునగ ఆకుల్లో నారింజలో లభించే విటమిన్ సి కంటే 7 రెట్లు ఎక్కువ,పాలలో లభించే కాల్షియం కంటే 4 రెట్లు, అరటి పండ్లలో లభించే ?టాషియం కంటే 3 రెట్లుపాలలో లభించే ప్రోటీన్ కంటే 2 రెట్లు ఎక్కువ.

నీరు నిలవని నేలలు అనుకూలం

మునగ వేడి, ఉష్ణ మండల, సమశీతోష్ణ మండల ?ంతాల్లో బాగా పెరుగుతుంది. 25-30 డిగ్రీల ఉష్ణోగ్రత మునగ పూత రావడానికి అనుకూలం. వేడి, ?డి వాతావరణం దీనికి బాగా సరి?ోతుంది. ఈ పంట వివిధ రకాల నేలలకు అనుగుణంగా ఉంటుంది. కానీ 6.5-8.0 పీహెచ్ కలిగిన, బాగా ఇసుక గల ఒండ్రు నేలల్లో మంచి పంటనిస్తుంది. నీరు నిలవని తేలికపాటి ఇసుక లేదా లోతైన ఒండ్రు నేలలు అనుకూలం. నీరు బాగా ఇంకే నేలలు అనుకూలం. నేలను చాలాసార్లు బాగా దున్నాలి. వార్షిక రకాలకు 45"45"45 సెం.మీ. కొలతలు గల గుంతలు తవ్వాలి. ప్రతి గుంతకు 10 కిలోల కంపోస్ట్ లేదా పశువుల ఎరువు వేసి, నాటడానికి ముందు పై మట్టితో కలిపి నింపుకోవాలి. హెక్టారు భూమికి దాదాపు 1200-1500 మొక్కలను పెంచవచ్చు. వర్షాకాలంలో మొక్కలు నాటాలి. విత్తడానికి ఇది సరైన సమయం. మన దేశంలో అనేక మునగ రకాలు ఉన్నాయి. చాలా రకాలు కాయల ఉత్పత్తికి అనుకూలంగా ఉంటాయి, కొన్ని కొన్ని మాత్రమే మంచి ఆకు ఉత్పత్తిని ఇస్తాయి. అధిక దిగుబడినిచ్చే వార్షిక రకాలు వాణిజ్య సాగు ఎంపిక అనుకూలం. మునగ మొక్కలను విత్తనాలు లేదా కాండపు కత్తిరింపుల ద్వారా ప్రవర్ధనం చేయవచ్చు. ఏక వార్షిక రకాలను విత్తన ప్రవర్ధనం చేయటం వలన బలమైన వేర్ల వ్యవస్థ అభివృద్ధి చెంది, మొక్కలు కరువును బాగా తట్టుకుంటాయి. అధిక దిగుబడినిచ్చే రకాలను ఎంపిక చేసుకోవాలి. నాణ్యమైన విత్తనం కోసం విశ్వసనీయ నర్సరీలను (లేదా) వ్యవసాయ పరిశోధనా కేంద్రాలను సంప్రదించాలి. రాస్ - కేవీకే 2013-14 నుంచి అరెకరంలో అధిక సాంద్రత పద్ధతిలో సాగు చేస్తున్న మునగ తోటలో విత్తనోత్పత్తి చేస్తోంది. రైతులకు మునగ విత్తనాలు, నారును అందిస్తోంది.



రకాన్ని బట్టి నాటే దూరం

జూలై-అక్టోబర్ మధ్య నాటవచ్చు. పూత సమయంలో వర్షాలు లేకుండా విత్తే సమయం నిర్ణయించుకోవాలి. హెక్టారుకు సుమారు 500-625 గ్రా. విత్తనాలు అవసరం. విత్తనాలను 2.5-3 సెం.మీ. లోతులో విత్తవచ్చు. మొక్కలు బాగా నిలదొక్కుకోవడం కోసం, నాటడానికి ముందు 35-40 రోజులు పాలీబ్యాగ్‌లలో 70-90 సెం.మీ. ఎత్తుకు పెంచి తర్వాత ప్రధాన పొలంలో నాటుకోవాలి. సాగుదారులు ఎకరానికి 1000-1250 విత్తనాలను ఒక గుంతలో 2 విత్తనాల చొప్పున ఉపయోగించవచ్చు. రకం, సాగు పద్ధతిని బట్టి నాటే దూరం మారుతూ ఉంటుంది. ఏక వార్షిక రకాల మొక్కలను 2.5"2.5 మీ. దూరంలో నాటవచ్చు. పి.కె.ఎం-1 వంటి రకం 1.5"1.0 మీ. దూరంతో అధిక సాంద్రత పద్ధతిలో నాటవచ్చు. బహువార్షిక రకాల మొక్కలను 6"6 మీటర్ల దూరంలో నాటుకోవాలి.

రెండు నెలలు విధిగా నీరు

ముఖ్యంగా పొడి పరిస్థితులలో మొదటి రెండు నెలలు క్రమం తప్పకుండా నీరు పెట్టాలి. మునగ చెట్లు కరువును తట్టుకుంటాయి, కానీ, పొడి కాలంలో ప్రతి 10-15 రోజులకు నీరు పెట్టడం వల్ల ప్రయోజనం ఉంటుంది. బిందు సేద్యం దిగుబడిని గణనీయంగా పెంచుతుంది. పూత రాలిపోకుండా ఉండాలంటే ఫిబ్రవరి-మార్చి నెలల్లో నీటిని తగ్గించాలి. కానీ, నీటి ఎద్దడిని నివారించడానికి తగినంత తేమను వుండేలా చూడాలి.

కొమ్మ చివర్లను తుంచాలి

మునగ మొక్కలు 75 సెం.మీ. ఎత్తు ఉన్నప్పుడు పెరుగుతున్న చివర్లను తుంచి వేయాలి. తద్వారా పక్క కొమ్మలు పెరుగుతాయి. ఆ పక్క కొమ్మలు 40%-%60 సెం.మీ పొదవుకు చేరుకున్నప్పుడు, వాటి పైభాగాన్ని తుంచి వేయాలి. ఇలా చేయడం వల్ల మొక్కలు ఎక్కువ కొమ్మలతో గుబురుగా పెరుగుతాయి. ఎక్కువ కాయలతో దిగుబడి పెరుగుతుంది. బహువార్షిక రకాల్లో ప్రతి పంట తర్వాత కొమ్మలను కత్తిరించడం వలన కొత్త కొమ్మలు వచ్చి దిగుబడి పెరుగుతుంది. ఏక వార్షిక రకాల మొదటి పంట తర్వాత, కొత్త పంటను ప్రోత్సహించడానికి చెట్లను నేల నుండి ఒక మీటరు వరకు కత్తిరించాలి. ముఖ్యంగా మొక్కలు పెరిగే ?రంభ దశల్లో క్రమం తప్పకుండా కలుపు తీయటం చాలా అవసరం. మొక్కలు పూర్తి స్థాయిలో పెరిగి దిగుబడినిచ్చే వరకు, తక్కువ కాలవ్యవధి గల కూరగాయలతో అంతర పంటలు వేయడం ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ పద్ధతి కలుపు మొక్కల నియంత్రణలో కూడా సహాయపడుతుంది.

సస్యరక్షణ

కాయ తొలిచే పురుగు లేత కాయలపై గుడ్లు పెట్టి కుళ్ళిపోయేలా చేస్తుంది. కాయలను తొలచి లోపలి గుజ్జును తినేస్తుంది. గొంగళి పురుగుల వల్ల పూత, మొగ్గలు ముందుగానే రాలిపోతాయి. సోకిన మొగ్గలను సేకరించి నాశనం చేయాలి. గొంగళి పురుగు లార్వా ఆకులను గుంపుగా తిని ఆకులు రాల్చుతాయి. బెరడు తొలచే పురుగు కాండం బెరడును తొలచి మొక్కను బలహీనపరుస్తుంది. ఆకు తినే పురుగు లార్వా మొక్కల ఆకులను తిని వాటి పెరుగుదలకు హాని కలిగిస్తుంది. తామర పురుగుల వల్ల కాయల మీద మచ్చలు ఏర్పడి నాణ్యత తగ్గుతుంది. వేరు, కాండం కుళ్లు వర్షాకాలంలో మురుగు నీరు ?ోయే సౌకర్యం లేని నేలలో ఎక్కువగా ఆశిస్తుంది. వీటి నిర్వహణకు శాస్త్రవేత్తల సూచనల ప్రకారం పురుగుమందులను వాడాలి.

రకం, నిర్వహణను బట్టి దిగుబడి

సాధారణంగా మొక్కలు నాటిన 6-8 నెలల్లో మొదటి పంటను పొందవచ్చు. మొక్కలకు బదులు నేరుగా విత్తనాలు వేసుకుంటే తొలి పంటకు ఒక సంవత్సరం పడుతుంది. సంవత్సరానికి రెండుసార్లు రెండు పంటలు (జూలై-సెప్టెంబర్) మరియు (మార్చి-ఏప్రిల్) వస్తాయి ప్రారంభంలో మొదటి రెండు సంవత్సరాలలో, మొక్కలు 250-300 కాయలను దిగుబడినివ్వ గలవు. తర్వాత సంవత్సరాలలో 500 వరకు పెరుగుతుంది. సంవత్సరానికి హెక్టారుకు 31 టన్నుల కాయలను ఉత్పత్తి చేయవచ్చు. అనేక హైబ్రిడ్ జాతులు సంవత్సరానికి ఒక మొక్కకు 800-1000 కాయల దిగుబడిని అందించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. రకం, నిర్వహణ ఆధారంగా దిగుబడి గణనీయంగా మారుతుంది. వార్షిక రకాలు హెక్టారుకు 50-55 టన్నులను ఉత్పత్తి చేయగలవు.



RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com

'బంగ్లా'లో అడుగుపెట్టే రోజుపై షేక్ హసీనా కీలక ప్రకటన!



న్యూఢిల్లీ: బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా స్వదేశానికి తిరిగొచ్చే తేదీని ప్రకటించారు. డిసెంబర్ 16న బంగ్లాదేశ్‌కు వెళ్లాలని ఆమె నిర్ణయించుకున్నట్లు ఆమె అధికార ప్రతినిధి సయ్యద్ మొజమ్మెల్ అలీ వెల్లడించారు. 1971 విముక్తి పోరాటంలో విజయం సాధించిన సందర్భంగా బంగ్లాదేశ్ జరుపుకొనే విజయ్ దివస్ రోజునే ఆమె తిరిగిరావాలని నిర్ణయించుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. హసీనా తిరుగు ప్రయాణానికి అవసరమైన పత్రాలను అందించాలని, ఢిల్లీ నుంచి ఢాకా వెళ్లేందుకు బంగ్లాదేశ్ ప్రభుత్వ విమానయాన సంస్థ బిమాన్ బంగ్లాదేశ్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని ఏర్పాటు చేయాలని ఆమె కోరారు. 2024 ఆగస్టు 5న బంగ్లాదేశ్ విమానంలోనే తనను భారత్‌కు తీసుకొచ్చినందున.. తిరిగి వెళ్లేందుకు కూడా ఆ దేశ ప్రభుత్వమే విమాన ప్రయాణ ఏర్పాట్లు చేయాలని హసీనా ప్రతినిధి పేర్కొన్నారు. రాజ్యాంగానికి విరుద్ధంగా హసీనాను దేశం నుంచి బయటకు పంపించారని మొజమ్మెల్ అలీ ఆరోపించారు. అందువల్ల డిసెంబర్ 16న ఆమె తిరుగు ప్రయాణానికి ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపైనే ఉందన్నారు. అయితే హసీనా తిరిగొస్తే అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని బంగ్లాదేశ్ మంత్రి ఒకరు ఆదివారం ప్రకటించారు. ఆమెను తిరిగి తీసుకొచ్చేందుకు భారత్‌తో ఎలాంటి అధికారిక చర్చలు జరగలేదని కూడా స్పష్టం చేశారు. బంగ్లాదేశ్ ప్రభుత్వం ఈ వ్యవహారంపై అధికారికంగా స్పందించలేదు. హసీనా ప్రకటించిన తేదీ సమీపిస్తుండటంతో ఆ దేశంలో రాజకీయ, న్యాయపరమైన పరిణామాలు ఎలా ఉంటాయన్నది ఆసక్తికరంగా మారింది.ం

స్కూల్ బస్సును ఢీకొన్న లారీ.. నలుగురు చిన్నారులు మృతి!



కన్నౌజ్: ఉత్తరప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. లక్నో-ఆగ్రా ఎక్స్‌ప్రెస్‌వేపై రోడ్డు పక్కన నిలిపి ఉంచిన స్కూల్ బస్సును వేగంగా వచ్చిన ట్రక్కు వెనుక నుంచి బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో నలుగురు విద్యార్థులు మృతి చెందగా, మరో 32 మంది గాయపడ్డారు. క్షతగాత్రుల్లో 24 మంది విద్యార్థులు, ఎనిమిది మంది పాఠశాల సిబ్బంది ఉన్నారు. మంగళవారం ఉదయం 6 గంటల సమయంలో కన్నౌజ్ జిల్లాలోని థాథియా ప్రాంతం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఉత్తరప్రదేశ్‌లోని కౌశాంబి ప్రాంతానికి చెందిన ఓరియంటల్ పబ్లిక్ స్కూల్ బస్సు సుమారు 50 మందితో ఆగ్రాలోని తాజ్‌మహల్ సందర్శన ముగించుకుని తిరిగి వస్తోంది. మార్గమధ్యలో విద్యార్థులు టాయిలెట్‌కు వెళ్లేందుకు బస్సును ఎక్స్‌ప్రెస్‌వే పక్కన నిలిపారు. అదే సమయంలో వేగంగా వచ్చిన ట్రక్కు ఈ బస్సును వెనుక నుంచి ఢీకొంది. ఈ ఘటనలో బస్సు వెనుక భాగం తీవ్రంగా దెబ్బతింది. ప్రమాదాన్ని గమనించిన పోలీసులు, ఉత్తరప్రదేశ్ ఎక్స్‌ప్రెస్‌వేస్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ సిబ్బంది, అటుగా వెళ్తున్న వాహనదారులు వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. దెబ్బతిన్న బస్సులో చిక్కుకున్న చిన్నారులను బయటకు తీసి, అంబులెన్స్‌లలో సమీపంలోని మెడికల్ కాలేజీకి తరలించారు. అయితే అప్పటికే నలుగురు విద్యార్థులు మృతి చెందినట్లు వైద్యులు ప్రకటించారు. మృతులను ఆర్యన్ చౌరాసియా (14), రజియుల్లా (16), అర్మాన్ (17), జైద్ మీర్జా (17)గా పోలీసులు గుర్తించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పాఠశాల మేనేజర్ సల్మాన్‌తో పాటు ఓ విద్యార్థిని మెరుగైన చికిత్స కోసం కాన్పూర్‌కు తరలించారు. మిగిలిన క్షతగాత్రులకు మెడికల్ కాలేజీలో చికిత్స అందిస్తున్నారు. ప్రమాద సమాచారం అందుకున్న జిల్లా కలెక్టర్ ఆశుతోష్ మోహన్ అగ్నిహోత్రి, ఎస్పీ వినోద్ కుమార్ ఆసుపత్రికి చేరుకుని బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడిన విద్యార్థులను మరో బస్సులో వారి ఇళ్లకు పంపించే ఏర్పాట్లు చేశారు.

సీట్ల పంచాయితీ.. కాంగ్రెస్‌కు 26 స్థానాలే?



లక్నో: ఉత్తరప్రదేశ్‌లో 2027 అసెంబ్లీ ఎన్నికలకు ముందే సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ), కాంగ్రెస్ మధ్య సీట్ల పంపకాలపై చర్చలు ఊపందుకున్నాయి. పొత్తులో భాగంగా కాంగ్రెస్‌కు 26 అసెంబ్లీ స్థానాలు కేటాయించే అవకాశం ఉందని ఎస్పీ వర్గాలు వెల్లడించాయి. అయితే ఈ ప్రతిపాదనను అధికారికంగా కాంగ్రెస్‌కు ఇంకా తెలియజేయలేదు. ఎస్పీ ప్రతిపాదించిన 26 స్థానాల్లో 2022 ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిన రాంపూర్ ఖాస్, ఫరెండా నియోజకవర్గాలతో పాటు రెండో స్థానంలో నిలిచిన మథుర, ఖైరాగఢ్, జగదీష్‌పూర్, కిద్వాయ్ నగర్ ఉన్నాయి. మిగిలిన 20 స్థానాల్లో బాగ్‌పట్, మోదీనగర్, హాపూర్, జేవర్, సియానా, ఖుర్జా, ఖైర్, ఇగ్లాస్, మంత్, ఆగ్రా నార్త్, ఫతేపూర్ సిక్రీ, బిల్గ్రామ్-మల్లావన్, గోవింద్ నగర్, నాన్పారా, గోరఖ్‌పూర్ అర్బన్, ఖజనీ, పడ్రౌనా, ఫాజిల్‌నగర్, పిండ్రా, వారణాసి కంటోన్మెంట్ ఉన్నాయి. చర్చలు ముందుకు సాగేకొద్దీ ఈ సంఖ్య పెరిగే అవకాశముందని సమాచారం. మరోవైపు కాంగ్రెస్ 120 స్థానాలతో కూడిన జాబితాను ఎస్పీకి అందించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఇందులో 55 స్థానాలను ఏ కేటగిరీగా, గతంలో మంచి ఫలితాలు సాధించిన స్థానాలను బీ కేటగిరీగా, గెలిచే అవకాశాలున్న స్థానాలను సీ కేటగిరీగా విభజించింది. అంతకుముందు 181 స్థానాలతో కూడిన జాబితాను కాంగ్రెస్ సిద్ధం చేసినట్లు వార్తలు వచ్చాయి. కాంగ్రెస్‌కు 26 స్థానాలు ఇచ్చినట్లు ఎస్పీ రాజ్యసభ సభ్యుడు రామ్ గోపాల్ యాదవ్ వెల్లడించారు. నవంబర్ 23న ఇరు పార్టీల నేతల మధ్య సుమారు 20 నిమిషాల పాటు తొలి సమావేశం జరిగింది. మళ్లీ చర్చలు జరగనున్నాయి. కాంగ్రెస్ ఎక్కువ స్థానాలను ఆశిస్తున్నప్పటికీ, 60 నుంచి 70 స్థానాలతో సరిపెట్టుకోవాలని పలువురు ఎస్పీ నేతలు సూచించినట్లు సమాచారం. వచ్చే ఏడాది ఫిబ్రవరి లేదా మార్చిలో ఉత్తరప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు జరిగే అవకాశముంది. ఈ నేపథ్యంలో సీట్ల పంపకాలపై ఇరు పార్టీల మధ్య కుదిరే ఒప్పందం ఆసక్తి రేపుతోంది.

పంజాబ్‌లో మళ్లీ బీజేపీ-అకాలీదళ్ పొత్తు



ఢిల్లీ : పంజాబ్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న పేపథ్యంలో మళ్లీ బీజేపీ-అకాలీదళ్ పొత్తుకు సిద్ధమయ్యాయి. దీనికి సంబంధించిన వివరాలను అధికారికంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షులు నితిన్ నబిన్, అకాలీదళ్ చీఫ్ సుఖ్ బీర్ సింగ్ బాదల్ ప్రకటించనున్నారు. పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ, శిరోమణి అకాలీదళ్ తిరిగి కూటమిగా ఏర్పడనున్నాయి. రైతు చట్టాలపై విభేదాలతో ఆరేళ్ల క్రితం 24 ఏళ్ల భాగస్వామ్యాన్ని ఇరు పార్టీలు వదులుకున్నాయి. అయితే తాజా పొత్తులో భాగంగా సీట్ల పంపకం ఖరారుపై సీనియర్ నాయకులతో సమావేశం జరగనున్నది. ఆప్, కాంగ్రెస్‌కు ఈ కూటమి గట్టిపోటీ ఇవ్వనున్నదని భావిస్తున్నారు. అకాలీదళ్‌ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకురావాలనే అంశంపై చర్చలు జరుగుతున్నాయి. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఎస్ఏడీకి కేవలం 3 సీట్లు (ప్రస్తుతం 2), బీజేపీకి 2 సీట్లు మాత్రమే దక్కాయి. 92 సీట్లు గెలుచుకుని ఆప్ అధికారంలోకి వచ్చింది. గతంలో బీజేపీ 23, ఎస్ఏడీ 94 సీట్లలో పోటీ పడ్డాయి. ఇప్పుడు బీజేపీ రెట్టింపు సీట్లు కోరుతున్నదని సమాచారం. ఎస్ఏడీ 70-75 సీట్లలో పోటీ చేసే అవకాశం ఉంది. సీఎం అభ్యర్థి ప్రకటనపైనా విభేదాలు తలెత్తే అవకాశం ఉందని విశ్లేషకులు అంటున్నారు. ఈ విషయంలో ఎస్ఏడీ తమ నాయకుడినే ముందుకు తీసుకురావాలని పట్టుబడుతోందని సమాచారం.

నేపాల్ స్నేహగీతం



అధికారంలోకొచ్చిన ఎనిమిది నెలల తర్వాత, తన తొలి విదేశీ పర్యటనకు మన దేశాన్ని ఎంచుకుని నేపాల్ ప్రధాని బాలేంద్ర షా ఆదివారం ఢిల్లీ వచ్చారు. రెండు రోజుల పర్యటన ముగింపులో సోమవారం ఆయన ప్రధాని నరేంద్ర మోదీతో ద్వైపాక్షిక చర్చలు జరిపారు. రెండు దేశాలమధ్యా పలు ఒప్పందాలు కుదిరాయి. ఇరు దేశాల సంబంధాలూ హిమాలయాలంత పటిష్టమైనవని బాలేంద్ర ఈ సందర్భంగా అనడం ఆయన మారిన వైఖరికి అద్దంపడుతుంది. తమ పాలకులు భారత్‌కు బానిసల్లా పడివుంటున్నారని అనడం నేపాల్ విపక్ష నేతలకు అలవాటుగా మారింది. బాలేంద్ర షా కూడా ఆ తానులో ముక్కే. ఇలాంటి బాపతు ప్రసంగాలతోనే ఆయన ఎన్నికల ప్రచారం సాగింది. ఒక దశలో భారత్‌తో ఉన్న సరిహద్దు సమస్యల పరిష్కారానికి బ్రిటన్, చైనాల తోడ్పాటుకోరే స్థాయికి ఆయన వెళ్లారు. మొన్న మార్చిలో జరిగిన పార్లమెంటు ఎన్నికల ముందు రాష్ట్రీ స్వతంత్ర పార్టీ (ఆర్ఎస్పీ)లో చేరారు. అధికారంలోకొస్తూనే ఆంతరంగిక సమస్యలైన బంధుప్రీతి, అవినీతి పనిబట్టడం, ఆర్థిక వ్యవస్థ దిద్దుబాటు పూర్తయినాకే విదేశీ పర్యటన లకు వెళ్లాలని నిర్దేశించారు. మొన్న మే నెలలో మన విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ కఠ్మాండూ వెళ్లాల్సివుండగా, ఆయన్ను కలిసేందుకు బాలేంద్ర నిరాకరించారు. ఆఖరికి భారత్‌లో అమెరికా రాయబారిగా ఉంటూ అదనంగా దక్షిణ, మధ్య ఆసియా దేశాల దౌత్యవేత్తగా వ్యవహరిస్తున్న సెర్జియో గోర్‌కు సైతం ఇదే అనుభవం ఎదురైంది. ఈ పరిణామాలు తమనే ఇరకాటంలో పెడతాయని తెలుసుకోవటానికి ఆయనకు ఎంతో కాలం పట్టలేదు. ఆర్ఎస్పీ అధ్యక్షుడు రబి లామిఛానె, నేపాల్ విదేశాంగమంత్రి శిశిర్ ఖనాల్ దెబ్బతిన్న సంబంధాల్ని మరమ్మతు చేసే పనిలో భాగంగా ఆ మరుసటి నెలలో మన దేశం వచ్చారు. ఆర్థికంగా గడ్డుస్థితిలో ఉంటూ అలిగితే, అనవసర ఘర్షణలకు దిగితే చివరకు నష్టపోతామని తెలుసుకోవటానికి నేపాల్ పాలకులకు ఎంతోకాలం పట్టలేదు. అమెరికా అకారణంగా ఇరాన్‌తో మొదలెట్టిన యుద్ధం పర్యవసానంగా వంటగ్యాస్, ఎరువుల ధరలు ఆకాశాన్నంటడమేకాక... వాటి లభ్యత పడిపోవటంతో జనంలో అలజడులు మొదలయ్యాయి. భారత్‌తో జగడంవల్లే ఈ గడ్డు పరిస్థితులేర్పడ్డాయన్న విమర్శలు బయల్దేరాయి. ఆగస్టులో హఠాత్తుగా విరుచుకుపడిన వరదలు 7,500మంది ప్రాణాలు తీయగా, మరో 9,000మంది గాయపడ్డారు. ఆస్తినష్టం కూడా అపారంగానే ఉంది. ఆ వెంటనే మన దేశం హుటాహుటీన సహాయ సిబ్బందితోపాటు మందులు, ఆహారం, ఇతర వైద్యసామగ్రి పంపింది. ఆర్థిక సహాయం ప్రకటించింది. అధికార పీఠం ఎక్కాక బాలేంద్రకు క్రమేపీ అంతా బోధపడటం మొదలైంది. భారత్ తోడ్పాటులేనిదే అడుగు ముందుకేయటం అసాధ్యమని అర్థమైంది. ఎందుకంటే అత్యధిక నేపాల్ ఉత్పత్తుల గమ్యస్థానం మన దేశమే. అక్కడ ఉత్పత్తయ్యే సరుకులో 80 శాతం మనకే చేరుతుంది. అక్కడి విదేశీ పెట్టుబడుల్లో మూడోవంతు మనదే. ఏటా 1,200 మెగావాట్ల విద్యుత్ మన దేశం కొనుగోలు చేస్తుంది. పలు జలవిద్యుత్ ప్రాజెక్టుల అభివృద్ధిలో భారత్ కంపెనీలదే ప్రముఖపాత్ర. మన సైన్యంలో నేపాల్‌కు చెందిన గూర్ఖాలకు ప్రాముఖ్యత ఉంటుంది. విద్య, క్రీడలు, టూరిజం వగైరా రంగాల్లో మన దేశం చేయూత నిస్తోంది. ఆ దేశాన్ని సందర్శించే విదేశీయుల్లో మనవారి సంఖ్య అత్యధికం. నేపాల్‌లో భారత వ్యతిరేకతను పెంచి పోషించటానికి చైనా చేయగలిగిందంతా చేస్తోంది. దానికితోడు నేపాల్ విషయంలో మన వ్యవహార శైలి కూడా సక్రమంగా లేదు. నెహ్రూ కాలంనుంచీ ఇదే కొనసాగుతోంది. 1997లో అప్పటి ప్రధాని ఐకే గుజ్రాల్ నేపాల్ పర్యటన తర్వాత 2014లో మోదీ వచ్చేవరకూ మన నేతలెవరూ ఆ దేశాన్ని సందర్శించ లేదు. మరోపక్క నేపాల్‌తో ఉండే సమస్యలు చిన్నవేం కాదు. ఆ సరిహద్దుల మీదుగా వచ్చిపడే మాదకద్రవ్యాలు మనకు పెను సమస్య. అక్రమంగా డబ్బు తరలింపులు సరేసరి. ఇవిగాక భారత్‌లోని ఫలానా ప్రాంతాలు తమవేనంటూ నేపాల్ అడపా దడపా పేచీకి దిగుతోంది. మెరుగైన సంబంధాలుంటే కొంత ఆలస్యమైనా వీటిని చక్కదిద్దటం సులభం. నేపాల్ ప్రధాని తాజా పర్యటన అందుకు దోహదపడుతుందని ఆశించాలి.

చరిత్ర సృష్టించానికి రెడీ అవుతున్న పాకిస్థాన్ వ్యోమగామి



చైనా అంతరిక్ష కేంద్రానికి వెళ్లే అరుదైన అవకాశాన్ని పాకిస్థాన్‌కు చెందిన వ్యోమగామి దక్కించుకున్నారు. చైనా చేపట్టనున్న షెంఝౌ-24 అంతరిక్ష యాత్రలో ఆయన పాల్గొననున్నారు. ఈ యాత్ర విజయవంతమైతే చైనా మానవ సహిత అంతరిక్ష కార్యక్రమంలో భాగంగా ఆ దేశ అంతరిక్ష కేంద్రాన్ని సందర్శించిన తొలి విదేశీ వ్యోమగామిగా ఆయన చరిత్ర సృష్టించనున్నారు. చైనా మానవ సహిత అంతరిక్ష సంస్థ (జష్ణఅఱు మీఅఅవఽ నాఱుూఱవఅ-శాస్త్రవఅఎఎ) ఈ యాత్ర కోసం పాకిస్థాన్‌కు చెందిన ఒక వ్యోమగామిని ఎంపిక చేసినట్లు అల్‌జజీరా వెల్లడించింది. చైనా ప్రభుత్వ మీడియా కథనాలను ఉటంకిస్తూ ఈ విషయాన్ని పేర్కొంది. అయితే ఎంపికైన వ్యోమగామి పేరును, ఆయన అంతరిక్ష ప్రయాణానికి సంబంధించిన కచ్చితమైన తేదీని అధికారులు ఇంకా ప్రకటించలేదు. ఈ ఏడాది చివరిలోగా యాత్ర జరిగే అవకాశం ఉంది.

ఎంపిక ప్రక్రియలో ఇద్దరు పైలట్లు

చైనా అంతరిక్ష కేంద్రానికి వెళ్లేందుకు పాకిస్థాన్ పైలట్లు జీషాన్ అలీ, ఖుర్రం దావూద్ అభ్యర్థులుగా శిక్షణ పొందారు. బీజింగ్‌లోని చైనా వ్యోమగాముల పరిశోధన, శిక్షణ కేంద్రంలో వీరు కొన్ని నెలలపాటు శిక్షణ తీసుకున్నారు. పాకిస్థాన్ వ్యోమగాములను ఎంపిక చేసి, చైనా అంతరిక్ష కేంద్ర యాత్రలకు సిద్ధం చేసేందుకు 2025 ఫిబ్రవరిలో ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ కార్యక్రమంలో భాగంగా అంతరిక్ష నౌకలో విధులు నిర్వహించేందుకు అవసరమైన ప్రాయోగిక శిక్షణతోపాటు చైనా భాషలోనూ అభ్యర్థులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. ఎంపికైన వ్యోమగామి అంతరిక్ష నౌకలో పేలోడ్ స్పెషలిస్ట్‌గా వ్యవహరించనున్నారు. అంటే అంతరిక్ష యాత్రలో శాస్త్రీయ పరికరాలు, పరిశోధనలకు సంబంధించిన బాధ్యతలు నిర్వర్తించనున్నారు. చైనా మానవ సహిత అంతరిక్ష కార్యక్రమంలో విదేశీ వ్యోమగామికి అవకాశం కల్పించడం ఇదే తొలిసారి.

చంద్రుడిపైకి పాకిస్థాన్ జిన్నా-1 రోవర్

చైనా, పాకిస్థాన్ అంతరిక్ష సహకారం మానవ సహిత యాత్రలకే పరిమితం కాలేదు. పాకిస్థాన్‌కు చెందిన తొలి చంద్ర అన్వేషణ వాహనం జిన్నా-1ను కూడా చైనా జాతీయ అంతరిక్ష సంస్థ చంద్రుడిపైకి పంపేందుకు సిద్ధమవుతోంది. 35 కిలోల బరువున్న ఈ రోవర్‌లో ప్రత్యేక శాస్త్రీయ పరికరాలు ఉన్నాయి. చంద్రుడిపై ప్లాస్మా ప్రవర్తన, రేడియేషన్ స్థాయిలు, నేల స్వభావాన్ని అధ్యయనం చేయడం వీటి లక్ష్యం. చైనా, పాకిస్థాన్ మధ్య వాణిజ్య, దౌత్య, వ్యూహాత్మక సంబంధాలు చాలాకాలంగా కొనసాగుతున్నాయి. చైనా పాకిస్థాన్‌కు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా ఉండటంతోపాటు కీలకమైన విదేశీ పెట్టుబడిదారుగానూ ఉంది. చైనా చేపట్టిన బెల్ట్ అండ్ రోడ్ కార్యక్రమంలో భాగంగా ఇరు దేశాల మధ్య అంతరిక్ష సహకారం మరింత విస్తరిస్తోంది.

2030 నాటికి చంద్రుడిపైకి చైనా వ్యోమగాములు



అంతరిక్ష పరిశోధనలో అమెరికాతో పోటీపడే లక్ష్యంతో చైనా తన కార్యక్రమాలను విస్తరిస్తోంది. 2030 నాటికి వ్యోమగాములను చంద్రుడిపైకి పంపాలని లక్ష్యంగా పెట్టుకుంది. మరోవైపు చంద్రుడిపై అణు విద్యుత్ రియాక్టర్ల ఏర్పాటుపైనా చైనా, అమెరికా, రష్యా దృష్టి సారించాయి. 2030 చివరి నాటికి చంద్రుడిపై అణు రియాక్టర్ అభివృద్ధి చేయాలని అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా లక్ష్యంగా పెట్టుకోగా, చైనాతో కలిసి పనిచేస్తున్న రష్యా 2036ను గడువుగా నిర్ణయించుకుంది. ఈ రియాక్టర్ల ద్వారా భవిష్యత్తులో చంద్రుడిపై ఏర్పాటు చేసే స్థావరాలకు విద్యుత్ అందించవచ్చు. చంద్రుడి బిలాల్లోని గడ్డకట్టిన నీటిని వెలికితీసి తాగునీరు, పీల్చేందుకు అవసరమైన గాలి, రాకెట్ ఇంధనం తయారీకి ఉపయోగించుకునే అవకాశముంది. షెంఝౌ-24 యాత్రతో ప్రారంభం కానున్న విదేశీ వ్యోమగాముల భాగస్వామ్యం చైనా అంతరిక్ష కార్యక్రమంలో కీలక పరిణామంగా మారనుంది.

బాల్యంలోనే హింసా ప్రవృత్తి.. సమాజం ఎటువైపు?



ఇటీవల అనంతపూర్ జిల్లా రాప్తాడు హై స్కూల్లో, ప్రేమని అంగీకరించనందుకు విద్యుత్ రంపంతో ఒక విద్యార్థినిని గాయపరిచిన సంఘటన చూశాం. అలాగే హర్యానా పంచకుల ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదేళ్ళ బాలుడు ఆరేళ్ళ పాప మీద దాడి చేసిన సంఘటన కూడా వెలుగు చూసింది. ఈ తాజా ఘటనలు పాఠశాలల్లో బాలల రక్షణ గురించి ఎన్నో ప్రశ్నలని లేవనెత్తాయి.. గతంలో ఇలాంటి దృశ్యాలు ఎన్నో చూసినా, ఇప్పుడు జరిగిన హింస తీవ్రత మాత్రం అందరినీ కలవరపెడుతోంది.

ఏ దుష్ప్రభావం కారణం?

పిల్లలు ఆనందంగా, ఆరోగ్యంగా, మానవీయంగా పెరగడానికి ఇంటి వాతావరణమే కాక, పాఠశాల వాతావరణం కూడా ఎంతో దోహద పడుతుంది. కానీ అక్కడే వారికి రక్షణ లేని విషపూరితమైన వాతావరణం వారి ఎదుగుదల మీద ఎలాంటి దుష్ప్రభావం చూపుతుందో ఊహించడానికే భయం వేస్తుంది. అమెరికా వంటి దేశాల్లో సర్వసాధారణమైన ఇలాంటి హింస, మన స్కూళ్ళలో కూడా ఇప్పుడు చోటు చేసుకోవడం గర్హనీయం.

ఏది సరిగ్గా లేకున్నా ప్రమాదమే..!

పిల్లలు ఆరోగ్యంగా ఎదగాలంటే సమాజం, వాతావరణం, కుటుంబం, వైద్యం, శరీర ధర్మం, జన్యువులు- అన్నీ కలిసి దోహదపడతాయి. వీటిలో ఏది సరిగ్గా లేకపోయినా, మానవ ప్రవృత్తి మీద అననుకూల ప్రభావం ఏర్పడే ప్రమాదం వుంది. స్వచ్ఛంగా, మృదువుగా, అందంగా వుండే పసి వయసులో ఈ విషపూరితమైన ఆలోచనలు ఎందుకు కలుగుతున్నాయి? మెదడులో ముందు భాగాన వుండే 'ప్రీ ఫ్రాంటల్ కార్టెక్స్' నిర్ణయాలు తీసుకోవడానికి, భావోద్వేగాలని నియంత్రించడానికి పని చేస్తుంది. అది మందగించినా, భయాన్ని బెదిరింపులని క్రమబద్ధీకరించే 'అమిగ్డాలా' అతిగా పని చేసినా పిల్లలు విపరీతంగా స్పందించవచ్చు. అలానే, సిరొటోనిన్, డోపమిన్, టెస్టోస్టిరోన్ వంటి పదార్థాల హెచ్చుతగ్గులు కూడా దూకు డుని పెంచవచ్చు. నరాల బలహీనత, మెదడుకి దెబ్బ తగలడం, కొన్ని ఎంజైములు పనిచేయకపోవడం వల్ల కూడా ఈ నష్టం జరగవచ్చు. ఈ శారీరక లోపాలు మానసిక లోపాలకి దారితీయవచ్చు.

అననుకూల పరిస్థితుల ప్రభావం..

చిన్న వయసులో వారు ఎదుర్కొన్న అననుకూల పరిస్థితులు కూడా వారి మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. పరిసరాల ప్రభావం వారి మీద బలంగా పనిచేస్తుంది. చిన్నతనంలో వారు ఎదుర్కొన్న హింస, వివక్ష, వేధింపు, తల్లిదండ్రుల మధ్య సఖ్యత లేకపోవడం, గృహహింస, విడాకులు, ప్రేమ లేని వాతావరణం, ఇంట్లో తాగుడు మత్తు పదార్థాల వ్యసనం, పేదరికం, జీవితంలో ఒడిదుడుకులు, అననుకూల పరిస్థితులకి లోనుకావడం, చుట్టుపక్కల హింసాత్మక వాతావరణం కమ్ముకుని వుండటం - ఇవన్నీ తీవ్రమైన ప్రభావం చూపుతాయి. వీటికి తోడు, హింసని ప్రోత్సహించే సినిమాలు, వీడియోలు తీవ్రమైన ప్రభావాన్ని చూపుతాయి. ఫోన్ వాడకంలో విచ్చలవిడితనం కూడా ఇందుకు కారణం అవుతుంది.

హింసా ప్రవృత్తి ఒక వ్యక్తీకరణ మాత్రమే..

ఒకే ఇంట్లో పుట్టి, ఒకే వాతావరణంలో పెరిగిన ఇద్దరు పిల్లల ప్రవర్తనలో తేడా వుందంటే, వారికి ఎదురైన సంఘటనలు, అనుభవాలు వేరువేరు కావచ్చు. అంటే, శారీరకమైన ప్రభావానికి తోడు, ఎద్దడి, వత్తిడి కలిస్తే ఈ దుష్ఫలితాలు ఏర్పడతాయి. దాన్నే 'డయాథీసిస్ స్ట్రెస్ రియాలిటీ' అంటారు. అందుకే దూకుడుతనాన్ని, హింసా ప్రవృత్తిని ఒక వ్యక్తీకరణగా చూస్తాం తప్ప దాన్ని ఒక వ్యాధిగా నిర్ధారించలేము.

యావత్ సమాజం బాధ్యతపడాలి!

చిన్న వయసులో ఎదురయ్యే భయంకరమైన అనుభవాలు, తీవ్రమైన వత్తిడి, దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలు, ఆహారలోపం, పేదరికం, ఇతరుల దాష్టీకం, రకరకాల వివక్షలు, వ్యసనాలు- వారిని అసాంఘిక శక్తులుగా తయారు చేస్తున్నాయి. వారిని బాధ్యతాయుతమైన పౌరులుగా పెంచడంలో తల్లిదండ్రులు, అధ్యాపకులు, ఇరుగుపొరుగు, మొత్తం సమాజం బాధ్యత వహించాల్సి వుంది. వారి బంగారు భవిష్యత్తు రచించవలసిన కర్తవ్యం మనందరిదీ. వారికి అన్ని విధాలా భరోసా ఇస్తూ, సమానావకాశాలు కల్పిస్తూ, న్యూనత నించి, లేమి నించి, హింస నించి బయటకు లాగి, వారి బాధ్యతని గుర్తెరిగేలా చెయ్యాలి!

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చుంచుపల్లి రెండెడ్డి

కోటి కుటుంబాలకు ఇందిరమ్మ బీమా.. అనుకోనిది జరిగితే రూ.5 లక్షలు



తెలంగాణలో కోటి నిరుపేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేలా ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. అదే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం. ఇప్పటివరకు వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలవుతున్న బీమా పథకాలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి.. జీవిత బీమా మొత్తాన్ని రూ.2 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించారు. ఇప్పటికే అమల్లో ఉన్న రూ.10 లక్షల ప్రమాద బీమాను కూడా యథాతథంగా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 19న సిద్దిపేటలో సీఎం ఈ పథకం దరఖాస్తు ఫారాలను విడుదల చేయనున్నారు. అయితే ఈ ఇందిరమ్మ బీమా ఎవరికి వర్తిస్తుంది? కుటుంబంలో ఎంతమందికి బీమా లభిస్తుంది? అనే సందేహాలు చాలామందిలో ఉన్నాయి. ప్రతి కుటుంబంలో సంపాదించే వ్యక్తుల్లో ఒక్కరికి మాత్రమే ఈ బీమా నమోదు చేసుకునే అవకాశం ఉంటుంది. కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నప్పటికీ.. ఎవరికి బీమా చేయించాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకోవచ్చు. ఆ బీమా పొందిన వ్యక్తి మరణిస్తే.. ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందుతుంది. ఈ పథకానికి 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసున్న సంపాదించే వ్యక్తులు అర్హులు. అంటే 1967 నవంబర్ 19 నుంచి 2008 నవంబర్ 18 మధ్య జన్మించిన వారు ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చు. జనన తేదీ నిర్ధారణకు ఆధార్ కార్డులోని తేదీనే పరిగణనలోకి తీసుకుంటారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 18 వరకు దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. ఒకసారి నమోదు పూర్తయిన తర్వాత.. బీమా పొందిన వ్యక్తి గరిష్ఠ వయోపరిమితిని దాటినా కనీసం ఏడాది పాటు బీమా రక్షణ కొనసాగుతుంది. మరి ఈ పథకంలో ఎలా నమోదు చేసుకోవాలి? ఇందుకోసం గ్రామాలు, పట్టణాలు, వార్డుల స్థాయిలో ప్రత్యేక సహాయక నమోదు శిబిరాలు నిర్వహించనున్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శి, పట్టణాల్లో వార్డు అధికారి శిబిరాల బాధ్యతలు చూస్తారు. ఆహార భద్రత కార్డుల డేటా ఆధారంగా కుటుంబాల వివరాలు నమోదు చేస్తారు. రేషన్ కార్డు ఉన్నవారు వాటి వివరాల ఆధారంగా దరఖాస్తు చేసుకోవచ్చు. రేషన్ కార్డు లేని కుటుంబాల కోసం ప్రత్యేక దరఖాస్తు ఫారం అందుబాటులో ఉంచుతారు. ఇందులో బీమా పొందే వ్యక్తి వివరాలతోపాటు ఆధార్, కుటుంబ సభ్యులు, నామినీ వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. అంతేకాదు.. ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను నమోదు చేసినప్పుడు రూ.5 లక్షల బీమా మొత్తంలో వారికి ఎంత వాటా అందుతుందనే విషయాన్ని కూడా అధికారులు ముందుగానే వివరించాలి. ఇతర జిల్లాలకు చెందిన రేషన్ కార్డులు ఉన్నవారు కూడా సమీపంలోని నమోదు శిబిరాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు. రాష్ట్రస్థాయిలో హెల్ప్ డెస్క్, జిల్లాల స్థాయిలో హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మొత్తంగా చూస్తే.. ఇప్పటికే వివిధ పథకాల ద్వారా బీమా పొందుతున్న వారిని మినహాయించకుండా.. అందరికీ ఒకే విధమైన ఆర్థిక భద్రత కల్పించడమే ఇందిరమ్మ బీమా లక్ష్యం. కోటి కుటుంబాలకు రూ.5 లక్షల జీవిత బీమా భరోసా కల్పించే ఈ పథకం అమలు ఎలా సాగుతుంది? అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా ప్రయోజనం అందుతుందా? అనేది ఇప్పుడు కీలకంగా మారింది.

ఏపీలో 7 డిప్యూటీ మేయర్లు, 59 వైస్ చైర్‌పర్సన్లు ఖరారు..

టీడీపీ కీలక జాబితా విడుదల!



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో డిప్యూటీ మేయర్లు, వైస్ చైర్‌పర్సన్ల స్థానాలకు సంబంధించిన జాబితాను తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం విడుదల చేసింది. ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పేరుతో ఈ జాబితాను ప్రకటించారు. ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో డిప్యూటీ మేయర్లు, వైస్ చైర్‌పర్సన్ల స్థానాలకు సంబంధించిన జాబితాను తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం విడుదల చేసింది. ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పేరుతో ఈ జాబితాను ప్రకటించారు. ఇందులో ఏడు మున్సిపల్ కార్పొరేషన్లలో డిప్యూటీ మేయర్ల స్థానాలతో పాటు 59 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో వైస్ చైర్‌పర్సన్ల స్థానాలను పొందుపరిచారు. మొత్తంగా 66 పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన వివరాలను రెండు పేజీల జాబితా రూపంలో వెల్లడించారు.

7 కార్పొరేషన్లలో డిప్యూటీ మేయర్ల స్థానాలు

టీడీపీ విడుదల చేసిన జాబితా ప్రకారం రాష్ట్రంలోని ఏడు మున్సిపల్ కార్పొరేషన్లలో డిప్యూటీ మేయర్ల స్థానాలను గుర్తించారు. వీటిలో అనంతపురం, చిత్తూరు, కడప, ఏలూరు, ఒంగోలు, విజయవాడ, విజయనగరం కార్పొరేషన్లు ఉన్నాయి. ఈ కార్పొరేషన్లకు సంబంధించి డిప్యూటీ మేయర్ స్థానాల వివరాలను పార్టీ కార్యాలయం ప్రకటించింది. 59 పట్టణాల్లో వైస్ చైర్‌పర్సన్ల స్థానాలుమున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలో మొత్తం 59 వైస్ చైర్‌పర్సన్ల స్థానాలను కేటాయిస్తూ జాబితా విడుదల చేశారు. ఇందులో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన పట్టణాలు ఉన్నాయి. వైస్ చైర్‌పర్సన్ల స్థానాలు కేటాయించిన పట్టణాల వివరాలు ఇలా ఉన్నాయి.ప్రకాశం, బాపట్ల ప్రాంతాలు: అద్దంకి, చీమకుర్తి, చీరాల, దర్శి, గిద్దలూరు, కనిగిరి.రాయలసీమ ప్రాంతం: ఆదోని, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, బద్వేలు, డోన్, గుత్తి, గుంతకల్లు, హిందూపురం, జమ్మలమడుగు, కదిరి, కళ్యాణదుర్గం, కుప్పం, నంద్యాల, పెనుకొండ, ప్రొద్దుటూరు, పులివెందుల, పుంగనూరు, పుట్టపర్తి, రాజంపేట, రాయచోటి, తాడిపత్రి, ఎమ్మిగనూరు, ఎర్రగుంట్ల, కమలాపురం, మడకశిర. గుంటూరు, పల్నాడు ప్రాంతాలు: చిలకలూరిపేట, మాచర్ల, పిడుగురాళ్ల, వినుకొండ, దాచేపల్లి, గురజాల, తెనాలి. కోస్తాంధ్ర ప్రాంతం: అమలాపురం, నరసాపురం, నిడదవోలు, నూజివీడు, పెడన, పెద్దాపురం, సామర్లకోట, తుని, తిరువూరు, ఏలేశ్వరం, ముమ్మిడివరం. ఉత్తరాంధ్ర ప్రాంతం: ఇచ్ఛాపురం, సాలూరు, యలమంచిలి, నెల్లిమర్ల, పాలకొండ. ఇతర పట్టణాలు: నగరి, పుత్తూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి, గూడూరు, పుంగనూరు తదితర ప్రాంతాలు. టీడీపీ జాతీయ కార్యాలయం విడుదల చేసిన ఈ జాబితాలో మొత్తం 66 పట్టణ స్థానిక సంస్థలకు సంబంధించిన వివరాలు ఉన్నాయి. ఇందులో ఏడు కార్పొరేషన్లకు డిప్యూటీ మేయర్ల స్థానాలు, మరో 59 పట్టణ స్థానిక సంస్థలకు వైస్ చైర్‌పర్సన్ల స్థానాలను పొందుపరిచారు. ఈ జాబితా విడుదలతో ఆయా పట్టణ స్థానిక సంస్థల్లో పదవుల కేటాయింపుపై రాజకీయంగా ఆసక్తి నెలకొంది. అయితే జాబితాలో పేర్కొన్న స్థానాలకు సంబంధించి తదుపరి అధికారిక ప్రక్రియ, నియామక వివరాలు వెలువడాల్సి ఉంది.

తిరుమల వెళ్లే భక్తులకు అండగా టీటీడీ.. చెక్కుల పంపిణీ !!



కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. అయితే తిరుమల యాత్రలో అనుకోని ప్రమాదాలు లేదా ఆరోగ్య సమస్యల కారణంగా ప్రాణాలు కోల్పోయే ఘటనలు అప్పుడప్పుడు చోటుచేసుకుంటున్నాయి. ఇందులో భాగంగానే తిరుమలకు వచ్చి సహజ మరణం పొందిన 7మంది భక్తులకు చెందిన కుటుంబ సభ్యులకు టీటీడీ బీమా పరిహారం అందజేసింది.కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు దేశం నలుమూలల నుంచి లక్షలాది మంది భక్తులు వస్తుంటారు. అయితే తిరుమల యాత్రలో అనుకోని ప్రమాదాలు లేదా ఆరోగ్య సమస్యల కారణంగా ప్రాణాలు కోల్పోయే ఘటనలు అప్పుడప్పుడు చోటుచేసుకుంటున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేలా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కీలక నిర్ణయం తీసుకుంది. భారత జీవిత బీమా సంస్థ (ఎ్xజ) సహకారంతో భక్తులకు ఉచిత బీమా సౌకర్యాన్ని అందిస్తోంది. ఇందులో భాగంగా తిరుమలలో యాత్ర సమయంలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షల వరకు, సహజ మరణం సంభవిస్తే రూ.2 లక్షల వరకు పరిహారం అందించేలా ప్రత్యేక బీమా పథకాన్ని ప్రకటించింది.

ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు..

కాగా తిరుమల యాత్ర సమయంలో ప్రమాదవశాత్తు మరణించే భక్తుల కుటుంబాలకు గతంలో అందించే రూ.3 లక్షల ప్రమాద బీమా పరిహారాన్ని రూ.10 లక్షలకు పెంచాలని టీటీడీ నిర్ణయించింది. ఈ మేరకు బాధిత భక్తుడి కుటుంబానికి రూ.10 లక్షల వరకు ఆర్థిక సాయం అందుతుంది. దర్శనానికి ముందు రోజు, దర్శనం రోజు, మరుసటి రోజు, తిరుగు ప్రయాణానికి సంబంధించిన కాలంలోనూ బీమా రక్షణ వర్తించేలా ఏర్పాట్లు చేసినట్లు అధికారులు వివరించారు. అలానే భక్తుడు అనారోగ్యం లేదా ఇతర సహజ కారణాలతో మరణిస్తే, వారి కుటుంబానికి రూ.2 లక్షల జీవిత బీమా పరిహారం ఇవ్వనున్నారు. ఈ మొత్తాన్ని భక్తుడు ముందుగానే నమోదు చేసుకున్న నామినీ బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నారు.

చెక్కుల పంపిణీ..

కాగా ఇందులో భాగంగానే గత రెండు నెలల్లో శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చి సహజంగా మరణించిన వారి కుటుంబ సభ్యులకు టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, ఎల్‌ఐసి ఆఫ్ ఇండియా సీఈవో, ఎండీ ఆర్.దొరైస్వామిలతో కలిసి టిటిడి స్పెసిఫైడ్ అథారిటీ చైర్మన్ ముద్దాడ రవిచంద్ర రూ.2 లక్షలు బీమా పరిహారాన్ని అందజేశారు. సెప్టెంబర్ 9న ఈ పథకాన్ని ప్రారంభించామని, దేశానికే ఆదర్శవంతంగా ఉండేలా శ్రీవారి యాత్ర సురక్ష పథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు టీటీడీ సాధికారిక మండలి చైర్మన్ ఈవో ముద్దాడ రవిచంద్ర. మిగిలిన వారికి త్వరలో అందిస్తామన్నారు.

ఏడాదిన్నరగా కష్టపడ్డాం...

గత ఏడాది నెరపాటు కష్టపడి దేశానికి ఆదర్శవంతంగా ఈ బీమా పథకాన్ని తీసుకొచ్చా మన్నారు టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి. భక్తుల కోసం శ్రీవారి యాత్ర సురక్ష బీమా పథకాన్ని ప్రత్యేకంగా తీసుకొచ్చేందుకు సహకరించిన ఎల్‌ఐసీ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో బీమా పరిహారాన్ని మరింత పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మరణ ధృవీకరణ పత్రం, నామినీ బ్యాంకు వివరాలు అందిన వెంటనే పరిహారం చెల్లించేలా వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. యాత్ర సమయంలో ప్రాణాలు కోల్పోయిన భక్తుల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించే ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన టీటీడీని అభినందిస్తున్నామన్నారు. అన్ని కుటుంబాలకు సకాలంలో సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దేశంలో భక్తులకు జీవిత బీమా కవరేజ్ అందించే విషయంలో టీటీడీ మార్గదర్శక సంస్థగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ పథకాన్ని చూసి తాము కూడా అమలు చేసేందుకు శబరిమలైలోని ట్రావెన్ కోర్ దేవస్థానం, జమ్ములోని వైష్ణోదేవి ఆలయం అధికారులు తమతో సంప్రదింపులు చేసినట్లు తెలియజేశారు.

బాధిత కుటుంబాల భావోద్వేగం..

తిరుమలలో మరణించిన ఏడుగురు కుటుంబ సభ్యులు తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. తమకు కష్టకాలంలో చేదోడుగా నిలిచి ఆర్థికంగా ఆదుకున్నందుకు టీటీడీకి కృతజ్ఞతలు తెలియజేశారు. సెప్టెంబర్ 20న తిరుమలలో మరణించిన తమిళనాడుకు చెందిన డి.పప్పాతి (75) అనే భక్తురాలి కుమారుడు ఆర్.రాజేంద్రన్, సెప్టంబర్ 25న మరణించిన హైదరాబాద్ కు చెందిన డి.మహాలక్ష్మి(74) కుమారుడు డి.శ్రీనివాసరెడ్డి, అక్టోబర్ 8న మరణించిన చెన్నైకు చెందిన నీలవేణి (58) కుమారుడు నవీన్ కుమార్, అక్టోబర్ 9న మరణించిన చెన్నైకు చెందిన టి.డి.గోపినాథ్ (41)అనే భక్తుడి భార్య జి.హరిణి, అక్టోబర్ 11న మరణించిన గుంటూరుకు చెందిన ఎం.దామోదరరావు(82) అనే భక్తుడి కుమారుడు ఎం.ప్రకాశ్, అక్టోబర్ 23న మరణించిన హైదరాబాద్ కు చెందిన భాగ్యమ్మ (45) సోదరుడు మోహనాచారి, అక్టోబర్ 26న మరణించిన చెన్నైకు చెందిన విశ్వనాథన్ రామకృష్ణన్ (63)కుమార్తె గాయత్రిలు చెక్కులు పొందారు. కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధలో ఉన్న తమ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించినందుకు టీటీడీ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

మేల్కొనకపోతే రాజకీయ భవిష్యత్ కోల్పోతారు.. ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు వార్నింగ్..



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు సాధించని ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం చంద్రబాబు నాయుడు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు కథనం పేర్కొంటోంది. పనితీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించిన ఆయన, పంచాయతీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి సమష్టిగా పనిచేయాలని సూచించారు. పరిషత్ పదవుల విషయంలో అలకలు, విభేదాలకు తావులేదని స్పష్టం చేస్తూ కూటమి నిర్ణయమే తుది నిర్ణయమని పేర్కొన్నారు.హలో ఎమ్మెల్యేలు.. మేల్కొనకపోతే రాజకీయ భవిష్యత్ కోల్పోతారు అంటూ సీఎం చంద్రబాబు నాయుడు పలువురికి స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆశించిన ఫలితాలు సాధించని ఎమ్మెల్యేలపై చంద్రబాబు సీరియస్ అయ్యారు. ఫలితాలపై పూర్తిస్థాయి సమీక్ష తర్వాత యాక్షన్ తప్పదన్నారు. ఆయా ఎమ్మెల్యేలు తమ పనితీరును మార్చుకోవాలని హెచ్చరించారు. కొన్ని నియోజకవర్గాల్లో ప్రజల నుంచి వచ్చిన తీర్పుపై సమీక్ష చేసుకోవాలని సూచించారు. కొందరు ఎమ్మెల్యేల పనితీరును ప్రజలు ఆమోదించలేదని భావించాలన్నారు. ఫలితాల చూసైనా రియలైజ్ కావాలని చంద్రబాబు సూచించారు.ప్రజాప్రతినిధులుగా ఉన్నవారు బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు చంద్రబాబు. ప్రతి ఫలితాన్నీ విశ్లేషిస్తామన్నారు. తీరు మార్చుకోకపోతే చర్యలు తప్పవన్నారు. కొత్తగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు సైతం హద్దులు దాటొద్దన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కూటమి బలపరిచిన అభ్యర్థులు విజయం సాధించేలా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు.

పదవుల కోసం అలకలు సరికాదు: చంద్రబాబు

పరిషత్ పీఠాల కోసం పొరుషాలకు పోతున్నారు కూటమిలోని కొందరు నేతలు. కడప జడ్పీ చైర్మన్ పీఠం విషయంలో ఆదినారాయణ రెడ్డి బహరంగంగా అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీకాళహస్తి ఎంపీపీ సీటు కోసం టీడీపీ-బీజేపీ పట్టుబడటంతో మరోసారి ఎంపీపీ ఎన్నిక వాయిదా వేయాల్సి వచ్చింది. మరోవైపు పరిషత్ పీఠాల విషయంలో కూటమి నిర్ణయమే ఫైనల్ అంటూ సీఎం చంద్రబాబు స్పష్టంచేశారు. టీడీపీలో ముగ్గురు అలిగారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వీరికి కౌన్సెలింగ్ ఇస్తామన్నారు. వినకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి తీరుపైనా ఆగ్రహం వ్యక్తం చేశారు చంద్రబాబు. పదవుల కోసం అలకలు సరికాదంటూ పేర్కొన్నారు.

యువతను కాపాడుకోవాలి.. డ్రగ్స్ వెనుక విదేశీ కుట్రలు.. కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు!



దేశ యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక కార్యాచరణ చేపట్టిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 2029 నాటికి భారతదేశాన్ని డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు. యువత దేశానికి అతిపెద్ద ఆస్తి అని, అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిసలవుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు.హైదరాబాద్: దేశ యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కీలక కార్యాచరణ చేపట్టిందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 2029 నాటికి భారతదేశాన్ని డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని వెల్లడించారు. యువత దేశానికి అతిపెద్ద ఆస్తి అని, అలాంటి యువత మత్తు పదార్థాలకు బానిసలవుతుండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని శ్రీ సత్యసాయి నిగమాగమంలో నిర్వహించిన 'డ్రగ్ ఫ్రీ ఇండియా' మెగా సదస్సుకు కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశ యువతను మాదకద్రవ్యాల ఉచ్చులోకి నెట్టేందుకు విదేశీ శక్తులు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. డ్రగ్స్ ప్రభావంతో యువత తమ విచక్షణ కోల్పోయి ప్రమాదకర పరిస్థితుల్లోకి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంజాబ్‌లో మాదకద్రవ్యాల సమస్య తీవ్ర నష్టాన్ని కలిగించిందని, ఇప్పుడు హైదరాబాద్‌లోనూ డ్రగ్స్ విచ్చలవిడిగా చలామణి అవుతున్నాయని కిషన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. నగరంలో మూతపడిన కొన్ని కంపెనీల్లో డ్రగ్స్ తయారీ జరుగుతోందని, కొన్ని ప్రాంతాల్లో ఇళ్ల పైకప్పులపైనే గంజాయి మొక్కలు పెంచుతున్నారని ఆరోపించారు. ఈ అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో ఐటీ నిపుణులు, విద్యావంతులు, మేధావులు, యువత చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. కేవలం ప్రభుత్వాలు, పోలీసుల వల్లే ఈ సమస్యను పూర్తిగా అరికట్టడం సాధ్యం కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'నషా ముక్త్ భారత్' లక్ష్యాన్ని సాధించేందుకు ప్రజలంతా భాగస్వాములు కావాలని కేంద్రమంత్రి పిలుపునిచ్చారు. యువత భవిష్యత్తును కాపాడటమే డ్రగ్స్ వ్యతిరేక పోరాటంలో ప్రధాన లక్ష్యమని, 2029 నాటికి డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణానికి ప్రభుత్వంతో పాటు ప్రజలు కూడా కృషి చేయాలని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.హైదరాబాద్, తెలంగాణఈనెల 25 నుంచి 27 వరకు హైదరాబాద్ నగరంలో 'హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త్ భారత్' పాదయాత్రకు సంబంధించి శ్రీ నగర్ కాలనీలోని సత్యసాయి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సదస్సుకు హాజరయ్యాను.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మాదకద్రవ్యాల వినియోగం కేవలం ఒక సామాజిక సమస్య మాత్రమే కాదని, ఇది మన దేశ భవిష్యత్తుకు, యువతకు, కుటుంబాలకు పొంచి ఉన్న పెను ప్రమాదమని స్పష్టం చేశాను. గౌరవ ప్రధానమంత్రి శ్రీ ఏఱుతీవఅఎతీఎఎశీఎఅ గారి నాయకత్వంలో ఉగ్రవాదాన్ని అరికట్టి సురక్షిత భారతాన్ని నిర్మించడంలో మనం ఎంతో ప్రగతి సాధించాము. అదే స్ఫూర్తితో ఇప్పుడు డ్రగ్స్‌పై పోరాటం చేయాలని పిలుపునిచ్చాను. గతంలో పంజాబ్‌ను తీవ్రంగా దెబ్బతీసిన ఈ డ్రగ్స్ మహమ్మారి, నేడు తెలుగు రాష్ట్రాలకు కూడా విస్తరించి, హైదరాబాద్‌లోని బస్తీల నుండి ఐటీ కారిడార్ల వరకు యువత జీవితాలను చిన్నాభిన్నం చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశాను. దేశానికి అత్యంత విలువైన సంపదైన యువతను ఈ మత్తుకు బలికాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశాను.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\